
RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

18 డిసెంబర్ 2024 బుధవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:170

# అప్పులపై సభను తప్పుదోవ పట్టించొద్దు..

## ఈ అంశంపై చర్చకు మేం సిద్ధం  అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**పదేండ్లలో మేం తెచ్చిన అప్పులు రూ.రూ.4,17,496 కోట్లే**
**కరోనా వల్ల ఎక్కువ రుణాలు తేవాల్సి వచ్చింది**
**బీఆర్ ఎస్ ఎమ్మెల్యే హరీశ రావు వివరణ**
**అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని దివాళా తీయించొద్దు**
**బీజేపీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి సూచన**
**శాసనసభలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మాటల యుద్ధం**





రాష్ట్రంలో 2023 డిసెంబరు ఏడో తేదీ నుంచి ఈ యేడాది నవంబరు వరకూ ప్రభుత్వ, ప్రభుత్వేతర రంగాలకు ఇచ్చిన గ్యారెంటీలు రూ.51,277.71 కోట్లని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ప్రభుత్వం ఇప్పటి వరకూ డ్రా చేసినవి రూ.51,891.44 కోట్లని ఆయన వివరించారు. 2023 డిసెంబరు నుంచి ఈ యేడాది నవంబరు చివరి వరకూ ఎఫ్.ఆర్.బీ.ఎమ్ పరిధిలో డ్రా చేసినవి రూ.52,281 కోట్లని చెప్పారు. ఎఫ్.ఆర్.బీ.ఎమ్ పరిధికి ఆవల కార్పొరేషన్లు, ఎస్పీవీల పేరిట తీసుకున్నవి రూ.61,991 కోట్లని పేర్కొన్నారు. రాష్ట్ర శాసనసభ శీతాకాల సమావేశాల మూడో రోజైన మంగళవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభమైంది. సభ ఆరంభమైన వెంటనే తెలంగాణలో ఏర్పాటు చేయబోయే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ బిల్లు సభ ముందుకు వచ్చినట్టు స్పీకర్ ప్రకటించారు. అనంతరం ఆయన ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకూ తీసుకున్న అప్పులు, ఇతరత్రా రుణాలపై బీఆర్ ఎస్ సభ్యుడు తన్నీరు హరీశ్‌రావు పలు ప్రశ్నలు వేశారు. దీనికి ఆర్థిక శాఖ మంత్రి భట్టి సమాధానాలిచ్చారు. ఆయన సమాధానాలతో సంతృప్తి చెందని హరీశ్‌రావు...రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకూ ఎఫ్.ఆర్.బీ.ఎమ్. పరిధిలో రూ.55,275 కోట్ల మేర అప్పులు తీసుకుందని అన్నారు. కార్పొరేషన్లకు గ్యారెంటీనిచ్చి రూ.61,991 కోట్లు, గ్యారెంటీలు లేకుండా మరో రూ.10,099 కోట్లను ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. ఆ రకంగా కేవలం ఒకే ఒక్క ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1,27,208 కోట్ల మేర రుణాలు తీసుకుందని చెప్పారు. అంటే ఈ లెక్కన ఐదేండ్లలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకోబోయే అప్పు రూ.6,36,040 కు చేరుతుందని విశదీకరించారు. తమ బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు, ఆ పార్టీ నేతలు... ఒక్కొక్కరు ఒక్కో రకంగా నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని హరీశ్‌రావు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. కానీ వాస్తవంగా తమ పదేండ్ల పాలనలో చేసిన అప్పు కేవలం రూ.4,17,496 కోట్లేనని స్పష్టం చేశారు. ఇందులో కూడా రెండు విడతల కరోనా వల్ల రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి అతలాకుతలమైనప్పుడు అదనంగా తెచ్చిన 1.75 అప్పులే ఎక్కువగా ఉన్నాయని వివరించారు. అంతేతప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నట్టుగా బీఆర్ ఎస్ హయాంలో రూ.ఏడు లక్షల కోట్ల అప్పులు తెచ్చామన్నది తప్పంటూ కొట్టిపారేశారు. ఈ విషయంపై ప్రత్యేక చర్చను ప్రారంభిస్తే...తాను ఆ వాస్తవాన్ని రుజువు చేస్తానంటూ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఏడాది పాలన తర్వాత కూడా కాంగ్రెస్ పాలకులు గత అప్పుల గురించే మాట్లాడుతున్నారు తప్పితే, ఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి నోరు మెదపటం లేదని ఎద్దేవా చేశారు. ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దటం, ఆర్థిక వనరులను సమకూర్చుకోవటంతో తమకు అపారమైన అనుభవం ఉందంటూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు అప్పుల పేరిట హామీలను ఎగ్గొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఇదే అంశంపై బీఆర్ ఎస్ సభ్యుడు వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినప్పటికీ ఏ ఒక్క పథకాన్నిగానీ, కార్యక్రమాన్నిగానీ ప్రారంభించలేదని అన్నారు. ఆ పార్టీ హామీనిచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఒక్కటి కూడా పూర్తి కాలేదని చెప్పారు. మరోవైపు గ్రామాలు, పట్టణాల్లో చేసిన పనులకు బకాయిలు చెల్లించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ సభ్యుడు ఏలేటి మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ... ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా ఎఫ్.ఆర్.బీఆర్.ఎమ్. పరిధిలోనే అప్పులు తీసుకోవాలని అన్నారు. లెక్కకు మిక్కిలిగా అప్పులు చేయటం ద్వారా తెలంగాణను దివాళా తీయించొద్దని విజ్ఞప్తి చేశారు. హరీశ్‌రావు లేవనెత్తిన అంశాలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్కమార్క స్పందిస్తూ...గత బీఆర్ ఎస్ హయాంలో చేసిన అప్పులు, తీసుకున్న రుణాలకు సంబంధించి ప్రధాన ప్రతిపక్షానికి చెందిన సభ్యులు పదే పదే సభను తప్పుదోవపట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై ప్రత్యేక లఘు చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఇందుకు సంబంధించి తనపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసును ఇచ్చామంటూ హరీశ్‌రావు చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. సభాపతిని ఉద్దేశించి పదే పదే వ్యాఖ్యలు చేయటం, ఆదేశించినట్టుగా మాట్లాడటం సరికాదన్నారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చెన్నూర్‌లో బస్ డిపో ఏర్పాటుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్ సభ్యుడు వివేక్ వెంకటస్వామి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ... బస్ డిపోకు కేటాయించిన స్థలంపై హైకోర్టు స్టే విధించిందని తెలిపారు. ఆ స్టేను ఎత్తివేయించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. ఆ ప్రక్రియ పూర్తికాగానే బస్ డిపో నిర్మాణ పనులను పునః ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు. మంత్రి సమాధానంపై వివేక్ స్పందిస్తూ... చెన్నూరు పట్టణానికి తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్రల నుంచి బస్సులు వస్తుంటాయని తెలిపారు. అందువల్ల అక్కడ బస్ డిపో చాలా అత్యవసరమని నొక్కి చెప్పారు. ఆ పట్టణానికి చుట్టూ ఉన్న రోడ్లు కూడా మరమ్మతులకు నోచుకోలేపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెన్నూరు నుంచి హైదరాబాద్‌కు ఉదయం పూట ప్రత్యేక బస్సు నడపాలని కోరారు. అధికార పక్ష సభ్యుడు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... వేములవాడ బస్ డిపోనకు 20 బస్సులు అవసరమవుతున్నాయని చెప్పారు. వాటిని ఏర్పాటు చేయటం ద్వారా సుదూర ప్రాంతాల నుంచి వేములవాడ దేవాలయానికి వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సదుపాయాలను కల్పించాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ సభ్యుడు పాల్వాయి హరీశ్‌బాబు మాట్లాడుతూ... తన నియోజకవర్గ కేంద్రమైన సిర్పూర్ కాగజ్ నగర్లో కూడా బస్ డిపోను ఏర్పాటు చేయాలని కోరారు. అక్కడ బస్ డిపో ఏర్పాటుకు కేటాయించిన భూమిని అన్యాక్రాంతం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. సభ్యుల ప్రశ్నలకు మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానమిస్తూ... నూతన బస్ రూట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని అన్నారు. సిరిసిల్ల, కోరుట్ల, వేములవాడ ఇంటర్ లింక్ బస్ ల ఏర్పాటుకు ప్రయత్నిస్తామని హామీనిచ్చారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వంలో 31 మండలాలు, రెండు రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేశారనీ, ఇది జరిగి రెండేండ్లు పూర్తి కావస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శాసనసభలో గుర్తు చేశారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడుతూ... అప్పుడు ఏర్పాటు చేసిన రెవెన్యూ డివిజన్లు, మండలాలకు ఇప్పటి వరకూ క్యాడర్ స్ట్రెంత్‌ను ఇవ్వలేదని తెలిపారు. వాటికి ప్రత్యేకమైన ఆఫీసులుగానీ, టీములుగానీ ఈనాటికీ లేవని వాపోయారు. మండలాలు, రెవెన్యూ డివిజన్ల విభజన సరిగా లేకపోవటంతో ప్రజా ప్రతినిధులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఒక్కో శాసనసభా నియోజకవర్గం రెండు మూడు రెవెన్యూ డివిజన్లు, రెండు మూడు జిల్లాల్లో విస్తరించి ఉందని తెలిపారు. దీనివల్ల ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రతినిధులు, రెండు మూడు జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల లోని అధికారులతో మాట్లాడటం ఇబ్బందికరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రతిపక్షాలు ముందుకొస్తే ముఖ్యమంత్రితో మాట్లాడి, ఆ అంశాన్ని క్యాబినెట్‌లో చర్చించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని స్పష్టం చేశారు.

## రాష్ట్రాల మధ్య నీటి చిచ్చు కాంగ్రెస్ పుణ్యమే
## కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించిన  ప్రధాని మోడీ

వార్తా 2 లో

## శీతాకాల విడిదికి హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్  మల్కాజిగిరి జిల్లా డిసెంబర్ 17:**విమానాశ్రయంలో రాష్ట్రపతికి ఘన స్వాగతం పలికిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర ముఖ్యమంత్రి  ఎ.రేవంత్  రెడ్డి, మహిళ  శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన సలహాదారు  వేణుగోపాల్  రావు ప్రభుత్వ అధికారులు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిదికై మంగళవారం సాయంత్రం ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ప్రత్యేక విమానంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని హకీంపేట విమానాశ్రయానికి చేరుకొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రత్యేక విమానంలో నుంచి  దిగిన వెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్  రెడ్డి ,మహిళ  శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన సలహాదారు  వేణుగోపాల్  రావు, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతకుమారి, రాష్ట్ర డీజీపీ జితేందర్, జిల్లా కలెక్టర్ గౌతం పొట్రు శాలువాలు, పుష్పగుచ్చాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక వాహనంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి  నిలయానికి బయలుదేరారు. ముందుగా  విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర ముఖ్యమంత్రి  ఎ.రేవంత్  రెడ్డి లకు మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా  కలెక్టరు గౌతం పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, మేడ్చెల్ డిసిపి కోటరెడ్డి, ఎసిపి రాములు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు,  ఆర్డిఓ సైదులు, తహాసీల్దారు యాదగిరి రెడ్డి  సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సభ్యుల యూనిఫాం చీరలను పరిశీలించి యూనిఫామ్ చీరలను ఫైనలైజ్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి



**సికింద్రాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**ష్ట్రంలోని 63 లక్షల మంది మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (SERP) ద్వారా ఉచితంగా పంపిణీ చేయనున్న చీరల నమూనాలను అసెంబ్లీలోని తన చాంబర్‌లో  ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు పరిశీలించారు.

మహిళా సంఘాల సభ్యులకు రాష్ట్ర చేనేత సహకార సంఘం (TGSCO) ద్వారా తయారు చేయించి ఏడాదికి రెండు చీరల చొప్పున ఉచితంగా పంపిణీ చేయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించగా, వాటి నమూనాలను సీఎం పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు  ధనసరి సీతక్క , పొన్నం ప్రభాకర్ , పొంగులేటి శ్రీనివాస రెడ్డి , ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ , సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ప్రభుత్వవిప్ ఆదిశ్రీనివాస్ ఎవురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు ఉన్నారు.

# నీతినిజాయితీకి నిలువుటద్దం

అయన ఒక గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడు. తన కవితలతో ఎందరినో స్వాతంత్ర్య పోరాటం పట్ల కార్యోన్ముఖులను చేసిన మార్గ దర్శకుడు. ఎందరికో మార్గదర్శకు డైన పోరాట యోధుడు. పరాయి పీడనకు, పాలనకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడి స్వేచ్ఛ, విముక్తి కోసం కలం పట్టి, గళమెత్తిన వీరసైనికుడు. ఇంకెందరిలోనో చైతన్య దీపాలను వెలిగించి, సత్యాగ్రహ బాట పట్టించిన స్ఫూర్తి ప్రదాత. నీతికీ నిజాయితీకి నిలువుటద్దం. దేశభక్తి గీతాలు రాసిన నేరానికి పలు మార్లు జైలు కెళ్ళినా, రాయడం మానని ధీరుడు. స్వాతంత్ర్యోద్యమంలో “వందే మాతరం” ఎలా నినాదంగా, ఉత్ప్రేరకంగా పని చేసిందో... అలాగే ఆయన రాసిన “మా కొద్దీ తెల్ల దొరతనం” పాట ప్రతి తెలుగువారి నోటా మార్మోగింది. ఒక విప్లవ గీతమైంది. అలాంటి ప్రజాకవి గరిమెళ్ళ సత్యనారాయణ. తెలుగునాట జాతీయ కవిత్వానికి ఒరవడి పెట్టిన కవి ప్రముఖుడు గరిమెళ్ళ. సబర్మతీ ఆశ్రమంలో, గాంధీజీ ఈ పాటకు అనువాదము చేయించమని కోరినప్పుడు, ఇంగ్లీష్ లోకి అనువదించి టంగుటూరి ప్రకాశం పంతులు “స్వరాజ్యం” పత్రికలో ప్రచురించాడు. స్వాతంత్ర్యోద్యమ కవుల్లో గరిమెళ్ళ సత్యనారాయణది విశిష్ట, అగ్ర స్థానం. దేశభక్తి కవితలు వ్రాసి జైలుశిక్ష అనుభవించిన వారిలో ప్రథముడు గరిమెళ్ళ. అయన గేయాలు జాతీయ వీరరసంతో తొణికిస లాడుతూ పాఠక జనాన్ని ఉర్రూత లూగించాయి. 29 ఏళ్ళకే గేయాలు, రచనలు చేశాడు. స్వాతంత్ర్య పోరాటకాలంలో గరిమెళ్ళ గేయాలు బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ప్రజా హృదయంలోకి శరవేగంగా చొచ్చుకు పోయాయి. స్వరాజ్య గీతాలు, గేయాలు, వ్యాసాలు పదునైన ఛలోక్తులకు ఆయనకు ఆయనే సాటి. గంజాం కలెక్టర్ కార్యాలయంలో గుమస్తా నుండి, విజయనగరం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడుగా, ప్రియాగ్రహారంలో గ్రంథాలయ కార్యదర్శిగా, ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా, ఆచార్య రంగా, వాహిని పత్రికలో సహాయ సంపాదకునిగా, ఆనంద వాణికి సంపాదకునిగా ఏ విధులు నిర్వర్తించినా, నిజాయితీకి నిర్భీతికి నీతికి ప్రతీకగా నిలిచాడు. అయన రాసిన “మా కొద్దీ తెల్ల దొరతనం” .... “ అలాగే “దండాలు దండాలు భారత మాత” అనే గీతం కూడా ప్రజలను ఎంతగానో జాగృతం చేసి స్వాతంత్ర్య ఉద్యమంలోకి ఉరికే తెగువను కలగ జేసింది. నిజాయితీకి, నిర్భీతికి గరిమెళ్ళ మారుపేరుగా నిలిచాడు. మాకొద్దీ తెల్ల దొరతనం పాట ఆనాడు ప్రతి తెలుగు వాడి నోటా మారు మోగేది. ఆయనంత ప్రసిద్ధినొందిన జాతీయకవి ఆ రోజుల్లో మరొకరులేరు. గరిమెళ్ళ సత్యనారాయణ శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట తాలుక గోనెపాడు గ్రామంలో 1893 జూలై 14న జన్మించాడు. తల్లి సూరమ్మ, తండ్రి వేంకట నరసింహం. గరిమెళ్ళ ప్రాథమిక విద్య స్వగ్రామమైన ప్రియాగ్రహారంలో సాగింది. విజయ నగరం, మచిలీ పట్నం, రాజమహేంద్ర వరం మొదలైనచోట్ల ఉన్నత చదువులు చదివాడు. బి.ఏ. చేశాక గంజాం కలెక్టర్ కార్యాలయంలో గుమస్తాగా కొంతకాలం పని చేశాడు. ఆ తరువాత విజయ నగరం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా కొంతకాలం పనిచేశాడు. అయన స్వేచ్ఛాప్రియత్వం వల్ల ఎక్కువకాలం ఏ ఉద్యోగమూ చెయ్యలేక పోయాడు. 1920 డిసెంబర్‌లో కలకత్తాలో జరిగిన కాంగ్రెసు మహాసభలో సహాయ నిరాకరణ తీర్మానం అమోదించ బడింది. ఆ వీరావేశంతో ఉద్యమంలోకి దూకిన గరిమెళ్ళ ”మా కొద్దీ తెల్లదొరతనం” పాటను రాశాడు. పాట సత్యాగ్రహులకు గొప్ప తెగువను, ఉత్తేజాన్ని కలిగించింది. ఆనాటి రోజుల్లో రాజమండ్రిలో ఈ పాట నకలు కాపీలు ఒక్కొక్కటి బేడా ( 12 పైసలు) చొప్పున అమ్ముడు పోయేవట. ఆనోటా- ఈనోటా ఈ పాట గురించి ఆనాటి బ్రిటీషు కలెక్టరు బ్రేకన్ చెవినపడి ఆయన గరిమెళ్ళను పిలిపించి పాటను పూర్తిగా పాడమన్నాడట. గరిమెళ్ళ కేవలం రచయితే కాదు, గొప్ప గాయకుడు కూడా అయినందున తన కంచు కంఠంతో ఖంగున పాటలు కూడా పాడగా, గరెమెళ్ళ పాట విన్న బ్రిటీషు కలెక్టరు తెలుగుభాష తనకు రాకపోయి నప్పటికీ, ఈ పాటలో ఎంతటి మహత్తర శక్తి ఉందో, సామాన్య ప్రజల్ని సైతం ఎలా చైతన్య పరచ గలదో నేను ఊగించగల నన్నాడట. ఆ పాటను వ్రాసినందుకు గరిమెళ్ళకు ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష విధించారు. ఆ రోజుల్లో కాంగ్రెసు స్వచ్ఛంద సేవకులు ఖద్దరు దుస్తులు ధరించి, గాంధీటోపి పెట్టుకుని, బారులు తీరి మువ్వన్నెల జెండా ఎగర వేసుకుంటూ...మాకొద్దీ తెల్లదొరతనం- దేవమాకొద్దీ తెల్లదొరతనం అంటూ ఆకాశం దద్దరిల్లేలా పాడుతూ వీధుల్లో కవాతు చేసేవారట. శిక్షపూర్తి చేసుకుని జైలు నుంచి విడుదల అయిన గరిమెళ్ళ మళ్ళీ ప్రజల మధ్య గొంతెత్తి పాడసాగాడు. ప్రజల్ని ఎంతగానో ఆకట్టుకో సాగాడు. ఇది చూసి ప్రభుత్వాధికారులు భయపడ్డారు. గరిమెళ్ళ బయట వుండటం ప్రభుత్వాధికారులు భయపడ్డారు. గరిమెళ్ళ బయట వుండటం ప్రభుత్వానికి మంచిది కాదని భావించి ఆయనను అరెస్టు చేశారు. కాకినాడ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచారు. మేజిస్ట్రేట్ రెండు సంవత్సరములు కఠిన కారాగార శిక్ష విధించాడు. గరిమెళ్ళ జైలులో వుండగా 1923 జనవరిలో ఆయన తండ్రి చనిపోయాడు. క్షమాపణ చెబితే విడుదల చేస్తామని చెప్పారట. కాని గరిమెళ్ళ క్షమాపణ చెప్పకుండా జైలులోనే ఉన్నాడు. అంతటి దేశభక్తుడు ఆయన. జైలు నుంచి విడుదల కాగానే ప్రజలు ఆయనకు ఎన్నోచోట్ల సన్మానాలు చేశారు. ఆయన జీవితంలో మధుర ఘట్టం ఇదొక్కటే. అప్పులు పెరగడంతో ఉన్న ఆస్తి అమ్మేసి అప్పులు తీర్చాడు. ఉద్యోగం వదిలేశాక కొంతకాలం ప్రియాగ్రహారంలో గ్రంథాలయ కార్యదర్శిగా పనిచేశాడు. శ్రీ శారదా గ్రంథమాల స్థాపించి పద్దెనిమిది పుస్తకాలు అచ్చువేశాడు. అవి అమ్ముడు పోలేదు. ఆయన ఎక్కువగా రాజమండ్రి, విజయవాడ, మద్రాసులకు తిరుగుతూ వుండడంతో, పట్టించు కోక పోవడం వల్ల వాటిని చెదలు తినేశాయి. వాటి వల్ల కూడా కొంత నష్టం వచ్చింది. 1921లో గరిమెళ్ళ ‘ స్వరాజ్య గీతములు ‘ పుస్తకం వెలువడింది. 1923లో హరిజనుల పాటలు, 1926లో ఖండకావ్యములు, భక్తిగీతాలు, బాలగీతాలు మొదలైన రచనలు వెలువడ్డాయి. గరిమెళ్ళ చాలాసార్లు జైలు శిక్ష అనుభవించాడు. జైలులో వుండగా తమిళ, కన్నడ భాషలు నేర్చుకున్నాడు. తమిళ, కన్నడ గ్రంథాలను తెలుగులోకి అనువదించాడు. ఆంగ్లంలో కూడా గరిమెళ్ళ కొన్ని రచనలు చేశాడు. ఆంగ్లం నుంచి కొన్ని గ్రంథాలను తెలుగులోకి అనువదించాడు. భోగరాజు పట్టాభిసీతారామయ్య ఆంగ్లంలో వ్రాసిన ‘ ది ఎకనామిక్ కాంక్వెస్ట్ ఆఫ్ ఇండియా’ అనే గ్రంథాన్ని తెలుగులోకి అనువ దించాడు. 1937లో చీనా-జపాన్ అనే పుస్తకాన్ని రచించారు. గరిమెళ్ళ జీవనోపాధి కోసం 1933లో మద్రాసు చేరుకున్నాడు. అక్కడ గృహలక్ష్మి పత్రిక సంపాదకుడుగా ఉద్యోగంలో చేరాడు. కొంతకాలం తరువాత అక్కడ మానివేసి ఆచార్య రంగా, వాహిని పత్రికలో సహాయ సంపాదకుడుగా చేరాడు. కొద్ది రోజులతర్వాత ఆంధ్రప్రభలో చేరాడు. కొంతకాలం ఆనందవాణికి సంపాదకుడుగా పనిచేశాడు. కొంతకాలం ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా జీవనం సాగించాడు. స్వాతంత్ర్యానంతరం పాలకుల వల్ల కూడా గరిమెళ్ళకు చెప్పుకో తగిన సహాయం లభించలేదు. దాంతో కొంత మంది మిత్రులు గరిమెళ్ళను ‘ మాకొద్దీ నల్ల దొరతనం ‘ అనే గేయం రాయమని అడిగారట. దేశ భక్తుడు, స్వాతంత్ర్య పిపాసి అయిన గరిమెళ్ళ అందుకు అంగీకరించలేదట. గరిమెళ్ళ పేదరికం అనుభవిస్తున్న రోజుల్లో దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు కొంత సహాయ పడ్డాడు. వావిళ్ళ వేంకటేశ్వర శాస్త్రులు ప్రతినెలా ఆయనకు ఆర్థిక సహాయం చేసేవాడు. వివిధ పత్రికలకు, ఆలిండియా రేడియోకి రచనలు చేసి కొంత గడిస్తున్నా ఆయన అవసరాలకు ఆ డబ్బు చాలలేదు. ఒకవైపు పేదరికం, మరోవైపు అనారోగ్యం ఆయనను బాగా దెబ్బతీశాయి. చివరిదశలో ఒక కన్ను పోయింది. పక్షవాతం వచ్చింది. దిక్కులేని పరిస్థితుల్లో కొంతకాలం యాచన మీద బ్రతికాడు. జీవిత చరమాంక దశలో దుర్భర దారిద్ర్యాన్ని అనుభవించిన గరిమెళ్ళ 1952 డిసెంబర్ 18వ తేదీన స్వగ్రామంలో మరణించాడు. పాలకుల తీరుపై పోరు సాగించిన యోధుడుగా గరిమెళ్ళ చరిత్రలో మిగిలి పోయాడు.

## నిత్యపరిశోధకులు చాట్ల శ్రీరాములు

ఆరున్నర దశాబ్దాల పాటు రంగ స్థలమే జీవితంగా బతికిన వ్యక్తి. నాటక రంగంలో కొత్త ప్రక్రియలు ప్రవేశ పెట్టిన నిత్య సాధకుడు, శోధకుడు, బోధకుడు, దర్శకుడు. థియేటర్ నటుడిగా ప్రాచుర్యం పొందాడు. 150 రేడియో నాటికల లోనూ నటించారు. థియేటర్ ఆర్ట్స్ రంగానికి అంకితమైన ప్రసిద్ధ సాహిత్య మరియు సాంస్కృతిక సంస్థ రసరంజని స్థాపనలో కీలక పాత్ర పోషించారు.

దేశ, విదేశా లలో అనేక నాటకాలను ప్రదర్శించాడు. ఆంధ్రప్రదేశ్ నుండి మానవ వనరుల విభాగం నుండి ఎమెరిటస్ ఫెలోషిప్ అందుకున్న మొదటి కళాకారుడు. ఆయనే చాట్ల శ్రీరాములు. ఆంధ్ర విశ్వ విద్యాలయ రంగస్థల కళల శాఖలో దర్శకుడిగా బాధ్య తలు చేపట్టారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలోనూ బోధించారు. హైదరాబాదు విశ్వ విద్యాలయం, తెలుగు విశ్వ విద్యాలయాల్లో గౌరవ అధ్యాపకులుగా పనిచేశారు. మధు ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ లో, అక్కినేని నట శిక్షణాలయంలో అతిథి అధ్యా పకులుగా బోధించారు నాగార్జున, వెంకటేశ్ లు ఆయన శిష్య బృందం లోని వారే కావడం విశేషం.చాట్ల శ్రీరాములు (డిసెంబరు 5, 1931 – డిసెంబర్ 18, 2015) తెలుగు నాటక రంగ నిపుణుడు, ప్రయోక్త, సినిమా నటుడు. శ్రీరాములు గడ్డి అచ్చయ్య, అచ్చమ్మ దంపతులకు 1931 డిసెంబరు 5 తేదీన బెజవాడలో జన్మించిన చాట్ల 12 సంవత్సరాల వయసులో విజయవాడలో దేశిరాజు రామారావు దర్శకత్వంలో ప్రదర్శించిన ‘మేవాడు పతనం’ అనే హిందీ నాటకంలో ఓ బాలుని పాత్ర ద్వారా రంగస్థల ప్రవేశం చేశారు. బి.కాం. చదువుతున్న రోజుల్లో నటుడు కావాలన్న కాంక్ష, నాటకం పట్ల ఉత్సాహాన్ని పెంచుకొన్నారు. చివరి సంవత్సరంలో ఉన్నప్పుడు విశాఖపట్నంలో ఆంధ్ర విశ్వ విద్యాలయం వారు నిర్వహించే అభ్యుదయ నాటక ఉత్సవాల్లో ఎస్.ఆర్.ఆర్. కళాశాల పక్షాన ‘మాస్టర్జీ’ నాటకాన్ని ప్రదర్శించగా, శ్రీరాములు ఉత్తమ నటుడిగా బంగారు పతకాన్ని కైవసం చేసు కున్నారు. 1956లో భారతీయ రైల్వే శాఖలో టిక్కెట్ కలెక్టర్‌గా ఉద్యోగ ప్రస్థానం మొదలైంది. పబ్లిక్ ఎడ్రసింగ్ సిస్టములో బొంబాయి ఆకాశ వాణి లో శిక్షణ పొందారు. లండన్ లోని బ్రిటీష్ డ్రామా లీగ్ లో 1970లో నాటక ప్రయోక్తగా, ఆచార్యునిగా శిక్షణ పొందారు. చాట్ల 1976లో ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి వైస్ ఛాన్సలర్ ఎం.ఆర్. అప్పారావు కోరికపై స్టేజీ డైరెక్టర్ ఉద్యోగంలోకి ప్రవేశించారు. నాటక రంగంలో ఎన్నో ప్రయో గాలకు అదే నాంది అయింది. మధు ఫిల్మ్ ఇనిస్టిట్యూట్‌కు ప్రధానాచార్యుడుగా, వివిధ కళాసంస్థల్లో సభ్యుడు గా వ్యవహరించాడు.ఆయన నాటక రంగ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ నాటకం మరో మొహెంజోదారో . తెలుగు రాష్ట్రాలే కాదు దేశమం తటా సంచలనం సృష్టించిన నాటకం ఇది. రచయిత యన్.ఆర్.నంది. దీనికి చాట్ల దర్శకత్వంతో పాటు శాస్త్రవేత్త పాత్ర పోషించారు. ఇది కమలాదేవి ఛటోపాధ్యాయ పురస్కారానికి ఎంపికైంది. గొల్లపూడి మారుతీ రావు వ్రాసిన ‘లావాలో ఎర్రగులాబీ’ నాటకాన్ని చాట్ల దర్శకత్వం బంగారానికి తావి అబ్బడం లాంటిదని ఎందరో విమర్శకులు ప్రశంసించారు. చాట్ల ఆనాటి ప్రముఖ నటుడు కె. వెంకటేశ్వర రావుతో కలిసి ‘కాళరాత్రి’ అనే నాటకానికి దర్శకత్వం వహించారు. కొర్రపాటి గంగాధరరావు రచించిన ‘విష కుంభాలు’, ‘డిటెక్టివ్’, ‘భవ బంధాలు’, ‘తెలుగు కోసం’ మొదలైన నాటకాల్లో ప్రధాన పాత్రలు పోషించాడు. ఆంధ్ర నాటక కళాపరిషత్తు నుండి రెండు సార్లు ఉత్తమ నటుడి అవార్డు పొందారు.

1954 ప్రాంతంలో రసనమాఖ్య ప్రదర్శించిన ‘దొంగవీరుడు’, ‘మాస్టర్జీ’ మొదలైన నాటకాలకు పన్నెండు బహుమతులు అందుకున్నారు.గొల్లపూడి ‘లావాలో ఎర్రగులాబీ’, ఆత్రేయ ‘మనసు వయసు’, భమిడి పాటి రాధాకృష్ణ ‘దైవశాసనం’, ‘సత్య కామేష్ఠి’ నాటకాలు శ్రీరాములుకు బాగా పేరు తెచ్చాయి. న్యాయం కావాలి, స్వప్న, సుడి గుండాలు,సంగీత, విక్రం, అగ్నిపుత్రుడు, శిశర, అగ్నిప్రవేశం తదితర చిత్రాలలో చాట్ల నటించారు. చాట్లలోని దర్శకుడు నిరంతర అన్వేషిగా, ప్రతీ నాటకం నాటికలో వైవిధ్యం ఉండాలని ఆశించారు.

ఆయన ప్రతిభ ఇంటనే కాదు రచ్చలోనూ గెలిచింది. ఇంగ్లాండు, అమెరికా, పోలాండ్ తదితర దేశాల్లో పర్యటించి, అక్కడ వాళ్లకు శిక్షణ ఇచ్చారు. అనేక విశ్వ విద్యాలయాలు తమ రంగస్థల శాఖకు అధిపతిగా నియమించాయి.

ఉమ్మడి రాష్ట్రం లోని తెలుగు విశ్వ విద్యాలయం, ఆంధ్రా విశ్వ విద్యాలయం, ఉస్మానియా విశ్వ విద్యాలయం వంటి కళాశాలలో సుమారు 26 సంవత్సరాల పాటు నాటకరంగ ప్రొఫెసర్ గా విధులు నిర్వహించారు. ఆధునిక తెలుగు నాటకరంగ చరిత్రలో కృత్తివెంటి నాగేశ్వరరావు, ధర్మవరం రామకృష్ణమాచార్యులు, బళ్ళారి రాఘవ, అబ్బూరి రామకృష్ణారావు, డాక్టర్ గరికపాటి రాజారావు, ఎ.ఆర్. కృష్ణ, కె. వెంకటేశ్వర రావు వంటి హేమా హేమీల జాబితాలో చాట్ల శ్రీరాములు పేరు కూడా కలిసిం దంటే ఆయన నటనలో, దర్శకత్వం లో చేసిన అజరామరమైన కృషి, మేదస్సు రంగస్థలానికి నిలువెత్తు దర్పణం. దర్శకత్వంలో ఆయన చాలా ప్రయోగాలు చేశారు. 1970 లో లండన్లోని బ్రిటిష్ డ్రామా లీగ్ చేత ఆయనకు ‘నిర్మాత మరియు ఉపాధ్యాయుడు’ సర్టిఫికేట్ లభించింది. శ్రీరాములుకు1982 లో కేంద్ర ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ అవార్డు, రెండుసార్లు ఉత్తమ నటుడిగా ఆంధ్ర నాటక కళా పరిషత్ అవార్డు లభించింది.

2003లో తంగిరాల కృష్ణప్రసాద్ స్మారక అవార్డు ఎన్టీఆర్ పుర స్కారం, నార్త్ అమెరికా తెలుగు సొసైటీ సత్కారం, రాష్ట్ర నాటక అకాడమీ నుంచి ఉత్తమ దర్శకుడి పురస్కారాలు ఆయనకు లభించిన గౌరవాల్లో కొన్ని మాత్రమే. 2009లో తెలుగు విశ్వ విద్యాలయం ఆయనకు గౌరవ డాక్టరేట్ ఇచ్చింది. శ్రీరాములు సికింద్రాబాద్ రైల్వే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2015, డిసెంబర్ 18 శుక్రవారం మృతి చెందారు.

## సంక్రాంతి తర్వాత నాగబాబు ప్రమాణం



విజయవాడ, డిసెంబర్ 17, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఏపీ సీఎం చంద్రబాబుతో సమావేశమయ్యారు. సచివాలయంలో దాదాపుగా అరగంట పాటు సమావేశం జరిగింది. ఇందులో ప్రధానంగా రాజకీయ అంశాలపై చర్చించినట్లుగా తెలుస్తోంది. ఇటీవల రాజ్యసభ సభ్యులను ఖరారును చేసినప్పుడు జనసేన ప్రధాన కార్యదర్శి నాగేంద్ర బాబును మంత్రివర్గంలోకి తీసుకుంటున్నట్లుగా ప్రకటించారు. నాగబాబు ప్రమాణ స్వీకార తేదీని ఖరారు చేసేందుకు పవన్ కల్యాణ్ చర్చించినట్లుగా తెలుస్తోంది. మంచి రోజులు చూసుకుని ఎప్పుడు ప్రమాణ స్వీకారానికి ఒకే అన్నా అప్పుడు గవర్నర్ కు సమాచారం పంపుతానని చంద్రబాబు సూచించినట్లుగా తెలుస్తోంది. సంక్రాంతి తర్వాత ప్రమాణ స్వీకారం చేసేందుకు నాగబాబు ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే విషయం సీ?ఎం,డిప్యూటీ సీఎం మధ్య చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది. అప్పుడే ఖరారు చేద్దామని చంద్రబాబు చెప్పినట్లుగా తెలుస్తోంది. నాగబాబుకు రాజ్యసభ సీటు వస్తుందని అనుకున్నారు. రాజీనామాల వల్ల ఖాళీ అయిన మూడు సీట్లలో ఒకటి జనసేనకు వస్తుందనుకున్నారు. కానీ రాజీనామా చేసిన ఆర్ .కృష్ణయ్య బీజేపీలో చేరడంతో ఆయనకే సీటివ్వాల్సి వచ్చింది.తాజా రాజకీయ అంశాలపైనా, కూటమి పార్టీల్లో చేరేందుకు ఆసక్తి చూపుతున్న నేతల అంశంపైనా ఇరువురు నేతలు చర్చించినట్లుగా తెలుస్తోంది. వివాదాస్పద నాయకులను చేర్చుకుంటే అన్ని పార్టీల క్యాడర్ నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం కనిపిస్తున్నందున ఇప్పుడల్లా చేరికలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడమే మంచిదని భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. వారు వైసీపీకి రాజీనామా చేసి కొంత కాలం సైలెంట్ గా ఉన్న తర్వాత పార్టీలో చేరే అంశంపై చర్చించవచ్చని అనుకుంటున్నారు. నాగబాబుకు కేబినెట్ లో చోటు ఖాయమమయింది. మంచి ముహూర్తం చూసుకుని రాజ్ భవన్ లో నాగబాబు చేత మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయిస్తారని పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. అయితే అందుకు ముహూర్తం మాత్రం ఇంకా నిర్ణయం కాలేదు. మరో ఐదు నెలల్లో ఎమ్మెల్సీ పోస్టులు ఖాళీ అవుతున్నాయి. అందులో ఒకటి నాగబాబుకు ఫిక్స్ అయింది. అయితే ఎమ్మెల్సీ అయిన తర్వాత నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకుంటారా? లేక ముందుగానే మంత్రిని చేసి తర్వాత ఎమ్మెల్సీని చేయాలా? అన్న విషయంపై ఆలోచించుకుని చెప్పాలని చంద్రబాబు పవన్ కల్యాణ్ కే వదిలేశారన్నది పార్టీ వర్గాల టాక్ కానీ దీనిపై కొంత ఆలోచన బయలుదేరిందంటున్నారు. ముందుగా మంత్రి పదవి చేపట్టి ఎమ్మెల్సీని చేస్తే కొంత వ్యతిరేకత వస్తుందా? రాదా? అన్న దానిపై పవన్ కల్యాణ్ పార్టీలోని కొందరు ముఖ్యులతో చర్చించినట్లు తెలిసింది. ఈలోపు టీడీపీపై గతంలో నాగబాబు చేసిన వ్యాఖ్యలను సోషల్ మీడియాలో విపరీతంగా కొందరు ట్రోల్ చేస్తున్నారు. నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకుంటే తప్పుడు సంకేతాలు పంపినవారమవుతామని టీడీపీ నేతలు అభిప్రాయపడినట్లు కూడా వార్తలు వచ్చాయి. కానీ టీడీపీ నేతలు,కార్యకర్తలు అసంతృప్తి వెళ్లగక్కినంత మాత్రాన చంద్రబాబు తన నిర్ణయాన్నివెనక్కు తీసుకోరు. యనమల వంటి వారు కూడా అసంతృప్తిని బహిరంగంగా లేఖ ద్వారా వెల్లడించింది ఇందుకేనా? అన్నఅనుమానాలు కూడా కలుగుతున్నాయిఅదే సమయంలో ఇంకా భర్తీ చేయాల్సిన నామినేటెడ్ పోస్టుల వ్యవహారంలోనూ ఇద్దరు నేతలు చర్చించినట్లుగా చెబుతున్నారు. సాగునీటి సంఘాల ఎన్నికల్లో టీడీపీతో పాటు బీజేపీ, జనసేన పార్టీలకు చెందిన వారు కూడా కలసి పోటీ చేశారు. మంచి ఫలితాలు సాధించారు. వైసీపీ ఎన్నికల బహిష్కరణ చేయడంతో అన్నీ దాదాపుగా ఏకగ్రీవమయ్యాయి. త్వరలో జరగనున్ నసహకార సంఘాల ఎన్నికలు, అలాగే ఆ తర్వాత జరగనున్న పంచాయతీలు, మున్సిపల్ ఎన్నికల్లోనూ ఇలాగే సమన్వయంతో పని చేసి మంచి ఫలితాలు సాధించాలని అనుకున్నట్లుగా తెలుస్తోంది.

## మారిపోతున్న పిఠాపురం

కాకినాడ, డిసెంబర్ 17 డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిఠాపురం ప్రజలకు ప్రైవేటు ఆస్పత్రులపై ఆధారపడే పరిస్థితుల్ని తగ్గించడానికి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. పిఠాపురంలో ఉన్న ముప్పై పడకల ప్రభుత్వ ఆస్పత్రిని వంద పడక ఆస్పత్రిగా మార్చేందుకుఆయన చతేసిన ప్రయత్నాలు సక్సెస్ అయ్యాయి. ఈ మేరకు ఆస్పత్రిని అప్ గ్రేడ్ చేస్తూ వైద్య ఆరోగ్య శాఖ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. కొత్త భవనాలు నిర్మించడంతో పాటు సౌకర్యాలు కల్పించడానికి రూ. 38కోట్లు ఖర్చవుతాయని అంచనా వేశారు. ఈ నిధులతో వెంటనే పనులు ప్రారంభించే అవకాశం ఉంది. పిఠాపురం ప్రజలు వైద్య అవసరాల కోసం ఎక్కువగా ప్రైవేటు ఆస్పత్రులపై ఆధారపడుతున్నారు. ఇందు కోసం పెద్ద ఎత్తున డబ్బులు ఖర్చవుతున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రిని వందల పడకలుగా మార్చి.. వైద్య సౌకర్యాలు కల్పించే ఏర్పాట్లు చేస్తే.. పేదలంతా.. ప్రభుత్వ ఆస్పత్రిలోనే చికిత్స చేయించుకునేందుకు అవకాశం ఉంటుంది. పవన్ కల్యాణ్ అత్యవసరంగా గుర్తించిన సమస్యల్లో ఇది కూడా ఒకటి. అందుకే ముందుగా ఆస్పత్రి ఆధునీకీకరణకు నిధులు మంజూరు చేయించుకున్నారు. ఇప్పటికే పవన్ కల్యాణ్ పిఠాపురం అభివృద్ధికి ప్రత్యేకమైన ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆయన తన పార్టీ నేతలు, అధికారులతో కలిసి ఓ బృందాన్ని ఏర్పాటు చేసి వారం రోజుల పాటు నియోజకవర్గం అంతా తిరిగి, అధికారులు, ప్రజలతో సమావేశాలు నిర్వహించి సమస్యలను ఐడింటిఫై చేశారు. వీటిలో ప్రజలకు ఆదాయాన్ని తెచ్చే, ఖర్చులను మిగిల్చే పనులపై ఎక్కువగా దృష్టి పెట్టారు. విద్య, వైద్య సౌకర్యాలను మెరుగుపర్చడం, రోడ్లను బాగు చేయడంతో పాటు ఉపాధి అవకాశాలు పెంచేలా తీసుకోవాల్సిన చర్యలపై ముందుగా ఎక్కువగా దృష్టి పెట్టారు. పవన్ కల్యాణ్ తరచుగా పిఠాపురం నియోజకవర్గంలో సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై సమీక్షలు నిర్వహిస్తున్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక పిఠాపురం లో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి.ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా పవన్ కల్యాణ్ పనులు చేయిస్తున్నారు. డిప్యూటీ సీఎంగా బిజీగా ఉంటున్నప్పటికీ..ఆయన ఎవరి సమస్యలనూ నిర్లక్ష్యం చేయడం లేదు. పెద్ద ఎత్తున పనులు చేయించడం. ప్రజలు సాయం చేయడం చేస్తూండటంతో పిఠాపురం రాత మారుతున్నట్లుగా కనిపిస్తోంది.

## టాప్ 3 లోకి పుష్ప

హైదరాబాద్, డిసెంబర్ 17, బాక్సాఫీస్ వద్ద ‘పుష్ప 2’ అస్సలు ఆగడం లేదు. మొదటి ఆరు రోజుల్లోనే రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరిన ఈ సినిమా ఇప్పుడు తర్వాతి ఐదు రోజుల్లోనే రూ.1400 కోట్ల మార్కును కూడా దాటేసింది. 11 రోజుల్లోనే రూ.1400 కోట్ల మార్కును దాటింది. వసూళ్లలో ఆల్ టైమ్ టాప్ ఇండియన్ సినిమాగా నిలవడం కోసం రేసును ప్రారంభించింది. రూ.2000 వేల కోట్లు పైగా వసూలు చేసిన ‘దంగల్’ టాప్ ప్లేస్‌లో ఉంది. రూ.1800 కోట్లకు పైగా వసూలు చేసిన ‘బాహుబలి 2’ రెండో స్థానాన్ని దక్కించుకుంది. ఇప్పుడు ‘పుష్ప 2’ కూడా 11 రోజుల్లో రూ.1400 కోట్లకు పైగా వసూలు చేసి టాప్-3కి చేరుకుంది.ముఖ్యంగా ‘పుష్ప 2’ హిందీ వసూళ్ల జాతర ఇప్పట్లో ఆగేలా లేదు. 11వ రోజు కూడా ఈ సినిమా హిందీ వెర్షన్ రూ.54 కోట్ల నెట్‌ను వసూలు చేసింది. ఇది ఒక హిస్టారికల్ రికార్డు. మొత్తంగా 11 రోజుల్లో రూ.561 కోట్ల నెట్ వసూళ్లను ‘పుష్ప 2’ హిందీ వెర్షన్ సాధించింది. ఇక్కడ కూడా అత్యధిక వసూళ్లు సాధించిన హిందీ సినిమాల్లో మూడో స్థానాన్ని ‘పుష్ప 2’ సాధించింది. మొదటి మూడు స్థానాల్లో రూ.627 కోట్లు వసూలు చేసిన ‘స్త్రీ 2’, రూ.585 కోట్లు వసూలు చేసిన ‘జవాన్’ ఉన్నాయి. ఇంకో మూడు నాలుగు రోజుల్లో ఈ రికార్డును కూడా ‘పుష్ప 2’ దాటేసే అవకాశం ఉంది.సినిమా రన్ పీక్‌లో ఉండగానే ‘పీలింగ్స్’ వీడియో సాంగ్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ సినిమాకు సంబంధించిన వీడియో సాంగ్‌ను టీ-సిరీస్ విడుదల చేసింది. ఇప్పటికే ఈ పాటకు సంబంధించిన ఎడిట్స్ కూడా ట్విట్టర్‌లో ప్రారంభం అయిపోయాయి. సినిమాలో ఈ సాంగ్ పెద్ద హిట్ అయింది. ఇప్పుడు వ్యూస్ పరంగా కూడా సెన్సేషన్ సృష్టించే అవకాశం ఉంది‘పుష్ప 2’ లాంటి పెద్ద హిట్ కొట్టిన తర్వాత ఎవరికైనా నెక్ట్స్ ఏంటి? అనే ప్రశ్న తలెత్తడం సహజం. అల్లు అర్జున్ ఇప్పుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో సినిమా చేయడానికి సిద్ధం అవుతున్నారు. త్రివిక్రమ్ ఇప్పటివరకు టచ్ చేయని జోనర్‌లో సినిమా చేస్తున్నట్లు నిర్మాత సూర్యదేవర నాగవంశీ ఇప్పటికే ప్రకటించారు. ‘పుష్ప 2’ సినిమా లాంటి పెద్ద సక్సెస్ తర్వాత అల్లు అర్జున్ నటిస్తున్న సినిమా కావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# టీడీపీకి దగ్గరవుతున్న జోగి...

విజయవాడ, డిసెంబర్ 17, ఉమ్మడి కృష్ణాజిల్లా నూజివీడులో చాలా ఆసక్తికర సంఘటన జరిగింది. వైసిపి కీలక నేత, మాజీ మంత్రి జోగి రమేష్ కూటమి నేతలతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. మంత్రి పార్థసారథితో కలిసి ఊరు మొత్తం ర్యాలీగా తిరిగారు. గౌత లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం సందర్భంగా టిడిపి నేతలతోపాటు వైసిపి నేత హాజరు కావడంపై ఒక్కసారిగా రాజకీయాల్లో చర్చ మొదలైంది.ఇప్పటికే పలువురు వైసిపి నేతలు 2024 ఎన్నికల ఫలితం తర్వాత జగన్‌కు బై బై చెప్పి కూటమి వైపు అడుగులు వేశారు. వారిలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, సామినేని ఉదయభాను, కిలారు రోశయ్య లాంటి వారు ఉన్నారు. ప్రస్తుతానికి ఏ పార్టీలోనూ చేరకపోయినా వైసీపీ నుంచి బయటకు వచ్చేసిన వాళ్ళలో మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్, ఆళ్ళ నాని,గ్రంధి శ్రీనివాస్,రాపాక వర ప్రసాద్,వాసిరెడ్డి పద్మ లాంటి ప్రముఖులు ఉన్నారు. ఇక పార్థసారథి, లావు శ్రీకృష్ణదేవరాయలు, వసంత కృష్ణ ప్రసాద్ లాంటి వారు ఎన్నికలకు ముందే జగన్‌కు టాటా చెప్పేసి కూటమి వైపు వచ్చేశారు. ఇప్పుడు జోగి రమేష్ కూటమినేతలతో కలిసి కనపడేసరికి ఏపీ పాలిటిక్స్‌లో కొత్త డిస్కషన్ మొదలైంది. సీపీ అధికారంలో ఉన్నప్పుడు జగన్‌కు అత్యంత విధేయుల్లో ఒకరిగా జోగి రమేష్ మెలిగారు. దానికి తగ్గట్టే ఆయనను మంత్రిని చేసిన జగన్ అప్పటి మైలాపురం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, జోగి రమేష్ మధ్య నెలకొన్న వివాదాల్లో ఇద్దరూ తన పార్టీ వారే అయినా జోగి రమేష్ వైపే నిలబడ్డారు. నూజివీడు నియోజకవర్గంలో గౌడ సామాజికవర్గం చాలా బలంగా ఉంటుంది. దాదాపు 30 వేల ఓట్లు ఉంటాయి. ఈ సామాజికవర్గం వారు అటు వైసీపీలో ఇటు టీడీపీలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. అయితే.. సంఘం ఆధ్వర్యంలో గౌతు లచ్చన్న విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీంతో టీడీపీకి సపోర్ట్ చేసేవారు టీడీపీ నేతలను ఆహ్వానించారు. వైసీపీకి సపోర్ట్ చేసేవారు.. జోగి రమేష్‌ను ఆహ్వానించారు.ఈ కార్యక్రమానికి వారు ఆహ్వానించినట్టు టీడీపీ, వైసీపీ నేతలు హాజరయ్యారు. దీనిపై వైసీపీ అభ్యంతరం వ్యక్తం చేయలేదు. కానీ.. టీడీపీ మాత్రం సీరియస్ అయ్యింది. ఒకవేళ ఆ కార్యక్రమానికి వెళ్లాల్సి వస్తే.. జోగి రమేష్ వెళ్లిపోయిన తర్వాతనో.. రాకముందో వెళ్లొచ్చు కదా అనే వాదనను స్థానిక టీడీపీ నాయకులు తెరపైకి తెస్తున్నారు. ఇలాంటి చర్యల వల్ల పార్టీకి నష్టం వస్తుందని.. బలమైన కేడర్ పార్టీకి దూరం అవుతుందని అభిప్రాయపడుతున్నారు.వసంత కృష్ణ ప్రసాద్ పార్టీ మారడం వెనక ఇది కూడా ఒక కారణం అని ఆయనే చెప్పుకొచ్చారు. అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటిపై దాడి చేశారన్న ఆరోపణ కూడా జోగి రమేష్ ఎదుర్కొంటున్నారు. దీనిపై నమోదైన కేసులో ఇప్పటికే పోలీసులు జోగి రమేష్‌ను విచారించారు. వీటన్నిటి నేపథ్యంలో గత కొంతకాలంగా జోగి రమేష్ రాజకీయంగా తన స్పీడ్ తగ్గించారు. అయితే ఎప్పుడూ జగన్ మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా మాత్రం మాట్లాడలేదు.

**లోకేష్ ఆగ్రహం...**

మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే గౌతు శిరీషలపై టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మండిపడ్డారు. వారు నూజివీడులో నిర్వహించిన సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహం ఆవిష్కరణ ర్యాలీలో వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ పాల్గొన్నారు. ఆయన పాల్గొనడంపై సోషల్ మీడియాలో విస్తృత చర్చ జరిగింది. ఆయన కొంత కాలంగా వైసీపీ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. పలు కేసుల్లో ఆయన ఇరుక్కున్నారు. అయితే ఇప్పుడు టీడీపీకి దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అందుకే టీడీపీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని అంటున్నారు. ఇలా జోగి రమేష్ టీడీపీ కార్యక్రమాల్లో పాల్గొన డంపై ఆ పార్టీ క్యాడర్ సీరియస్ గా స్పందించింది. దీనికి కారణం జోగి రమేష్ వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడుఇంటిపై దాడికి వెళ్లారు. అలాగే టీడీపీ నేతలపై ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడారు. జోగి రమేష్ తీరు అత్యంత ఘోరంగా ఉండటంతో అప్పట్లో టీడీపీ నేతలు మండిపడేవారు. తాము అధికారంలోకి వస్తే జైలుకు పంపుతామని హెచ్చరికలు జారీ చేసేవారు. అయితే ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీలో చేర్చుకుంటున్నారని ఇంకెందుకు.. కొడాలి నాని, వల్లభనేని వంశీలను కూడా చేర్చుకోవాలని సెటైర్లు వేస్తున్నారు. టీడీపీ కార్యకర్తల ఆగ్రహం నారా లోకేష్ దృష్టికి వెళ్లింది. దీంతో అసలేం జరిగిందో ఆయన ఆరా తీశారు. నూజివీడులో సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఇది టీడీపీ నేతల ఆధ్వర్యంలోనే జరిగింది. అయితే ఈ కార్యక్రమానికి అనూహ్యంగా జోగి రమేష్ హాజరయ్యారు. ఆయనను ఎవరు పిలిచారన్నది బయటకు రాలేదు. నూజివీడు నుంచి ఎమ్మెల్యేగా, మంత్రిగా పార్థసారధి ఉండటం, వైసీపీలో ఉన్నప్పుడు ఉన్న పరిచయాల కారణంగా ఆహ్వానించి ఉంటారని భావిస్తున్నారు. సామాజికవర్గ పరంగా ఆలోచించి పిలిచి ఉంటారని ఈ ఇష్యూ ఇంత వరకూ వస్తుందని అనుకోలేదని ఆయన వర్గీయులు అంటున్నారు. మరో వైపు జోగి రమేష్ పై కూడా వైఎస్ఆర్‌సీపీలో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఆయనను జగన్ మైలవరం ఇంచార్జ్ గా నియమించి చాలా కాలం అయింది. అయితే ఆయన ఇంత వరకూ నియోజకవర్గంలో ఒక్క కార్యక్రమం కూడా నిర్వహించలేదు. పార్టీ పరమైన కార్యక్రమాలు కూడా నిర్వహించడంలేదని అంటున్నారు. ఇప్పుడు టీడీపీ నేతలతో కలిసి కార్యక్రమాలు చేస్తున్నారని విమర్శలు గుప్పిస్తున్నారు.

# నెల్లూరు టూ గోదావరి...
# పందెం కోళ్లు... రెడీ

నెల్లూరు, డిసెంబర్ 17,సంక్రాంతి అంటే పందెం కోళ్ల చిందులు గుర్తుకొస్తాయి. ఉభయ గోదావరి జిల్లాల్లో కోళ్ల పందాలు చాలా జోరుగా భారీ ఎత్తున జరుగుతాయి. అందుకోసం ఇప్పటి నుంచి సిద్ధం అవుతున్నారు. పందెం కోళ్లను నెల్లూరు జిల్లాలో పెంచి, గోదావరి జిల్లాల్లో అమ్ముతున్నారు. సంక్రాంతి అంటే పందెం కోళ్ళు గుర్తుకొస్తాయి. ఉభయ గోదావరి జిల్లాల్లో కోళ్ల పందాలు చాలా జోరుగా భారీ ఎత్తున జరుగుతాయి. అందుకోసం ఇప్పటి నుంచి సిద్ధం అవుతున్నారు. పందెం కోళ్లను నెల్లూరు జిల్లాలో పెంచి, గోదావరి జిల్లాల్లో అమ్మకాలు మొదలయ్యాయి. వీటికి గిరాకీ చాలా ఎక్కువే ఉందని అమ్మకందారులు చెబుతున్నారు. ఒక్కో కోడి ధర రూ.4 వేల నుంచి రూ.7 వేల వరకు పలుకుతోంది.

స్థానిక పుంజుల కంటే ఇది చాలా తక్కువ ధర. ఉభయ గోదావరి జిల్లాలకు నెల్లూరు సింహపురి నుంచి కోడి పుంజులు వస్తున్నాయి. నెల్లూరు జిల్లాల్లో పెంచిన కాకి, నెమలి, డేగ, పచ్చకాకి, కేతువ తదితర జాతుల కోడి పుంజులను గోదావరి జిల్లాల్లో అమ్ముతున్నారు. పందెం రాయుళ్లు ఆయా కోడి పుంజులను కొనుగోలు చేస్తున్నారు. సింహపురి కోడి పుంజులపై పందెం రాయుళ్ల ఆసక్తి చూపుతున్నారు. నెల్లూరు జిల్లా వ్యాపారులు రావుల పాలెం-ఏలూరు జాతీయ రహదారి, రద్దీ రోడ్ల వెంబడి కోడి పుంజులను అమ్మకాలు చేస్తున్నారు.సంక్రాంతి వచ్చిందటే ఉభయ గోదావరి జిల్లాల్లో గుర్తొచ్చేది కోడి పందాలే. తూర్పు గోదావరి జిల్లాలో మురమళ్ల, కాట్రేనికోన, వేట్లపాలెం, పశ్చిమ గోదావరి జిల్లాలో భీమవరం, వెంప, సీసలి, దుంపగడప ప్రాంతాలు కోడి పందేలకు పేరు పొందాయి. అయితే ఇవి కాకుండా ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో అన్ని ప్రాంతాల్లో కోడిపందాలు జోరుగా సాగుతాయి. పెద్ద బరుల్లో రోజుకు 20 నుంచి 30 పందాలు జరిగితే, గ్రామాల్లో జరిగే చిన్న వాటికి లెక్క ఉండదు. సంక్రాంతి మూడు రోజుల పాటు జరిగే వేలాది కోడి పందాలకు కోడి పుంజులు అవసరం అవుతాయి. అయితే ఉభయ గోదావరి జిల్లాల్లో సొంతంగా కోడి పుంజులను మేపడం, వాటికి పందాలను నేర్పడం వంటివి చేస్తారు. అయితే ఉభయ గోదావరి జిల్లాల్లో ఉన్న కోడి పుంజులు సరిపోగా, ఇతర ప్రాంతాల నుంచి కోడి పుంజులను తెప్పిస్తారు. కోడిపందేల్లో రంగంలోకి దింపే భీమవరం బ్రీడ్ పుంజులకు గిరాకీ ఎక్కువగా ఉంటుంది.

సంక్రాంతి కోడి పందేల కోసం ఉండి, ఆకివీడు, చెరుకుమిల్లి, చినమిరం, కాళ్ల, కోనసీమలోని అమలాపురం, లంక, మండపేట, రామచంద్రపురం, పెద్దాపురం తదితర ప్రాంతాల్లో భీమవరం బ్రీడ్ కోడిపుంజుల పెంచుతున్నారు. వీటి పెంపకంతో గోదావరి జిల్లాల్లో వందలాది మంది ఉపాధి కూడా పొందుతున్నారు. భీమవరం బ్రీడ్ పుంజులకు ఉన్న గిరాకీని దృష్టిలో పెట్టుకుని నెల్లూరులో కూడా కోళ్ల పెంపకం దారులు వీటినే అక్కడ పెంచుతున్నారు. నెల్లూరు భీమవరం బ్రీడ్ కోళ్లను పెంచి, ఉభయ గోదావరి జిల్లాల్లో తెచ్చి అమ్ముతున్నారు. ఇంకో నెల రోజుల్లో సంక్రాంతి పండగ రానుంది. నెల్లూరు జిల్లాకు చెందిన నాటుకోళ్ల పెంపకం దారులు, వ్యాపారులు అప్పుడే గోదావరి జిల్లాల్లో కోడి పుంజులను అమ్మేందుకు తీసుకొస్తున్నారు. ఒక్కొక్కరు 15 నుంచి 20 కోడి పుంజులను తెచ్చి అమ్ముతున్నారు. నలుగురైదుగురు బృందంగా ఏర్పాడి రావులపాలెం-ఏలూరు జాతీయ రహదారి వెంబడి, ఇతర రోడ్ల పక్కన ఖాళీ ప్రదేశాల్లో పందెం కోడి పుంజులను అమ్ముతున్నారు.పందెం కోళ్లలోని దాదాపు అన్ని రకాల జాతులు నెల్లూరు అమ్మకం దారుల వద్ద అందుబాటులో ఉన్నాయి. సాధారణంగా పందేల కోసం గోదావరి జిల్లాల్లో సిద్ధం చేసిన పుంజులు చాలా ధర ఉంటాయి. పందెం పుంజులను కొత్త అల్లుళ్ల మాదిరిగా దిట్టంగా పెంచుతారు.

వాటికి మూడు నెలల ముందునుంచే మటన్ కీమా, డ్రైఫ్రూట్స్, ఇతర బలాన్నిచ్చే ఆహారం అందిస్తుంటారు. శరీర బలంగా ఉండేందుకు వాకింగ్, ఈత కొట్టడించడం, పరిగెత్తించడం, నీళ్ల పోతలు, శాఖాలు తదితర రూపాల్లో ప్రత్యేకంగా శిక్షణ ఇస్తారు.

వాటికి అందించే ఆహారం, శిక్షణను బట్టి ఒక్కొక్క పుంజు ధర రూ.25 వేల నుంచి రూ. లక్ష కూడా దాటి పోతుంది. అదే నెల్లూరు పంజులు అంత భారీ ధరలు ఉండవు.

చూడటానికి స్థానిక పుంజులకు ఏమాత్రం తీసిపోని విధంగా సైజులు, రంగుల్లో నెల్లూరు పుంజులు ఉంటాయి. పంజు రంగు, ఎత్తు, బరువును బట్టీ వాటి ధర రూ.4 వేల నుంచి రూ.7 వేల వరకు ఉంటుంది. దీంతో తక్కువ ధరకు రావడంతో పందెం రాయుళ్ల కొనేందుకు ఆసక్తి చూపుతున్నారు. వాటి కాళ్ల సామర్థ్యం, ప్రత్యర్థిపై దాడి చేసే వేగాన్ని పరీక్షించేందుకు డింకీ పందేలు కట్టి బాగున్న కోడి పుంజులను బేరమాడి కొనుగోలు చేస్తున్నారు. నెల రోజుల పాటు వాటికి తగిన మేతను అందించి శిక్షణ ఇచ్చి కోడి పందెలకు సన్నద్ధం చేస్తారు.

# కోటి సత్తెమ్మ తిరునాళ్ల కోసం ఏర్పాట్లు

ఏలూరు, డిసెంబర్ 17, కోట సత్తెమ్మ.. కోరికలు తీర్చే కొంగు బంగారం.. వరాలిచ్చే చల్లని తల్లి. ఈ తల్లి దర్శనం ఎంతో అదృష్టం అని పెద్దలు చెబుతుంటారు. అందుకే ఏపీ, తెలంగాణ తోపాటు.. ఇతర రాష్ట్రాల ప్రజలు అమ్మవారిని దర్శించుకొని ఆధ్యాత్మికానందం పొందుతుంటారు. కోట సత్తెమ్మ ఆలయం నిడదవోలు సమీపంలో ఉంది.శంఖచక్రాలనూ, గదనూ ధరించి.. అభయముద్రతో దర్శనమిస్తుంది కోట సత్తెమ్మ. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెంలో సత్తెమ్మ అమ్మవారి ఆలయం ఉంది. ఇక్కడికి ఏపీ, తెలంగాణ తోపాటు ఇతర ప్రాంతాల నుంచీ భక్తులు తరలివస్తారు. ఇక్కడ అమ్మవారు 10 అడుగుల ఎత్తులో భక్తులకు దర్శనమిస్తుంది. ఒకప్పుడు నిడదవోలును రుద్రమదేవి భర్త వీరభద్ర చాళుక్యుడు పాలించేవాడు. నిడదవోలును కోటగా ఏర్పరుచుకుని అనేక యుద్ధాలు చేసేవాడు. ఆ కోటలోనే అమ్మవారు స్వయంభువుగా వెలసిందని పెద్దలు చెబుతారు. కాలక్రమేణా కోట శిథిలమై, అమ్మవారి విగ్రహం మాయమైందట. ఆ తర్వాత తిమ్మరాజుపాలేనికి చెందిన ఓ భక్తుడి పొలంలో బయటపడింది. ఆ విగ్రహాన్ని ఆ పొలంలోనే ఉంచి పూజలు చేసేవారు. కొన్నాళ్లకు ఆ భక్తుడికి అమ్మవారు కలలో కనిపించి ఆలయం నిర్మించమని ఆదేశించగా.. తన పొలంలోని కొంత భాగాన్ని ఆలయ నిర్మాణానికి కేటాయించి విగ్రహాన్ని అక్కడే ప్రతిష్ఠించాడటవిశాలమైన ప్రాంగణంలో పచ్చని కొబ్బరి చెట్ల మధ్య ఈ ఆలయం ఉంటుంది. అమ్మవారిపైన భక్తితో స్థానికులు కోట సత్తెమ్మ, కోట సత్యనారాయణ, సత్యం... వంటి పేర్లు ఎక్కువగా పెట్టుకుంటారు. ఆలయానికి చుట్టుపక్కల ఉండే ముస్లింలు అమ్మవారిని తమ ఇంటి ఆడపడుచుగా భావిస్తారు. చీర, సారెను సమర్పించుకుంటారు. అమ్మవారికి రోజువారీ చేసే పూజలు కాకుండా.. శరన్నవరాత్రి ఉత్సవాలు, మార్గశిర మాసంలో ప్రత్యేకంగా తిరునాళ్లు నిర్వహిస్తారు. ఇక్కడి అమ్మవారిని దర్శించుకోగానే భక్తులు వెంటనే వచ్చేయరు. సంతానంలేనివారు ఈ ప్రాంగణంలో ఉన్న సంతాన వృక్షాన్నీ పూజిస్తారు. ముడుపుకడతారు. పిల్లలు కలిగాక అమ్మవారి సన్నిధికి వచ్చి నామకరణం చేస్తారు. తులాభారంతో మొక్కులు తీర్చుకుంటారు. పెళ్లి కానివారు అమ్మవారిని పూజిస్తారు. పెళ్లయ్యాక మళ్లీ వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు.ఈ ఆలయానికి రావాలనుకునే భక్తులు.. రైల్లో నిడదవోలు రైల్వేస్టేషన్‌లో దిగాలి. అక్కడి నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో సత్తెమ్మ ఆలయం ఉంటుంది. రోడ్డు మార్గంలో వచ్చే వారు రాజమండ్రి, తాడేపల్లి గూడెం మీదుగా చేరుకోవచ్చు.

# ఇసుక అక్రమార్కులకు చెక్...



శ్రీకాకుళం, డిసెంబర్ 17, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు పిలుపుతో శ్రీకాకుళం జిల్లా యంత్రాంగం కదలింది. ఇసుక అక్రమ రవాణాపై కొరడా ఝులిపిస్తోంది. ఇష్టారాజ్యంగా చెలరేగిపోతున్న ఇసుక మాఫియాకి అడ్డుకట్టు వేసేలా అధికారులు చర్యలు చేపట్టారు. ఇసుక లోడ్ చేసుకుని ఒక చోట డంప్ చేస్తున్న ట్రాక్టర్లను అడ్డుకున్నారు. ఎచ్చెర్ల మండలంలోని తమ్మినాయుడుపేట వద్ద చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా దుమారం రేపింది. ఎచ్చెర్ల మండలంలోని తమ్మినాయుడుపేట వద్ద ఉండే నాగావళి నది పరివాహక ప్రాంతంలో ఇసుకను అడ్డగోలుగా తవ్వేసుకుంటున్నారు. అక్కడి రేవులో ట్రాక్టర్‌లలో ఇసుకను లోడ్ చేసి వాటిని జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఖాళీ స్థలాలలో డంప్ చేస్తున్నారు. ఒక చోట ఇసుకను డంప్ చేసిన తర్వాత దానిని అక్రమంగా లారీల్లో లోడ్ చేసి ఇసుకాసురులు సొమ్ములు చేసుకుంటున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండానే ఈ తంతు తమ్మినాయుడుపేట కేంద్రంగా కొనసాగుతుంది. స్థానికంగా ఉండే రెవెన్యూ, పోలీసు అధికారులు తమ్మినాయుడుపైట వైపు కన్నెత్తి చూడకపోవడంతో ఇసుక మాఫియా మరింతగా రెచ్చిపోతుంది. అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తుండడంతో స్థానికంగా జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుని చర్యలు తీసుకోవాలని పలువురు సిఎం కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. ఆ మేరకు చర్యలు తీసుకోవాలని ఉన్నత స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సీఎంవో ఆదేశాలతో ఎచ్చెర్ల మండలానికి సంబందించిన రెవెన్యూ, పోలీసు అధికారులు కదిలారు. సిబ్బందితో కలసి తమ్మినాయుడుపేట వద్దకు చేరుకని ట్రాక్టర్లను అడ్డుకున్నారు. అక్కడ ఉండే ఓ చోట ఇసుకను అక్రమంగా నిల్వ చేసినట్లుగా గుర్తించారు. ఇసుకలోడుతో ఉన్న 14 ట్రాక్టర్లను రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది కలసి అడ్డుకున్నారు. ఈ ట్రాక్టర్లను అడ్డుకోవడంతో ఇసుక రవాణాదారులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా చేసుకోవచ్చని వారు అధికారులతో వాగ్వాదానికి దిగి హడావుడి చేశారు. జాతీయ రహదారిపై వరుసగా ట్రాక్టర్లు, పెద్ద ఎత్తున ఇసుక రవాణాదారులు మోహరించిన దృశ్యాలు అక్కడ కనిపించాయి. ట్రాక్టర్లను అడ్డుకున్న అధికారులు ఇసుక అక్రమ రవాణా వెనుక ఎవరున్నారన్న దానిపై ఆరా తీసే పనిలో పడ్డారు. ట్రాక్టర్లను సీజ్ చేశారు. ట్రాక్టర్ల డ్రైవర్లు అక్కడ నుంచి వాటిని తీసుకువెళ్ళిపోవాలని ప్రయత్నించగా పోలీసులు అడ్డుకుని వాటిని అక్కడే నిలిపివేసారు. నిబంధనల ప్రకారం ఉన్నతాధికారుల సూచనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రెవెన్యూ, పోలీసు అధికారులు వివరించారు. తమ్మినాయుడుపేట నుంచి ఇసుక నిత్యం అక్రమ రవాణా కొనసాగుతుంది. స్థానిక నేతలు తెర వెనుక ఉండి ఈ దందాను కొనసాగిస్తున్నట్లుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ట్రాక్టర్లతో ఇష్టారాజ్యంగా ఇసుకను నదీ పరివాహక ప్రాంతంలో లోడ్ చేసి జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న స్థలాల్లో ఇసుకను డంప్ చేస్తున్నారు. ఇసుకను పెద్ద ఎత్తున నిల్వ చేసిన తర్వాత దానిని లారీలలోకి ఎక్కించి విశాఖపట్నం తరలిస్తూ అక్రమార్కులు సొమ్ములు చేసుకుంటున్నారు. ఇసుకాసురులు లక్షలకు లక్షలు వెనుకేసుకుంటున్నారు. అనధికారికంగా ఇసుకను తరలిస్తూ దందాను బహిరంగంగానే కొనసాగిస్తున్నారు. సంబంధిత అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో వారు ఇష్టారాజ్యంగా దోచేస్తున్నారు. స్థానిక నేతలు అండదండలు ఇసుకాసురులకి ఉండడంతో సామాన్యులు ఫిర్యాదు చేసేందుకు భయపడుతున్నారు. అసలు తమ్మినాయుడుపేట వద్ద అధికారిక ఇసుక ర్యాంపు లేదు. అధికారిక ర్యాంపులలో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇవ్వగా ఇక్కడ అధికారిక ర్యాంపు లేకపోయినప్పటికీ ట్రాక్టర్లలోకి ఇష్టానుసారంగా ఇసుకను లోడ్ చేసి అక్రమంగా తరలించుకుంటున్నారు. యథేచ్ఛగా ఈ ఇసుక దందా తమ్మినాయుడుపేట వద్ద కొనసాగుతుంది. దీంతో కొంతమంది ధైర్యం చేసి సిఎం కార్యాలయానికి ఫిర్యాదు చేయడంతో అక్కడ నుంచి వచ్చిన ఆదేశాలతో అధికారులు కదిలారు. ట్రాక్టర్లను అడ్డుకున్నారు. నామమాత్రంగా తనిఖీలు నిర్వహించి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవడం కాకుండా నిరంతరం తమ్మినాయుడుపేట వద్ద నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# అత్యుత్సాహం కొంపముంచుతోంది...

కడప, డిసెంబర్ 17 జగన్ ఎందుకు టెన్షన్ పడుతున్నారు? నెగిటివ్ క్యాంపెయిన్‌కు కూటమి సర్కార్ ఫుల్‌స్టాప్ పెట్టిందా? దీంతో ఏం చెయ్యాలో జగన్ తికమకపడు తున్నారా? నేరుగా వైఎస్ఆర్ ఫోటో పెట్టి కొత్త ప్రచారం మొదలుపెట్టిందా? టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ పెట్టిన పథకాలను వైఎస్ఆర్ పెట్టినట్టుగా ప్రచారం చేస్తోందా? అవుననే అంటున్నారు అభిమానులు.వైసీపీ అధినేత జగన్ బ్రహ్మాస్త్రం సోషల్ మీడియా. ప్రత్యర్థులపై దారుణంగా కామెంట్స్ పెట్టి ప్రభుత్వంపై విమర్శించేవారు. 2014-19 మధ్యకాలంలో అదే జరిగింది. ఇప్పుడు అదే స్ట్రాటజీని మొదలు పెట్టారు. దీన్ని ముందుగా పసిగట్టిన కూటమి సర్కార్, ఆదిలో చెక్ పెట్టేసింది. దీంతో వైసీపీ సోషల్ మైకులు మూగబోయాయి.వైసీపీ హార్డ్ కోర్ అభిమానులు అక్కడక్కడా కొందరు రీసౌండ్ చేస్తున్నారు. గడిచిన ఆరునెలలుగా తాము ఇస్తున్న సందేశం ప్రజలకు సరిగా రీచ్ కాలేదని తెగ బాధపడు తున్నారట నేతలు. ఈ విషయాన్ని కొందరు నేతలు అధినేత దృష్టికి తెచ్చారట. ఇప్పుడున్న పరిస్థితుల్లో కీలక నేతలు మీడియా ముందుకొచ్చి మాట్లాడడం తప్పితే మరొక మార్గం లేదని అన్నారట అధినేత.ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల.. వైఎస్ఆర్ ఫోటో పెట్టుకుని ప్రజల్లోకి వెళ్తున్నారు. ఆమె మాట్లాడిన ప్రతీ మాటలో వైఎస్ఆర్‌ను ప్రస్తావిస్తున్నారు. దీన్ని పసిగట్టిన వైసీపీ, సోషల్ మీడియా ద్వారా ఇటు టీడీపీ, అటు కాంగ్రెస్‌కు సమాధానం ఇవ్వాలని ప్లాన్ చేసింది.. ఆ విధంగా ముందుకెళ్తోంది.రీసెంట్‌గా సోషల్ మీడియా ఓ పోస్టు పెట్టింది వైసీపీ. రూ. 2లకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి పేదల కడుపు నింపిన నాయకుడు దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అంటూ కొత్త ప్రచారం మొదలుపెట్టేసింది. ఆ పోస్టును చూసి చాలామంది నవ్వుకుంటున్నారు.చనిపోయిన తండ్రిని నవ్వులు పాలయ్యేలా వైసీపీ ప్రచారం మొదలుపెట్టిందని కొందరు మాట్లాడుకోవడం మొదలైంది. రెండు రూపాయలు కిలో బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టింది టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ అని, ఈ విషయం ఎవర్ని అడిగినా చెబుతాడు. ఇప్పటికీ ఆ స్కీమ్ కొనసాగుతోంది కూడా.నాటి నుండి నేటి వరకు నాలుగు దశాబ్దాలు గడిచినా అది కంటిన్యూ అవుతోంది. ఎన్టీఆర్ పెట్టిన రేషన్ స్కీమ్‌ను వైఎస్ఆర్ పెట్టినట్టుగా ప్రచారం చేసుకుంటోంది. తన రాజకీయాల కోసం తండ్రిని జగన్ బాగానే వాడుకుంటున్నారనే ప్రచారం లేకపోలేదు. కాకపోతే కరోనా సమయంలో పేదలకు ఉచితంగా బియ్యం ఇవ్వాలని నిర్ణయించింది కేంద్రం.వైసీపీ చేసిన పోస్టుకు కామెంట్లు తెగ పడిపోతున్నాయి. చనిపోయిన తండ్రిని ఎందుకు తెరపైకి తెచ్చావంటూ ప్రశ్నించేవాళ్లు లేకపోలేదు. 2019 ఎన్నికల్లో తండ్రి, తల్లి, చెల్లిని ఉపయోగించుకుని, ఆ తర్వాత వారిని దూరంగా పెట్టావంటూ మండిపడుతున్నారు. మళ్లీ తండ్రి భజన మొదలైందని అంటున్నారు. మరి వైసీపీ పథకాలేమయ్యాంటూ ప్రశ్నించడం కొందరి వంతైంది. మొత్తానికి జగన్ ఏ అంశం ఎత్తుకున్నా బూమరాంగ్ అవుతోందన్నమాట.

# ఏడవ తరగతి విద్యార్థి ఆత్మహత్య

రంగారెడ్డి హయత్ నగర్‌లోని నారాయణ రెసిడెన్షియల్ స్కూల్లో ఏడవ తరగతి విద్యార్థి లోహితక్ష్య రెడ్డి అనే విద్యార్థి రాత్రి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు, విద్యార్థి స్వస్థలం వనపర్తి జిల్లా, ఫిజిక్స్ ఉపాధ్యాయుడు క్లాస్ రూమ్ లో క్లాస్ లీడర్ తో కొట్టించడం ఉపాధ్యాయుడు వేధింపులు చేయడం వల్లనే విద్యార్థి మృతి చెందాడని బంధువులు ఆరోపిస్తున్నారు, విద్యార్థి మృతి చెందిన విషయం పోలీసు వారు చెప్తే కానీ తెలియలేదని ఇప్పటికి కూడా స్కూల్ యాజమాన్యం ఏం జరిగిందో చెప్పట్లేదని కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# బుల్డోజర్ ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు
# ప్రయాణికులకు గాయాలు

తిరుపతి ఆర్టీసీ బస్సు బుల్డోజర్ ను ఢీకొన్న ఘటనలో ప్రయాణికులకు గాయాలయ్యాయి. నాయుడుపేట- పూత్తలపట్టు రహదారిలోని తిరుపతి రూరల్ గొల్లపల్లి సమీపంలో ప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న తిరుపతి రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. చిత్తూరు-2 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు గా గుర్తించారు. ముందు వెళుతున్న బుల్డోజర్ ను వెనుక వైపు నుండి ఆర్టీసీ బస్సు ఢీకొన్నట్లు పోలీసులు వెల్లడించారు.

# కాకినాడలో మళ్లీ పట్టు బడ్డ రేషన్ బియ్యం

కాకినాడ, డిసెంబర్ 17, సీజ్ ద షిప్" అంటూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలకు రాష్ట్రంలో ప్రాచుర్యం లభించింది కానీ, ఆచరణలో మాత్రం షిప్ సీజ్ కాలేదు. బియ్యం అక్రమ రవాణా ఆగలేదని స్పష్టంగా కనబడుతోంది. ఎందుకంటే ఆదివారం కాకినాడ పోర్టులో దాదాపు 142 కంటైనర్లతో తరలిస్తున్న బియ్యాన్ని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. సమాచారం అందుకున్న కాకినాడ జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఇతర అధికారులు కంటైనర్లను పరిశీలించేందుకు కాకినాడ డీప్ వాటర్ పోర్ట్‌లోని కేఎస్పీఎల్ కంటైనర్ యార్డ్‌కి వెళ్లారు. ఆయా కంటైనర్లలోని బియ్యం శాంపిల్స్‌ను తీసుకుని, అవి రేషన్ బియ్యమా? లేక మామూలు బియ్యమా? తనిఖీ చేసేందుకు ల్యాబ్‌కు పంపించారు.రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకోవడం జనసేన ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అందుకు కారణం లేకపోలేదు. జనసేన అధినేత ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాకినాడ వచ్చినప్పుడల్లా అప్పటి స్థానిక ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిని ఉద్దేశించి బియ్యం అక్రమ రవాణా చేస్తున్నారని విమర్శలు చేసేవారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మొత్తం వ్యవహారాన్ని బయటపెడతామని హెచ్చరించేవారు. అనుకున్న విధంగానే అధికారంలోకి వచ్చిన తరువాత బియ్యం అక్రమ రవాణాను అడ్డుకోవడానికి సివిల్ సప్లై మంత్రిత్వ శాఖను కూడా జనసేనే తీసుకుంది.కాకినాడకు డిప్యూటీ సీఎం హోదాలో పవన్ కళ్యాణ్ రెండు మూడు పర్యటనలు చేశారు. బియ్యం అక్రమ రవాణాపై ఆరా తీశారు. ఒక సమావేశానికి ఏకంగా తన పార్టీకి చెందిన సివిల్ సప్లై మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కూడా వెంటబెట్టుకుని తీసుకొచ్చారు. బియ్యం అక్రమ రవాణా అరికట్టేందుకు అధికారులకు సూచనలు చేశారు. అయితే ఆ సూచనలు సూచనలుగానే మిగిలిపోయాయి. కాకినాడ పోర్టు నుంచి రేషన్ బియ్యం ఎగుమతి ఆగడం లేదు.నవంబర్ 27న కాకినాడ పోర్టులో స్టెల్లా షిప్‌లో 640 టన్నుల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. కాకినాడ జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్ పోర్టులోకి వెళ్లి పరిశీలించారు. ఆయన అధికారికంగానే 640 టన్నుల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ప్రకటించారు. ఈ విషయం తెలుసుకున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నవంబర్ 29న కాకినాడ వచ్చారు. ఆయనతో పాటు సివిల్ సప్లై మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కూడా తీసుకొచ్చారు. సౌత్ ఆఫ్రికాకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్న స్టెల్లా ఎల్ పనమా షిప్‌ను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు.దీంతో "సీజ్ ద షిప్" అంటూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో, సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రాచుర్యం పొందాయి. అంతేతప్ప ఆ షిప్ మాత్రం సీజ్ కాలేదు. ఆ షిప్‌ను సీజ్ చేయడానికి చాలా సాంకేతిక అంశాలు అడ్డంకిగా ఉన్నాయి. ఆ షిప్‌ను రాష్ట్ర అధికారులు సీజ్ చేయలేరు. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉండే యాంకరేజ్ పోర్టులో ఉన్న షిప్‌ను సీజ్ చేయడం జాతీయ, అంతర్జాతీయ అంశాలతో ముడిపడి ఉంది. సీజ్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. దీంతో "సీజ్ ద షిప్" కేవలం వ్యాఖ్యలానే మిగిలిపోయింది.పోనీ పవన్ కళ్యాణ్ పర్యటన తరువాత రేషన్ బియ్యం అక్రమ రవాణా ఏమైనా ఆగిపోయిందా? అంటే అదిలేదు. బియ్యం ఎగుమతి అవుతూనే ఉంది. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన బియ్యం కాకినాడ పోర్టు నుంచే ఎగుమతి అవుతాయి. పక్క రాష్ట్రం తెలంగాణ నుంచి వచ్చిన బియ్యం కూడా కాకినాడ పోర్టు నుంచే ఎగుమతి అవుతాయి. ప్రధానంగా ఆఫ్రికన్ దేశాలకు ఇక్కడ నుంచి బియ్యం వెళ్తాయి. కనుక బియ్యమైనా, రేషన్ బియ్యమైనా దేశం నలుమూల నుంచి కాకినాడ పోర్టుకు వస్తాయి.దేశంలో దాదాపు 98 శాతం బియ్యం ఎగుమతి కాకినాడ పోర్టు నుంచే ఎగుమతి అవుతాయి. ఎందుకంటే కాకినాడ పోర్టుకు వ్యవసాయి ఉత్పత్తులను ఎగుమతి చేసే ప్రత్యేకత ఉంది. ఈ నేపథ్యంలోనే దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వ్యాపారులు కాకినాడ పోర్టు నుంచే బియ్యం ఎగుమతి చేస్తారు. రాష్ట్రంలో ఒక రోజుకు దాదాపు 1,500 లారీల బియ్యం ఎగుమతి అవుతుంది. కాకినాడ పోర్టులో ఇటీవలి జరిగిన పరిణామాల నేపథ్యంలో గుంటూరు, ఇతర ప్రాంతాల నుంచి బియ్యం చెన్నై పోర్టుకు పంపిస్తున్నారు. అక్కడ నుంచి ఎగుమతి చేసేందుకు వ్యాపారులు సిద్ధపడుతున్నారు.మరోవైపు ఏపీలో రేషన్ బియ్యం స్మగ్లింగ్‌పై 'సిట్' ఏర్పాటు చేసింది. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై సమగ్ర విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. సీఐడీ ఐజీ వినీత్ బ్రిజ్‌లాల్‌ను సిట్ అధిపతిగా నియమించింది. ఈ బృందంలో సీఐడీ ఎస్పీ బి.ఉమా మహేశ్వర్‌తో పాటు మరో నలుగురు డీఎస్పీలు ఉంటారు. అక్రమ రవాణా చేస్తూ దొరికిన వాహనాలు సీజ్ చేస్తారు. వాహనం డ్రైవర్‌కి ఐదేళ్ల జైలు శిక్ష, రూ.10,000 జరిమానా విధిస్తారు. వ్యాపారం చేసే వారికి పదేళ్ల జైలు శిక్ష, రూ. 1,00,000 జరిమానా విధిస్తారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# జామ్ జెమియా కేసులో కమలం నేత

విశాఖపట్టణం, డిసెంబర్ 17,విశాఖలో వెలుగు చూసిన హనీ ట్రాఫ్ కేసు రాజకీయ రంగు పులుముకుంటోంది. కిలాడీ లేడీ జాయ్ జెమియాతో బీజేపీ యువ నేత చేసిన ఓ ఫోన్ సంభాషణ ప్రస్తుతం లీక్ అయింది. సోషల్ మీడియాలో ఈ వ్యవహారానికి చెందిన ఆడియోలు, ఫోటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.జాయ్ జెమిమా.. హానిట్రాప్ చేయడంలో ఎక్స్‌పర్ట్. ఇప్పుడిమే కేసులో తవ్విన కొద్ది కొత్త కోణాలు.. కొత్త ట్విస్ట్‌లు. లెటెస్ట్‌గా ఓ ఈ కేసులో బీజేపీ యువనేత పేరు ఇప్పుడు బయటికి వచ్చింది. ధనవంతులు, అధికారులు, ఎన్నారైలకు అందమైన ఫోటోలను పంపి వారిని ట్రాప్ చేసి డబ్బులు వసూలు చేయగా.. తాజాగా కొందరు రాజకీయ నేతలు ఆమెకు సహకరించినట్టు తెలుస్తోంది. కావాలంటే ఈ ఆడియో వినండి.జాయ్ జెమిమాతో అవినాష్ మాట్లాడుతున్న ఆడియో విన్నారుగా. అయితే ఇది నిజంగా అవినాష్ మాట్లాడాడా? లేదా? అనేది ఇంకా తెలియలేదు. కానీ ఇప్పుడీ ఆడియో వైరల్‌గా మారింది. ఏం కాదు.. ఏం జరిగినా చూసుకుందాం.. వాళ్లు కేసులు పెడితే.. మనమూ పెడదాం.. వాళ్లు సీపీని కలిస్తే.. మనమూ కలుద్దాం.. వాళ్లు కోర్టుకు వెళితే.. మనమూ వెళదాం.. ఇలా ఫుల్ సపోర్ట్ ఇస్తున్నారు ఆ యువనేత. ఇదే కాదు.. జాయ్ జెమియాకు సంబంధించిన మరో ఆడియో కూడా వైరల్‌గా మారింది.ఈ ఆడియోలో ఆమె ఒకరి కోసం బేరం మాట్లాడుతుంది. అమ్మాయిలు సెట్ చేస్తే మీకేంత? మాకేంత? అంటోంది. రెండుగంటలకు ఎంత? ఎప్పుడు పంపాలి? అంటూ చెబుతోంది.జాయ్ జెమిమా కేసులో ఇలా రోజుకో ట్విస్ట్ తెరపైకి వస్తోంది. దీన్ని బట్టి చూస్తే ఈమె వెనక పెద్ద నెట్ వర్క్ ఉన్నట్టు కనిపిస్తోంది. బడాబాబులకు తన ఫోటోలో, వీడియోలతో ఎర వేయడం.. వారిని ముగ్గులోకి దించి నిండా ముంచడం.. ప్రైవేట్‌గా ఉన్నప్పుడు వీడియోలు తీసి బెదిరించడం.. బ్లాక్ మెయిల్ చేయడం.. ఇవన్నీ కామన్ అని తెలుస్తోంది.

# జనసేనలోకి మంచు మనోజ్....



కర్నూలు, డిసెంబర్ 17, మంచు మోహన్ బాబు ఫ్యామిలీలో మొదలైన వివాదం ఇప్పుడు మరో టర్న్ తీసుకోనుంది. తన ఫ్యామిలీకి లైఫ్ థ్రెట్ ఉందని ఆరోపిస్తూ వస్తున్న మంచు మనోజ్ రాజకీయాల్లోకి వస్తున్నట్టు తెలుస్తోంది. భార్య మౌనికతో కలిసి ఇవాళ కీలక ప్రకటన చేయనున్నారని టాక్ నడుస్తోంది. ఇవాళ శోభా నాగిరెడ్డి జయంతి వేడుకల సందర్భంగా ఈ ప్రకటన వస్తుందని అంటున్నారు. మంచు మోహన్ బాబు ఫ్యామిలీ 2019 ఎన్నికల్లో వైసీపీలో చేరారు. తర్వాత ఆ పార్టీ విజయం కోసం ప్రచారం కూడా చేశారు. తర్వాత కొన్ని రోజులకే ఆ పార్టీ నుంచి దూరంగా జరిగారు. 2024 ఎన్నికల్లో తటస్థంగా ఉండిపోయారు. ఆ ఫ్యామిలీలో విభేదాలు రావడంతో తలో చోట ఉంటున్నారు. మొన్న ఈ వివాదాలు తారాస్థాయికి చేరాయి. దీంతో వివాదం కేసులు, కోర్టులు, మీడియాకు చేరింది. వివాదం కొలిక్కి వచ్చిందని అనుకుంటున్న టైంలో ఆదివారంలో మంచు మనోజ్ మరో బాంబు పేల్చారు. తన ఇంటికి వచ్చిన మంచు విష్ణు తన ఫ్యామిలీకి హాని తలపెట్టేందుకు యత్నించారని ఆరోపించారు. తన ఇంటికి విద్యుత్ సరఫరా చేసే జనరేటర్‌లో పంచదార వేశారని చెప్పారు. ప్రస్తుతానికి ఎలాంటి హాని జరగకపోయినా కుటుంబానికి ప్రాణ హాని మాత్రం ఉందని ఆరోపించారు. సోమవారం పోలీసులకు దీనిపై ఫిర్యాదు చేస్తానని చెప్పిన మనోజ్ నంద్యాలలో భారీ ర్యాలీ నిర్వహించారు.. శోభా నాగిరెడ్డి జయంతి వేడుకల్లో పాల్గొని తన రాజకీయ అరంగేట్రం విషయాన్ని ప్రకటించే అవకాశం ఉన్నట్టు చెప్పుకుంటున్నారు. ఇప్పటికే మౌనిక తరఫు బంధువులు రాజకీయాల్లో ఉన్నారు. ఆమె అక్క అఖిల ప్రియ టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్నారు. గతంలో మంత్రిగా కూడా చేశారు. వాళ?ల పేరెంట్స్ కూడా టీడీపీ, వైసీపీ, ప్రజారాజ్యం పార్టీల్లో పని చేశారు. 2014 ఎన్నికల టైంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో శోభా నాగిరెడ్డి మృతి చెందారు. ఆమె వారసురాలిగా అఖిల ప్రియ రాజకీయాల్లోకి వచ్చారు. 12 మార్చి 2017న భూమా నాగిరెడ్డి గుండెపోటుతో మృతి చెందారు. అప్పటి నుంచి ఆయన అన్న కుమారుడు బ్రహ్మానంద రెడ్డి ఎమ్మెల్యేగా పనిచేశారు. ఆయన కుమారుడు జగత్ విఖ్యాత్ రెడ్డి ఇప్పుడిప్పుడే ప్రజల్లో తిరుగుతున్నారు. వారి స్ఫూర్తితోనే మంచు మనోజ్, మౌనిక దంపతులు కూడా రాజకీయాల్లోకి వస్తున్నారని తెలుస్తోంది. హైదరాబాద్ నుంచి భారీ కాన్వాయ్‌తో నంద్యాల వెళ్లిన మంచు మనోజ్, మౌనిక దంపతులు రాజకీయాల్లోకి ప్రవేశించే విషయాన్ని ప్రకటించారు. అక్క, తమ్ముడు, మామయ్య టీడీపీలో వీళ్లు మాత్రం జనసేనలోకి వెళ్లబోతున్నారని తెలుస్తోంది. ఇప్పటికే టీడీపీలో ఉన్న ఈ కుటుంబంలో విభేదాలు చాలానే ఉన్నాయి. అందుకే ఎలాంటి ఇబ్బంది లేకుండా జనసేనను ఎంచుకున్నట్టు చెబుతున్నారు.

# నల్ల దుస్తులతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన

హైదరాబాద్ లగచర్ల రైతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా అసెంబ్లీలో భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు వినూత్న నిరసన దిగారు. చేతులకు బేడీలు వేసుకొని నిరసన తెలిపారు. నల్ల చొక్కాలు ధరించి నినాదాలు చేస్తూ వచ్చారు. ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం లాటి రాజ్యం లూటీ రాజ్యం... రైతులకు బేడీల సిగ్గు సిగ్గు అంటూ నినాదాలు చేసారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ఖానాపూర్ బైక్ అదుపుతప్పి కింద పడి వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని ఎల్లాపూర్ గ్రామంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దిలావర్పూర్ గ్రామానికి చెందిన రవీందర్ గౌడ్ నడుపుతున్న బైక్ అదుపు తప్పి కింద పడడంతో ఎడమ కాలుకు తీవ్రంగా గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి చేరుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది శేఖర్, ఆఫీజ్ చికిత్స అందించి జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించారు.

# కోట్లు కురిపిస్తున్న కనిపించని కరెన్సీ

బిట్‌కాయిన్ రికార్డ్ ధరకు చేరింది. ప్రపంచవ్యాప్తంగా ఇటీవల కాలంలో పెట్టుబడిదారులు ఆలోచన మారింది. ముఖ్యంగా పెరిగిన ఆర్థిక అక్షరాస్యత నేపథ్యంలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడినిచ్చే పథకాలపై ఆసక్తి చూపుతున్నారు. అలాగే తక్కువ సమయంలోనే అధిక లాభాలను పొందాలని కోరుకుంటున్నారు. పెట్టుబడి రిస్క్ అయినా పర్లేదు కానీ అధిక రాబడి కోరుకునే వారు ఎక్కువగా ఉన్నారు. ఇటీవల కాలంలో బిట్ కాయిన్‌లో పెట్టుబడి వారికి అధిక రాబడి వచ్చింది.డోనల్డ్ ట్రంప్ ఎన్నికల్లో విజయం సాధించినప్పటి నుంచి ఈ క్రిప్టోకరెన్సీ ధర 50 శాతానికి పైగా పెరిగి గరిష్ఠ స్థాయిని తాకింది. క్రిప్టో కరెన్సీకి అమెరికాను రాజధానిగా చేస్తానని ట్రంప్ గతంలో ప్రకటించిన నేపథ్యంలో ఇంకా ఇది జోరందుకుంది. ఇక కొవిడ్ పరిణామాల ప్రారంభంలో 5 వేల డాలర్లుగా ఉన్న బిట్ కాయిన్ .. 2021 నవంబర్ నెలలో 69 వేల డాలర్ల స్థాయికి పెరిగింది. మళ్లీ భారీగా పడిపోయింది కూడా. ఇప్పుడు ట్రంప్ గెలవడంతో రికార్డు స్థాయికి చేరింది. 2009లో పరిచయమైన బిట్‌కాయిన్ ధర అప్పుడు జీరోగా ఉంది. 2011 ఫిబ్రవరిలో ఒక డాలరుకు చేరింది. ఇప్పుడు ప్రపంచంలోనే మోస్ట్ పాపులర్ క్రిప్టో కరెన్సీగా అవతరించింది. లక్ష డాలర్లకు సమీపంలోకి వచ్చింది. నవంబర్ 26న ఈ బిట్ కాయిన్ రేటు 93 వేల డాలర్లుగా ఉంది. ఈ లెక్కన ఉదాహరణకు 2011లో రూ. 100 ఇన్వెస్ట్ చేసినట్లయితే 2.22 బిట్‌కాయిన్స్ వచ్చేవి. అప్పట్లో ఒక డాలర్ ధర రూ. 45.50 గా ఉండేది. ఈ లెక్కన ఇప్పుడు ధర బిట్ కాయిన్ ధర రూ. 82 లక్షలపైనే ఉండగా.. 2.22 బిట్‌కాయిన్స్‌పై ఇది రూ. 1.65 కోట్లుగా ఉంది. అంటే 2011లో రూ. 100 పెట్టుబడిని రూ .1.65 కోట్లు చేసిందన్నమాట. ఇంకాస్త పెట్టుబడి అప్పట్లో ఎక్కువ పెడితే ఇంకా ఎక్కువ రిటర్న్స్ వచ్చేవని చెప్పొచ్చు.ఇది కేవలం ఎంత పెట్టుబడికి ఎంత రిటర్న్స్ వచ్చాయని తెలిపేందుకు ఉద్దేశించింది మాత్రమే. దీంట్లో పెట్టుబడులు పెట్టాలని మేం చెబుతున్నట్లు కాదు. దీని కోసం ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవాలి. భారత్‌లో క్రిప్టో కరెన్సీకి చట్టబద్ధత లేదు. ఇందులో వచ్చే లాభాలపై పన్ను కూడా భారీగానే ఉంటుంది. ఆర్బీఐ కూడా కొంతకాలంగా క్రిప్టో కరెన్సీపై కఠిన వైఖరి ప్రదర్శిస్తోంది.ఆసియా ట్రేడ్‌లో ఒక దశలో 1,06,000 డాలర్లకు(రూ. 90 లక్షలు) చేరిన బిట్‌కాయిన్ ధర తర్వాత 1,05,000 డాలర్లకు(సుమారు రూ. 89.10 లక్షలు) తగ్గింది.బిట్‌కాయిన్ ప్రపంచంలోని క్రిప్టోలన్నిటిలోనూ అత్యంత ఎక్కువ విలువ కలిగిన కరెన్సీ.క్రిప్టోకరెన్సీల విషయంలో బైడెన్ కంటే ట్రంప్ మరింత అనుకూలంగా వ్యవహరిస్తారని భావిస్తున్నారు.నవంబర్ 5, 2024న బిట్‌కాయిన్ ధర 67,800 డాలర్లు అంటే సుమారు రూ. 58 లక్షలు ఉంటే డిసెంబర్ 5 నాటికి బిట్‌కాయిన్ ధర 1,02,639 డాలర్లకు సుమారు రూ. 88 లక్షలకు చేరుకుంది. బిట్ కాయిన్ ధర మునుపెన్నడూ లేని విధంగా కేవలం ఒక నెలలో 51 శాతం జంప్ చేయడం ఆశ్చర్యపరిచిందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

అమెరికాలో రాజకీయ, ఆర్థిక పరిణామాల నేపథ్యంలో బిట్ కాయిన్ ధర భారీగా పెరిగిందని పేర్కొంటున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ఇటీవలి విజయం సాధించడంతో బిట్ కాయిన్స్‌లో పెట్టుబడికి ఇన్వెస్టర్లు ఎగబడ్డారు. ఎన్నికల సమయంలో ట్రంప్ ప్రో క్రిప్టోగా విస్తృతం ప్రచారం చేయడంతో ట్రంప్ విజయంతో క్రిప్టోకరెన్సీ మార్కెట్‌లో కొత్త విశ్వాసాన్ని రేకెత్తించిందని వివరిస్తున్నారుఓ పెట్టుబడిదారుడు నవంబర్ 5న బిట్‌కాయిన్‌లో రూ. 1 లక్ష ఇన్వెస్ట్ చేసి ఉంటే ప్రస్తుత పెరుగుదలతో రూ.1,51,712 చేరుకుంది. అంటే ఒక నెలలో లాభం రూ. 51,712గా ఉంది. అంటే నెలలోనే 51.7 శాతం రాబడి వచ్చింది. అలాగే రూ. 10 లక్షల పెట్టుబడిపై రూ. 5,17,120, రూ.50 లక్షల పెట్టుబడిపై లాభం రూ.25,85,600. బిట్ కాయిన్ పెరుగుదల అనేది ట్రంప్ ఎన్నికల విజయంతో ఆధారపడిం ఉందని నిపుణులు చెబుతున్నారు. ట్రంప్ ఎన్నికతో బిట్ కాయిన్ అధిక లాభాలను అందించింది. క్రిప్టోకరెన్సీల కోసం అనుకూలమైన రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్‌ను ట్రంప్ గతంలో సూచించాడు. అందువల్ల అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఆయన విజయం క్రిప్టోకరెన్సీ మార్కెట్‌ను పెంచింది.డిజిటల్ ఆస్తులలో సంస్థాగత పెట్టుబడిని ప్రోత్సహిస్తూ ట్రంప్ పరిపాలన వ్యాపార స్నేహపూర్వకంగా ఉంటుందని భావిస్తున్నారు. క్రిప్టో అనుకూల ప్రభుత్వం కఠినమైన నిబంధనలకు సంబంధించిన ఆందోళనలను తగ్గించి, మార్కెట్ సెంటిమెంట్‌ను పెంచుతుంది. క్రిప్టోకరెన్సీలకు ప్రపంచవ్యాప్త ఆమోదం పెరుగుతుండటంతో భారతీయ పెట్టుబడిదారులు బిట్‌కాయిన్‌ను ఎక్కువగా అన్వేషిస్తున్నారు. వాజిర్ ఎక్స్, కాయిన్ స్విచ్ వంటి ప్లాట్‌ఫారమ్‌లు తాజా ర్యాలీ మధ్య అధిక ట్రేడింగ్ వాల్యూమ్‌లను నివేదించాయి. అయితే భారతదేశంలో నియంత్రణ అనిశ్చితి ఆందోళనకరంగానే ఉందని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు.దేశంలోని వ్యూహాత్మక చమురు నిల్వల తరహాలోనే డిజిటల్ కరెన్సీ జాతీయ నిల్వలను సృష్టించడాన్ని పరిశీలిస్తున్నట్లుగా గురువారం ట్రంప్ పునరుద్ఘాటించారు.ఆ ప్రకటన తరువాత బిట్‌కాయిన్ ధర పరుగులు తీసింది.'అమెరికా ఎన్నికల నాటి నుంచి బిట్‌కాయిన్ ర్యాలీ ఊపందుకుంది' అని బీబీసీతో ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్ ఎక్స్‌ఎమ్. కామ్‌కు చెందిన పీటర్ మెక్‌గుయిర్ చెప్పారు.'ఈ ఏడాది చివరికల్లా బిట్‌కాయిన్ 1,20,000 డాలర్లు (రూ. కోటి), వచ్చే ఏడాది మధ్యలో 1,50,000 డాలర్లు (సుమారు రూ. 1.27 కోట్లు) దాటుతుందని చాలామంది ఇన్వెస్టర్లు భావిస్తున్నారు" అని ఆయన తెలిపారు.అమెరికా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్రిప్టోకరెన్సీ సలహాదారుగా సిలికాన్ వ్యాలీ ఎంటర్‌ప్రెన్యూర్ డేవిడ్ సాక్స్ పేరును ఈ నెల మొదట్లో ట్రంప్ ప్రకటించారు.డేవిడ్ సాక్స్ గతంలో పేపాల్ (ఖజీఎఖజీశ్రీ) సంస్థ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారు. ట్రంప్ అడ్వైజర్ ఎలాన్ మస్క్‌కు ఆయన సన్నిహితుడు.

# అమెరికాలో టిక్ టాక్ బ్యాన్...




న్యూయార్క్, డిసెంబర్ 17, అమెరికాలో టిక్‌టాక్ కష్టాలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. ఇది ఇప్పటికే నిషేధితం అయ్యే ముప్పును ఎదుర్కొంటోంది. ఇప్పుడు అమెరికన్ చట్టసభ సభ్యులు ఈ యాప్‌ను వారి సంబంధిత యాప్ స్టోర్ల నుండి తీసివేయవలసిందిగా యాపిల్, గూగుల్‌లను ఆదేశించారు. అంటే గూగుల్ ప్లేస్టోర్ నుంచి, యాపిల్ యాప్ స్టోర్ నుంచి ఈ యాప్‌ను తీసేయాలన్న మాట. ఇందుకోసం రెండు కంపెనీలకు జనవరి 19వ తేదీ వరకు సమయం ఇచ్చారు. ఇదే జరిగితే అమెరికాలోని ప్రజలు ఇకపై అఫీషియల్ సోర్స్‌ల నుంచి టిక్‌టాక నుంచి డౌన్‌లోడ్ చేయలేరు. అయితే ఈ నిర్ణయం ప్రస్తుత వినియోగదారులపై పెద్దగా ప్రభావం చూపదు.చైనా కంపెనీ బైట్‌డాన్స్ యాజమాన్యంలో టిక్‌టాక్ ఉంది. ఇప్పుడు బైట్‌డ్యాన్స్ అమెరికాలో తన కార్యకలాపాలను కొనసాగించాలనుకుంటే టిక్‌టాక్‌ను విక్రయించాల్సి ఉంటుంది. జనవరి 19వ తేదీలోగా టిక్‌టాక్‌ను వేరే దేశానికి చెందిన కంపెనీకి విక్రయించకపోతే దాన్ని నిషేధించే ప్రమాదం ఉంది. టిక్‌టాక్‌ని పౌరుల భద్రతకు ముప్పుగా అమెరికా పరిగణిస్తోంది. బైట్‌డ్యాన్స్ తన యాప్ ద్వారా ప్రజల వ్యక్తిగత డేటాను దొంగిలించి చైనా ప్రభుత్వానికి ఇచ్చిందని ఆరోపించింది.యూఎస్ పార్లమెంట్ కమిటీలోని ఇద్దరు సభ్యులు జాన్ ముల్నర్, భారతీయ అమెరికన్ రాజా కృష్ణమూర్తి యాపిల్ సీఈవో టిమ్ కుక్, గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్‌లకు లేఖ రాశారు. ఇందులో బైట్‌డ్యాన్స్‌కు కావాల్సిన చర్యలు తీసుకునేందుకు తగిన సమయం ఇచ్చామని తెలిపారు. ఇప్పుడు అది చట్టాన్ని అనుసరించకపోతే అమెరికాలో అలాంటి యాప్‌లను యాక్సెస్ చేయడానికి, నిర్వహించడానికి, అప్‌డేట్ చేసే హక్కు దానికి ఉండదు. అందువల్ల చట్టాన్ని గౌరవిస్తూ గూగుల్, యాపిల్ అవసరమైన చర్యలు తీసుకోవాలి.అమెరికా కోర్టు ఆదేశాల తర్వాత అమెరికా చట్టసభ సభ్యులు రాసిన ఈ లేఖ వెలుగులోకి వచ్చింది. ఈ నిర్ణయాన్ని బైట్‌డ్యాన్స్ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ఇక్కడి నుంచి ఉపశమనం పొందవచ్చని బైట్‌డ్యాన్స్ భావిస్తోంది. ఇక్కడి నుంచి కంపెనీకి ఉపశమనం లభించకపోతే అమెరికాలో వ్యాపారం చేయడం కష్టంగా మారుతుంది. అయితే ఇప్పటికే ఉన్న వినియోగదారులు యాప్‌ని ఉపయోగించడం కొనసాగించగలరు. కానీ వారికి ఎలాంటి అప్‌డేట్‌లు లేదా సపోర్ట్ లభించదు.

# కూల్చివేత జాబితాలో గులాబీ కార్యాలయం...

హైదరాబాద్, డిసెంబర్ 17, బీఆర్ఎస్ పార్టీలో ఏం జరుగుతోంది? కీలక నేతలు ఎందుకు టెన్షన్ పడుతున్నారు? పార్టీ పగ్గాలపై వారసుల మధ్య అంతర్గత కలహాలు మొదలయ్యాయా? హైదరాబాద్ ఫ్లై ఓవర్ల నిర్మాణం నేపథ్యంలో చాలామంది నేతల ఇళ్లు పోతున్నాయా? జీహెచ్ఎంసీ అధికారులు చేపట్టిన సర్వేలో బీఆర్ఎస్ ప్రధాన ఆఫీసు ఉందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.హైదరాబాద్ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సిటీలో ట్రాఫిక్ నియంత్రించాలంటే ఫ్లైఓవర్ల నిర్మాణం ఒక్కటే సాధ్యమని భావించింది. అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు వేస్తోంది. ఫ్లైఓవర్లు ఎక్కడ నిర్మించాలనే దానిపై సర్వే మొదలుపెట్టేసింది జీహెచ్ఎంసీ. దానికి తగ్గట్టుగా మార్కింగ్ చేస్తూ పోతోంది.ఫ్లైఓవర్లకు సంబంధించి భూసేకరణకు నేపథ్యంలో దాదాపు 350 వరకు ఆస్తులు ప్రభావితమయ్యే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే దాదాపు 90 నివాసాలకు మార్కింగ్ చేశారు అధికారులు. అందులో సినీ, రాజకీయ నేతల నివాసాలున్నాయి.అలా మార్కింగ్ చేసిన వాటిలో తొలుత టీడీపీ ఎమ్మెల్యే, నటుడు బాలకృష్ణ ఇల్లు, కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి, అల్లు అర్జున్ మామ ఇలా కొందరి నేతల ఇళ్లు ఉన్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్‌కు చెందిన అరడజను నేతల ఇళ్లు ఉన్నట్లు తెలుస్తోంది.జీహెచ్ఎంసీ సర్వే ప్రకారం అధికారులు ఆయా ప్రాంతాల్లో మార్కింగ్ చేస్తున్నారట. ఇళ్లు తొలగింపు జాబితాలో కొందరు కాంగ్రెస్ నేతలతోపాటు అరడజను మంది బీఆర్ఎస్‌కు చెందిన నేతలున్నారట. మాగ్జిమమ్ ఇళ్లు పోకుండా పార్కింగ్ ప్రాంతం తీసుకోవాలని ఆలోచన చేస్తున్నారట అధికారులు. అప్పటికీ కుదరని భావిస్తున్న నేపథ్యంలో ఆయా నేతలతో మంతనాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది.అధికారులు చేపట్టిన అంతర్గత సర్వేలో బీఆర్ఎస్ పార్టీ ఆఫీసు (తెలంగాణ భవన్) సగం పోయే అవకాశముందని కొందరి అధికారులు చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా ఆ ప్రాంతం డౌన్ ఉండడం ఒకటైతే, కొద్దిపాటి వర్షం పడితే నీరంతా అక్కడే ఉండిపోతుందని అంటున్నారు. దానికి ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలంటే అక్కడ మరో బ్రిడ్జి నిర్మాణం చేస్తే బాగుంటుందని అంటున్నారు.మూసీ పునరుజ్జీవన విషయంలో ఎలాగైతే ప్రజలను రెచ్చగొట్టారో అలాగే చేయాలన్నది కారు పార్టీ నేతల ఆలోచన చెబుతున్నారు. ఈ విషయం తెలిసి కొందరు కారు పార్టీ నేతలు సైలెంట్ అయ్యారు. మొత్తానికి కూల్చివేతల వ్యవహారం రాజకీయంగా దుమారం రేగడం ఖాయమనే చిన్నపాటి చర్చ పొలిటికల్ సర్కిల్స్‌లో బలంగా సాగుతోంది.

# పొత్తులు దిశగా వైసీపీ అడుగులు

విజయవాడ, డిసెంబర్ 17, వచ్చే ఎన్నికల్లో వైసిపి పొత్తులు పెట్టుకోవాల్సిన అనివార్య పరిస్థితి. గతం మాదిరిగా ఒంటరి ప్రయాణం అంటే కుదిరే పని కాదు. అధికార పక్షం మూడు పార్టీలతో పటిష్టంగా ఉంది. వారి మధ్య ఇప్పట్లో విభేదాలు వచ్చే అవకాశం కూడా కనిపించడం లేదు. వచ్చే ఎన్నికల్లో ఆ మూడు పార్టీలు కచ్చితంగా కలిసి వెళ్తాయి. వైసిపి ఒంటరి ప్రయాణం చేస్తే.. గతం మాదిరిగా కాంగ్రెస్, వామపక్షాలు కలుస్తాయి. అయితే ఓట్లు వాటికి రాకున్నా.. జగన్ ను ఎంత నష్టం చేయాలో అంతలా చేస్తాయి. ఆపై అధికారపక్షం దూకుడుగా ఉంటుంది. కేంద్రం సహకారం సంపూర్ణంగా ఉంటుంది. అందుకే ఏదో ఒక పార్టీ దన్ను వైసిపికి అవసరం. అందుకు పొత్తులు కూడా కీలకం. మాటకు మాట తోడవుతుంది. అధికార పక్షానికి నిలదీసే గొంతు బలపడుతుంది. అందుకే జగన్ పొత్తులపై సీరియస్ గా ఆలోచిస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ తో పాటు వామపక్షాలతో కలిసి వెళ్తే ఓటు శాతం పెంచుకోవచ్చని భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై కొద్ది రోజుల్లో క్లారిటీ వస్తుంది. తాజాగా వచ్చే ఎన్నికల్లో పొత్తులపై కీలక వ్యాఖ్యలు చేశారు వైసీపీ నేత విజయసాయిరెడ్డి. పార్టీలో పొత్తుల గురించి అధినేత జగన్ నిర్ణయం తీసుకుంటారని తాజాగా వ్యాఖ్యానించారు సాయి రెడ్డి. దీంతో పొత్తుల ఆలోచనతో వైసిపి ఉన్నట్లు అర్థమవుతోంది.ఇప్పటివరకు సెంటిమెంటుతో పాటు ప్రత్యేక రాజకీయ పరిస్థితులు వైసీపీకి కలిసి వచ్చాయి.ఒక విధంగా చెప్పాలంటే అది జైత్రయాత్రే. 2011లో ఆవిర్భవించింది వైసిపి. అప్పట్లో వైయస్సార్ మరణం విపరీతమైన సానుభూతి ఇచ్చింది. 2012లో జరిగిన 30 ఎన్నికల్లో అయితే జగన్ జైలుకు వెళ్లిన సానుభూతి బలంగా వర్కౌట్ అయ్యింది. 2014 ఎన్నికల్లో ఒక ఊపు వచ్చింది. వైసిపి అధికారంలోకి రాబోతుందన్న చర్చ నడిచింది. 67 స్థానాలతో గౌరవప్రదమైన స్థానాలను సైతం పొందింది వైసిపి. 2019లో అయితే జగన్ కు ఒకసారి ఛాన్స్ ఇద్దామని ప్రజలు స్ట్రాంగ్ గా ఫిక్స్ అయ్యారు. జగన్ ను సీఎం చేయాలని వైసీపీ శ్రేణులు సైతం కసితో పని చేశాయి. అయితే అదే ధోరణితో, అదే ధీమాతో ఒంటరి పోరాటం చేశారు జగన్ ఈ ఎన్నికల్లో. దారుణంగా దెబ్బతిన్నారు. కానీ ఈసారి పొత్తు లేకుండా ముందడుగు వేయడం ప్రమాదకరమే.దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల సరళి పరిశీలిస్తే పొత్తులే అధికం. పొత్తు లేకుండా ముందుకు సాగితే ఆ పార్టీలకు ప్రమాదకరమే. ముఖ్యంగా ప్రతిపక్షంలో ఉండే పార్టీలు తప్పనిసరిగా ఇతర పార్టీలను కలుపుకెల్లాలి. లేకుంటే మాత్రం ఓటు చీలి అధికారపక్షానికి భారీ లబ్ది చేకూరుతుంది. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏపీలో కాంగ్రెస్ తో పాటు వామపక్షాలు కనిపిస్తున్నాయి. వామపక్షాలు బలహీనపడినా.. ప్రజా సంఘాలు, ప్రజా పోరాటాల్లో కీలక భూమిక పోషిస్తున్నాయి. అలా వామపక్షాలను కలుపుకెళ్తే ప్రభుత్వ వ్యతిరేకతను పెంచవచ్చు. ఇక కాంగ్రెస్ ను కలుపుకొని వెళ్తే.. ఆ పార్టీకి ఉన్న ఓటు బ్యాంకు మొత్తం టర్న్ అయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే వైసీపీలో ఉన్నది కూడా కాంగ్రెస్ క్యాడర్ అన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. అయితే గతం మాదిరిగా సింహం సింగిల్ గా వస్తుంది. అన్న నినాదాన్ని విడిచిపెడితేనే వైసీపీకి భవిష్యత్తు. లేకుంటే ఒంటరి పోరాటం అంటే మూల్యం తప్పదని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. మరి జగన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# ఆల్ ఇన్ వన్ సొల్యూషన్స్ కు... సిపిగ్రామ్స్

ముంబై, డిసెంబర్ 17, ప్రతీ పనికి టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. ఇదే సమయంలో కొన్ని సమస్యలపై ఫిర్యాదు చేయాలంటే కూడా సాంకేతికాన్ని వినియోగిస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కొందరు పోలీస్ కంప్లయింట్ ఇవ్వాలన్నా నేరుగా స్టేషన్ కు వెళ్లకుండా ఆన్ లైన్ ద్వారా ఫిర్యాదు చేస్తున్నారు.జీవితం అంటేనే కష్ట సుఖాలమయం. కష్టాల్లో కొన్ని చెప్పుకునేవి..మరికొన్ని చెప్పుకోలేనివి ఉంటాయి. అయితే పర్సనల్ విషయాలను చెప్పుకోవడానికి, వాటిని పరిష్కరించడానికి మార్గాలు ఉండొచ్చు. కానీ కొన్ని అవసరాలు తీరాలంటే మరొకరితో సంబంధం ఉంటుంది. ఇలాంటి సమయంలో కొన్ని పరిస్థితులు వారికి అనుగుణంగా ఉండకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతూ ఉంటాయి. ముఖ్యంగా గ్యాస్, కరెంట్, పెట్రోల్ ఇతర విషయాల్లో కొన్ని సార్లు ఇబ్బందులు కలుగుతాయి. కానీ వీటి పరిస్కారానికి ఒక్కోసారి ఎవరూ సహకరించరు. ఇలాంటి సమయంలో సంబంధిత శాఖలకు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోరు. కానీ ఓ వెబ్ సైట్ కు కంప్లయింట్ చేయడం వల్ల సమస్య కచ్చితంగా పరిష్కారం అవుతుంది అని అంటున్నారు. కాలం మారుతున్న కొద్దీ టెక్నాలజీ పుంజుకుంటోంది. దీంతో ప్రతి పనిని సాంకేతికంగా చేస్తున్నారు. మొబైల్ అందుబాటులోకి వచ్చాక ఇంటర్నెట్ వాడకం పెరిగి ప్రతీ విషయం ఆన్ లైన్ ద్వారా తెలుసుకుంటున్నారు. ప్రతీ పనికి టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. ఇదే సమయంలో కొన్ని సమస్యలపై ఫిర్యాదు చేయాలంటే కూడా సాంకేతికాన్ని వినియోగిస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కొందరు పోలీస్ కంప్లయింట్ ఇవ్వాలన్నా నేరుగా స్టేషన్ కు వెళ్లకుండా ఆన్ లైన్ ద్వారా ఫిర్యాదు చేస్తున్నారు.అలాగే నిత్యావసరాల్లో కొన్ని సమస్యలు ఏర్పడినప్పుడు సంబంధిత వ్యక్తులకు ఫిర్యాదు చేయడం వల్ల పట్టించుకోవడం లేదు. కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరిగినా పరిష్కారం కానివి ఎన్నో ఉన్నాయి. అయితే వీటిని నేరుగా ప్రధానమంత్రికి కూడా ఫిర్యాదు చేయొచ్చనే విషయం చాలా మందికి తెలియదు. అయితే సమీపంలోని అధికారులే పట్టించుకోవడం లేదు? ప్రధాని ఎలా పట్టించుకుంటారనే సందేహం రావొచ్చు.. కానీ పీఎంవో కార్యాలయానికి వచ్చిన కొన్ని సమస్యలు కచ్చితంగా పరిష్కారించాలన్న రూల్ కూడా ఉంటుంది. దేశంలో మారుమూల ప్రాంతాల్లో ఉన్న వారు కూడా ఆన్ లైన్ ద్వారా ఈ వెబ్ సైట్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చు. అదెలాగంటే?ముందుగా గూగుల్ లోకి వెళ్లి.. సిపిగ్రామ్స్ అని టైప్ చేయాలి. ఇప్పుడు ముందుగా వచ్చిన వెబ్ సైట్ పై క్లిక్ చేయాలి. ఇప్పుడు బ్లూ కలర్ లో ఉన్న ఒక పేజీ వస్తుంది. ఇందులో గ్రీవెన్స్ సెల్ పై క్లిక్ చేయాలి. ఇందులో ఏ సమస్య గురించి అయితే బాధపడుతూ అది పరిష్కారం కావడం లేదో.. దాని గురించిన వివరాలు అందించాలి. సంబంధిత డాక్యుమెంట్ ను కూడా అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇది పీఎంవో కార్యాలయానికి వెళ్తుంది. దీనిపై కచ్చితగా పరిశీలన చేసి ఆ తరువాత సమస్య పరిస్కారం కోసం ఆలోచిస్తారు.ప్రస్తుతం అంతా టెక్నాలజీమయం కావడంతో ఈ వెబ్ సైట్ ను కొత్తగా అందుబాటులోకి తీసుకొచ్చారు. ముఖ్యగా కళాశాల, ప్రభుత్వ కార్యాలయాలు లేదా కొందరు వేధింపులకు గురిచేసే సమస్యలు ఉన్నా.. వెంటనే పరిష్కారం దిశగా కృషి చేస్తారు. ఈ కంప్లయింట్ చేతిలో ఉన్న మొబైల్ ద్వారా కూడా చేయొచ్చు. అయితే ఎలాంటి సమస్య ఉందో దాని గురించి కచ్చితంగా వివరాలు అందించాల్సి ఉంటుంది.

# నిరుపేదలను గుర్తించే పనిలో సర్కార్

హైదరాబాద్, డిసెంబర్ 17, తెలంగాణలో భూమిలేని నిరుపేదలకు 12 వేల ఆర్థిక సాయం ఇవ్వబోతున్నట్టు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించింది. రెండు విడతలుగా ఇచ్చే సాయం తొలి దఫా నిధులు ఆరు వేల రూపాయలను ఈ నెల 28న విడుదల చేయనున్నారు. కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 28ని నిధుల విడుదలకు ముహూర్తంగా ఎంచుకున్నారు. భూమి ఉన్న రైతులకు ఇప్పటికే ఏటా 12 వేల రూపాయాలను ప్రభుత్వం ఇస్తోంది. కాంగ్రెస్ వచ్చిన తర్వాత ఆ ప్రక్రియకు బ్రేక్ పడింది. దీన్ని సంక్రాంతి నుంచి ఇస్తామంటూ ప్రభుత్వం చెబుతోంది. అంత కంటే ముందు భూమి లేని రైతులకు సాయం చేయాలని భావిస్తోంది. అయితే అర్హుల ఎంపిక చేస్తారు. ఎన్ని కోట్లు ఖర్చు కానుందనే చర్చ మొదలైంది. అసెంబ్లీ సమావేశాల్లో ఈ పథకంపై ప్రభుత్వం క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది. ఈ ఏడాది మొదట్లోనే ఈ పథకంపై ప్రభుత్వం ప్రకటన చేసింది. ఇప్పుడు అమలు చేసేందుకు కసరత్తు చేస్తోంది. అర్హులను ఎలా ఎంపిక చేస్తారు. అర్హులు ఎవరు.. ఎంతమందికి ఈ నిధులు అందజేస్తారనే వివరాలు సభలో ప్రకటించే ఛాన్స్ ఉందని టాక్ నడుస్తోంది. తెలంగాణలో భూమి లేని పేదలను గుర్తించేందుకు ఎలాంటి సర్వే ఇప్పటి వరకు ప్రభుత్వం చేపట్టలేదు. పదేళ్లుగా చాలా రకాల సర్వేలు ప్రకటించినప్పటికీ ఈ భూమి లేని నిరుపేదల విషయంలో ఎలాంటి లెక్కలు లేవని తెలుస్తోంది. ఈ మధ్య ప్రభుత్వం చేపట్టిన సర్వేలు ఏవీ పూర్తిగా కొలిక్కి రాలేదు. వాటిని ఆధారంగా చేసుకునేందుకు కూడా వీలు లేదు. అందుకే రెవెన్యూ రికార్డులతోపాటు ఉపాధి హామీ పథకాన్ని ఆధారంగా చేసుకుంటుందా అనే అనుమానం ఉంది. ఉపాధి హామీ పథం ప్రకారం రాష్ట్రంలో 53 లక్షళ కుటుంబాల వారికి జాబ్ కార్డులు ఉన్నాయి. ఇందులో చిన్న, సన్నకారు రైతులు కూడా ఉంటారు. అందులో వారిని ఎలా వేరు చేస్తారనేది సస్పెన్స్‌గా మారింది. ఈ లెక్కలతోపాటు రెవెన్యూ రికార్డులు ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేసే అవకాశం ఉందని అంటున్నారు. ఈ లెక్కల ప్రకారం 40 లక్షల కుటుంబాలను భూమి లేని వారిగా ప్రభుత్వం గుర్తించిందని అంటున్నారు. ఈ లెక్కలు కాసేపు పక్కన పెడితే.. అసలు అర్హులను ఎలా గుర్తిస్తారు. భూమి లేని వారిని ఏ ప్రతిపాదికన ఎంపిక చేస్తారనే చర్చ కూడా ఉంది. ఎంతలా కుదించినప్పటికీ పాతిక నుంచి 30 లక్షల కుటుంబాలకు మాత్రం ఈ పథకాన్ని వర్తింపజేయాల్సి ఉంది. అంటే దాదాపు 15 నుంచి 18 వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయి. సంవత్సరానికి అంటే మూడు నుంచి 3వేల ఆరు వందల కోట్లు ఖర్చు పెట్టాలి. రుణమాఫీ, రైతు భరోసా మాదిరిగా కాకుండా ప్రతి నిరుపేదకు న్యాయం జరిగేలా ఈ పథకాన్ని అమలు చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అనవసరమైన కొర్రీలు పెట్టి ప్రజలను మోసం చేయొద్దని సూచిస్తున్నారు. లేకుంటే మరో ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరిస్తున్నారు.

## రామగుండం సీ పీ తో కేరళ స్కూల్ విద్యార్థుల ఇంటరక్షన్



ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ డిసెంబర్ 17 : మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ తో లక్షెట్టిపేట కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు కమిషనరేట్ లో ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ను పలు రకాల ప్రశ్నలు అడిగారు.ముఖ్యంగా లక్ష్యాన్ని ఎలా సాధించాలి? సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎలా రాణించాలి? ఇటీవల జరుగుతున్న సైబర్ నేరాలు, వాటి ప్రభావం, నివారణ మార్గాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రశ్నలకు కమీషనర్ ఓపికతో, విద్యార్థులకు అర్థమయ్యేలా జవాబులిచ్చారు. అంతేకాకుండా నేరాలు జరిగినప్పుడు పోలీసులు సేకరించే ఆధారాలు, సాక్ష్యాలు ఎలా ఉంటాయో ఉదాహరణలతో కమీషనర్ విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ తీసుకునే చర్యల గురించి కమీషనర్ చిన్నారులకు విపులంగా వివరించారు. తల్లిదండ్రులు పట్ల, పెద్దల పట్ల, సమాజం పట్ల ఎలా నడుచుకోవాలో విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంచుకుని బాగా చదువుకోవాలని, సమాజంలో ఉత్తమ పౌరులుగా రాణించాలని సూచించారు.ప్రతి విద్యార్థిని జీవితంలో మీ లక్ష్యం ఏమిటి? ఏమి కావాలనుకుంటున్నారు? అంటూ కమీషనర్ అడిగి విద్యార్థులలో భవిష్యత్ పట్ల ప్రేరణను నింపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సమానమేనని, ఎవరిని చులకనగా చూడలేమని, అందరూ బాధ్యతయుతంగా నడుచుకుంటేనే మంచి సమాజం సాధ్యమని కమీషనర్ విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీకళ ఎస్ నాయర్,కరెస్పాండంట్ అనీష్ సిద్ధార్థ,టీచర్స్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కేటీఆర్ అరెస్ట్ కు లైన్ క్లియర్



హైదరాబాద్, డిసెంబర్ 17,హైదరాబాద్ లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో నిబంధనల్ని తుంగలో తొగ్గి కోట్ల రూపాయల ఖర్చుతో ఫార్ములా ఈ-కార్ రేస్ నిర్వహించారనే ఆరోపణలున్నాయి. ఈ విషయంలో మాజీ ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులపై కేసు, విచారణకు గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ అనుమతి మంజూరు చేశారు. దాంతో.. ఈ కేసులో ఇప్పటికే అన్ని వివరాలు దగ్గర పెట్టుకుని కాచుకుని కూర్చున్న ఏసీబీ.. వెంటనే రంగంలోకి దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ -కార్ రేసింగ్ లో కీలక సూత్రధారిగా ఉన్న కేటీఆర్ మెడకు ఈ కేసు చుట్టుకునే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. దాంతో.. మరోమారు తెలంగాణలో రాజకీయ రగడ మొదలుకానుంది.రాష్ట్ర గవర్నర్ అనుమతితో ఇక అధికారులు దూకుడుగా నిర్ణయాలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ కార్ రేసులో ఏసీబీకి ఈ రాత్రికి నివేదిక చేరనుండగా.. ముందుగా ఎవరిని విచారణకు పిలుస్తారు అనే ఆసక్తి నెలకొంది. గత కొన్నాళ్లుగా బాంబు పేలుస్తామంటూ సంకేతాలు ఇస్తున్న మంత్రి పొంగులేటి ఈ కేసు విషయాన్ని మీడియాతో పంచుకున్నారు. గవర్నర్ నుంచి అనుమతి రావడంతో ఏసీబీ ఇక విచారణను ప్రారంభించనుంది. మొదట కేటీఆర్‌కు నోటీసు ఇచ్చి విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ రేసింగ్‌లో భారీ స్కాం జరిగినట్లు రేవంత్ సర్కార్ గుర్తించింది. నిబంధనలకు విరుద్ధంగా నిధుల చెల్లింపులు జరిగాయని విచారణలో బయటపడింది. రిజర్వ్ బ్యాంక్ అనుమతి లేకుండానే విదేశీ కంపెనీతో ఒప్పందం, చెల్లింపులు జరిగినట్లు తేలింది.ఆర్థిక శాఖ అనుమతి లేకుండానే గత ప్రభుత్వం చెల్లింపులు చేసిందని... నిబంధనలకు విరుద్ధంగా విదేశీ సంస్థలకు నిధులు మళ్లింపులు జరిగాయి. ఫార్ములా ఈ రేసింగ్‌లో అడ్డగోలుగా వ్యవహారం జరిగిందని రేవంత్ సర్కార్ గుర్తించింది. దీంతో ఫార్ములా ఈ రేసింగ్ వ్యవహారంపై దర్యాప్తు ఏసీబీకి ప్రభుత్వం ఫిర్యాదు చేసింది. 2023లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ రేసింగ్ నిర్వహించింది. అందుకోసం విదేశీ సంస్థతో ఒప్పందం కేసీఆర్ సర్కార్ కుదుర్చుకుంది. ట్యాంక్ బండ్ చుట్టూ మూడు కిలోమీటర్ల మేర ట్రాక్ నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా నిబంధనలు పాటించ లేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తించింది. ఆర్థిక శాఖ అనుమతులు లేకుండానే ఎమ్ఏయూడీ నుంచి రూ.55 కోట్లు విదేశీ సంస్థలకు చెల్లింపులు జరిగాయి.ఈ కార్ రేసింగ్ లో ఫిక్సింగ్ జరిగిందని ఆరోపించిన పొంగులేటి.. అందుకు ప్రతిఫలం ఎలక్షన్ సమయంలో ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. 18 రోజుల వ్యవధిలో విదేశీ మారకం చెల్లించారని ఆరోపించారు.రాష్ట్రంలో చట్టం తన పని తాను చేసుకునిపోతుందని.. బాంబు అనేది ఉంటేనే కదా పేలేది అంటూ వ్యాఖ్యానించారు. ఏ తప్పూ చేయని వారికి ఉలుకెందుకు అన్న మంత్రి.. అర్థరాత్రి దిల్లీ వెళ్లి ప్రదక్షిణలు చేయడం ఎందుకని ప్రశ్నించారు.ఈ కేసులో అధికారుల పాత్రపైనా రేవంత్ సర్కార్ సీరియస్ గా ఉంది. ముఖ్యంగా.. ఐఏఎస్ అరవింద్ ఈ వ్యవహారంలో కీలకంగా పనిచేసినట్లు ప్రభుత్వానికి నివేదిక అందింది. దీంతో.. ఈ కార్ కేసు ఆయన మెడకు చుట్టుకున్నట్లే అనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే.. అరవింద్ కుమార్ విచారణకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. ఇప్పుడు.. ఏసీబీ చర్యలు ఏ తీరుగా ఉండనున్నాయో తెలుసుకోవడమే తరువాయి.ఈ స్కాం విషయంలో కేటీఆర్ పై చర్యలు తీసుకోవడం ఖాయమే కానీ ఉన్న పళంగా ఆయనను అరెస్టు చేసే అవకాశాలు లేవని భావిస్తున్నారు. మొదట ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేస్తారని ప్రశ్నించిన తర్వాత సహకరించకపోతే అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు. కక్ష సాధింపు చర్యలు అనిపించుకోకుండా.. చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# అరెస్ట్ కోసం అన్నా, చెల్లి తహతహ...

హైదరాబాద్, డిసెంబర్ 17, రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు చిక్కులు తప్పేలా లేవు. ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించినందుకు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు కనిపిస్తున్నాయి. జీవో ప్రకారం తెలంగాణ తల్లిని అవమానించకూడదని తెలిసినా ఎందుకు ధిక్కరించారు? తనంతట తానుగా అరెస్టు కావాలనే ఉద్దేశంతోనే ఈ వ్యాఖ్యలు చేశారా? ఫార్ములా ఈ ? రేస్ విషయంలో కేటీఆర్ అరెస్ట్ తప్పదనే వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆయనతో కవిత పోటీ పడుతున్నారా? జీవోను ధిక్కరిస్తున్నానంటూ స్టేట్‌మెంట్ ఇచ్చి మరీ బహిరంగంగా ఎందుకు కామెంట్ చేశారు? ప్రజలను రెచ్చగొట్టే తీరులో ఎందుకు వ్యవహరించారు? ఇలాంటి అనేక సందేహాలు ఉన్నా ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించినందుకు ఆమెపై చర్యలు తప్పవనే వార్తలు వినిపిస్తున్నాయి. వేర్వేరు రూపాల్లో జగిత్యాలలో స్థానిక ప్రభుత్వ యంత్రాంగానికి ఫిర్యాదులు వస్తున్నందున దానికి అనుగుణంగా ఆమెపై చర్యలు తీసుకునే అవకాశాలు లేకపోలేదు.రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 9న జారీ చేసిన జీవో (నెం. 1946)లో “తెలంగాణ తల్లి చిత్రాన్ని, రూపాన్ని వక్రీకరించడం, వేరే విధంగా చూపించడం నిషేధం. తెలంగాణ తల్లి చిత్ర రూపురేఖలను బహిరంగ ప్రదేశాలలోగానీ, ఇతర ప్రదేశాలలోగానీ, ఆన్‌లైన్‌లోగానీ, సామాజిక మాధ్యమాలలోగానీ, మాటలు లేదా చేతలతో అగౌరవపర్చడం, ధ్వంసం చేయడం, కాల్చడం, అవహేళన చేడం, అవమానించడం లేదా కించపరచడం నేరంగా పరిగణించబడుతుంది” అని స్పష్టంగా పేర్కొన్నది.ఈ విషయాన్ని ఎమ్మెల్సీ కవిత పట్టించుకోలేదు. “ప్రభుత్వ జీవోలను ధిక్కరించి 22 అడుగుల ఉద్యమ తెలంగాణ తల్లి ప్రతిష్ఠాపనకు భూమి పూజ చేస్తున్నా. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన తెలంగాణ తల్లి రూపాన్ని అంగీకరించే ప్రసక్తే లేదు. ఉద్యమ తెలంగాణ తల్లిని గ్రామగ్రామానా ప్రతిష్ఠించుకుంటాం. గెజిట్ ఇచ్చినా, కేసులు పెట్టినా భయపడేది లేదు” అని జగిత్యాలలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో వ్యాఖ్యానించారు. తెలంగాణ తల్లి రూపాన్ని అవమానించేలా వ్యాఖ్యానిస్తే నేరమవుతుందని, ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిసినా ధిక్కరిస్తున్నా అంటూ కామెంట్ చేసి మరీ సవాల్ చేశారు.ఎమ్మెల్సీగా ఉన్న కవిత, ప్రభుత్వ ఉత్తర్వులను స్వయంగా ఉల్లంఘించడంతో పాటు ప్రజలను రెచ్చగొట్టేలా, వారిని ఉద్రేకపరిచేలా బహిరంగ ప్రదేశంలో వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారింది. జీవోకు వ్యతిరేకంగా మాట్లాడడం నేరమని తెలిసినా ఘాటు స్వరంతో వ్యాఖ్యానించడంతో స్వయంగా ఆమె అరెస్టును కోరుకుంటున్నారా? అనే మాటలూ స్థానికంగా పొలిటికల్ లీడర్ల నుంచి వినిపిస్తున్నాయి. ఫిర్యాదుల ఆధారంగా ఆమెపై ఎలాంటి చర్యలు ఉంటాయనే చర్చ మొదలైంది. ప్రభుత్వాన్నే సవాల్ చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును ఆమె ప్రస్తావించారు.జీవో ప్రకారం తెలంగాణ తల్లిని అవమానించకూడదని తెలిసినా ఉద్దేశపూర్వకంగా ధిక్కరణకు పాల్పడడాన్ని ప్రభుత్వం కూడా సీరియస్‌గానే తీసుకునే అవకాశమున్నది. ఇప్పుడు ఉపేక్షిస్తే ఇంకొందరు కూడా ఇదే తీరులో రెచ్చిపోతారని, శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని, ఇప్పుడు గట్టి చర్యలు తీసుకోవడం ద్వారా పునరావృతం కాకుండా చూసుకోవచ్చన్నది పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగం భావన. ఎమ్మెల్సీ కవిత వ్యవహార శైలిపై ఎలాంటి చర్యలుంటాయన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.తప్పు చేస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి పలుమార్లు హెచ్చరించారు. సినీ హీరో అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడంపై వివిధ పార్టీల నేతలు పోలీసుల తీరును తప్పుపట్టినా సీఎం రేవంత్ మాత్రం, చట్టం ముందు అందరూ సమానులే అంటూ ఢిల్లీ వేదికగా క్లారిటీ ఇచ్చారు. నిజానికి అల్లు అర్జున్‌కు పిల్లనిచ్చిన మామ మాకు బంధువు, మా పార్టీకి చెందినవారు అని సీఎం గుర్తుచేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని ఎవ్వరూ అతీతులు కారు, సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ప్రకారం అల్లు అర్జున్‌పై చర్యలు తీసుకున్నారు అంటూ సమర్థించుకున్నారు.ఈ ఘటన నేపథ్యంలో ఎమ్మెల్సీ కవితపైనా చట్టపరమైన చర్యలు తప్పవనే చర్చ మొదలైంది. తెలంగాణ తల్లిని అవమానించకూడదని తెలిసినా ధిక్కరిస్తున్నానంటూ గుర్తుచేసి మరీ ఉల్లంఘించిన కవిత పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా ఉండకపోవచ్చనేది ఆ చర్చల్లోని సారాంశం. బాధ్యత కలిగిన ప్రజాప్రతినిధిగా చట్టాల పట్ల విధేయతన, గౌరవాన్ని ప్రదర్శించడానికి బదులుగా ప్రజలను రెచ్చగొట్టేలా, ఉల్లంఘించవచ్చంటూ సందేశమిచ్చేలా కవిత వ్యవహరించడం హాట్ టాపిక్‌గా మారింది.

మరో వైపు ఫార్ములా ఈ ? రేస్ వ్యవహారంలో ఎమ్మెల్యే కేటీఆర్‌ను ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) విచారించడానికి గవర్నర్ అనుమతి మంజూరు చేయడంతో అరెస్ట్ తప్పదేమో అనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దమ్ముంటే అరెస్ట్ చేసుకోండి అంటూ ఆయన సైతం ప్రభుత్వానికి సవాల్ విసిరే తీరులో పలుమార్లు కామెంట్ చేశారు. ఈ సంగతిని ముందుగానే ఊహించిన ఎమ్మెల్సీ కవిత, అన్న కంటే ముందుగానే మరోసారి అరెస్ట్ కావాలని కోరుకుంటున్నారేమో అనే చర్చలకు ఆస్కారం ఇచ్చినట్లయింది. రానున్న రోజుల్లో వీరిద్దరి పట్ల ప్రభుత్వం ఎలా వ్యవహరిస్తుందనే ఉత్కంఠ మొదలైంది.

# కులగణనలో వివరాలు నమోదు చేసుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్ మంగళవారం ఉదయం లోటస్ పాండ్ లోని మంత్రి నివాసంలో జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి ఆధ్వర్యంలో, ఎన్యుమరేటర్లు, సిబ్బందితో కూడిన సర్వే బృందం మంత్రి నుంచి వివరాలను సేకరించారు.మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కుటుంబ వివరాలను ఎన్యుమరేటర్లు, అధికారులు నమోదు చేసారు. మంత్రి మాట్లటాతూ కులగణన చేయడం చారిత్రక నిర్ణయం. బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయడానికి ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ? సమగ్ర కులగణనకు సంబంధించిన వివరాలను సర్వే బృందాన్ని అడిగి తెలుసుకున్నారు.

# సంక్రాంతి తర్వాత రేషన్ కార్డులు

నల్గొండ, డిసెంబర్ 17, సంక్రాంతి తరువాత కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరీ ప్రక్రియను మొదలు పెట్టబోతునట్లు.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఉదయం శాసన మండలిలో ఈ మేరకు ప్రకటన చేశారు. దాదాపు 10 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేయబోతున్నట్టు వెల్లడించారు.ప్రభుత్వ అంచనా ప్రకారం.. కొత్తగా పది లక్షల కొత్త రేషన్ కార్డుల మంజూరు ఉండవచ్చని.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. తద్వారా 31 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. కొత్త రేషన్ కార్డుల మంజూరికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేను కుడా ఆధారం చేసుకుంటామన్నారు. కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరీతో.. ప్రభుత్వంపై అదనంగా రూ.956 కోట్ల భారం పడుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులను జారీ చెయ్యబోతున్నట్లు ఉత్తమ్ వెల్లడించారుప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులలో అదనపు పేర్ల నమోదుకు.. మీ సేవ కేంద్రం ద్వారా గడిచిన పదేళ్లుగా వచ్చిన 18 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ ఉపసంఘం నియమించారని చెప్పారు. తనను ఛైర్మన్‌గా, సహచర మంత్రులు దామోదరం రాజనరసింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు సభ్యులుగా ఉన్నారని వెల్లడించారు. ఈ ఉప సంఘం పలుమార్లు సమావేశమై.. సిఫారసులను కేబినెట్ ఆమోదం కోసం పంపించినట్లు తెలిపారుతెల్ల రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియలో సుప్రీంకోర్టుకు సక్సేనా కమిటీ సమర్పించిన సిఫారసులను పరిగణనలోకి తీసుకున్నట్లు ఉత్తమ్ చెప్పారు. అంతే గాకుండా రాష్ట్రంలోని శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యుల నుండి సేకరించిన సూచనలను కుడా మంత్రివర్గ ఉప సంఘం పరిగణనలోకి తీసుకున్నట్లు ఆయన చెప్పారు. వీటన్నింటినీ అధ్యయనం చేసిన ఉపసంఘం.. కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరికి అర్హతా ప్రమాణాలు నిర్ణయిస్తూ చేసిన సిఫారసులు.. కేబినెట్ ముందుంచినట్లు ఆయన వివరించారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న చౌక ధరల దుకాణాల డీలర్ల భర్తీ ప్రక్రియను చేబడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. కొత్తగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీలతో పాటు తాండాలలో కుడా చౌక ధరల దుకాణాల ఏర్పాటు చేస్తామన్నారు. చౌక ధరల దుకాణాల ద్వారా ఇప్పటి వరకు పంపిణీ చేస్తున్న దొడ్డు రకం బియ్యాన్ని ప్రజలెవ్వరు వినియోగించక పోవడంతో.. దారి మళ్లుతున్న వాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించిందన్నారు. అందుకే తెల్ల రేషన్ కార్డు దారులందరికి ఇకపై సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు స్పష్టం చేశారు.సన్న బియ్యం బయట మార్కెట్ లో కిలో నలభై రూపాయలకు పైగానే పడుతుంది. అంత సొమ్ము వెచ్చించి బయట మార్కెట్ లో కొనుగోలు చేయడం సామాన్యులకు అసాధ్యమనే చెప్పాలి. అందుకే ప్రభుత్వం ఇచ్చిన రేషన్ బియ్యంతోనే కొందరు కడుపు నింపుకుంటుండగా, మరికొందరు దోసె పిండి కోసం వినియోగించుకుంటున్నారు. ఇంకొందరు రేషన్ బియ్యాన్ని అక్కడిక్కడే విక్రయించి నగదు తీసుకుని బయటపడుతున్నారు. దీంతో రేషన్ బియ్యం వల్ల ప్రయోజనం లేదని, లబ్దిదారులు సంతృప్తి చెందడం లేదని భావించిన ప్రభుత్వం రేషన్ బియ్యం స్థానంలో సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించింది. బహుశ కొత్త రేషన్ కార్డులు ఫిబ్రవరి నాటికి మంజూరు చేసి ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు అందుతున్న సమాచారం బట్టి తెలుస్తుంది. తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం సుదీర్ఘకాలం నుంచి ఎదురు చూస్తున్నారు. రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులు ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలో 90 లక్షల తెలుపు రంగు రేషన్ కార్డులున్నాయి. వీటికి అదనంగా మరో పదిహేను లక్షల కార్డులను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంటే మొత్తంకోటి రేషన్ కార్డులు ఉంటాయన్న మాట. అయితే ఇందుకోసం కొన్ని అర్హతలను కూడా ప్రభుత్వం నిర్ణయించింది. రేషన్ కార్డుల ద్వారా కేవలం సన్నబియ్యం మాత్రమే కాకుండా సంక్షేమ పథకాలైన ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్తు వంటివి అందించాల్సి రావడంతో కొన్ని అర్హతలను నిర్ణయించారు. సంవత్సరానికి గ్రామీణ ప్రాంతాల్లో అయితే 1.50 లక్షల్లోపు, పట్టణాల్లో రెండు లక్షల రూపాయల లోపు ఆదాయం ఉన్నవారికే తెలుపు రంగు రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. మొత్తం మీద ఉగాది నుంచి కొత్త రేషన్ కార్డులతో పాటు సన్నబియ్యం పంపిణీ చేయడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది.తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ప్రాంతంలో.. 91 లక్షల 68 వేల 231 రేషన్ కార్డులు ఉండేవన్నారు. మొత్తం లబ్ధిదారుల సంఖ్య 3.38 కోట్లని ఆయన సభకు వివరించారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం ఇక్కడి నుండి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు తమ తమ ప్రాంతాలకు తిరిగి వెళ్లారని.. 2 లక్షల 46 వేల 324 రేషన్ కార్డులు రద్దు అయినట్లు ఉత్తమ్ వెల్లడించారు. తెలంగాణా ఏర్పడ్డాక 2.7 కోట్ల లబ్ధిదారులకు గాను మొత్తం 89 లక్షల 21 వేల 907 తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు.

# హైదరాబాద్ కు విదేశీ పక్షిలు...

హైదరాబాద్, డిసెంబర్ 17, తెలంగాణ రాజధాని భాగ్యనగరాన్ని లేక్ సిటి అంటారు. అడుగడుగునా చెరువులతో.. పుష్కలంగా నీళ్లతో కళకళలాడుతుంటుంది. ఇక్కడి వేలాది చెరువులు, కుంటల కారణంగానే.. ఓ వైపు నగర అవసరాలు, అనేక జీవ జాతుల మనుగడ సాధ్యమవుతోంది. కానీ.. విచ్చలవిడి చెరువుల విధ్వంసంతో పరిస్థితులు దారుణంగా మారిపోయాయి. ఈ తరుణంలో తెలంగాణ ముఖ్యమంత్రి మదిలో పురుడుపోసుకుని కార్యరూపం దాల్చిన హైడ్రా.. ప్రకృతికి ఓ వరంలా మారింది. ప్రకృతి పునరుజ్జీవానికి కీలక అడుగుగా మారగా.. వలస పక్షిల ఆనవాళ్లు తిరిగి హైదారాబాద్ చెరువుల్లో కనిపిస్తున్నాయి.

హైదరాబాద్ చెరువులు విదేశీ పక్షిలు సహజ ఆవాసాలుగా ఉంటుండేవి. కానీ.. ఏళ్లుగా వాటి రాక మన చెరువుల్లో బాగా తగ్గిపోయింది. చెరువుల కబ్జా, మురుగు కాలువలు చెరువుల్లో కలవడంతో అవి రావడం మానేశాయి. కానీ.. ఇటీవల కొన్ని విదేశీ పక్షులు మన చెరువుల్లో కనువిందు చేస్తున్నాయి. ఈ విషయాన్ని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియాలో పంచుకున్నారు.

దాంతో.. ఆయన ఆలోచనలకు, ప్రకృతికి చేసిన మంచి పనికి.. అనేక మంది పర్యావరణవేత్తలు, ప్రకృతి ప్రేమికులు అభినందనలు తెలుపుతున్నారు.

రాజకీయ ఒత్తిళ్లు, ప్రముఖుల అలకల్ని లెక్కచేయకుండా.. సీఎం అనుసరించిన, అనుసరిస్తున్న విధానాలు.. పది కాలాల పాటు తెలంగాణ నేల గుర్తు పెట్టుకుంటుదని, వాటి ఫలితాలు తరాల పాటు ఇక్కడి ప్రజలకు అందుతాయంటూ ప్రశంసిస్తున్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి దార్శనికతతో తెలంగాణ హరిత విప్లవానికి సరికొత్త నాంది పలికింది. సుస్థిర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ కోసం చేపడుతున్న కార్యక్రమాలు మంచి ఫలితాల్ని అందిస్తున్నాయి. పట్టణ ప్రణాళిక, పునరుత్పాదక ఇంధనం, కాలుష్య నియంత్రణ, పర్యావరణ పునరుద్ధరణలో విప్లవాత్మక విధానాలు అనుసరిస్తూ తెలంగాణకు పచ్చని హారాన్ని తొడిగేందుకు ప్రయత్నిస్తున్నారు. తద్వారా స్థిరమైన భవిష్యత్తును అందించే ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగానే విప్లవాత్మకంగా చేపట్టిన హైడ్రా ప్రాజెక్టు ద్వారా 75 సరస్సుల్లోని కబ్జాలపై ఉక్కుపాదం మోపి..వాటి పునరుద్ధరణకు వేగంగా చర్యలు చేపట్టారు. అదే బాటలో మరో 2,000 సరస్సుల్లో పునరుద్ధరణ పనులు సాగుతున్నాయి. ఈ కార్యక్రమాలన్నీ పూర్తయితే.. నిర్జీవమైన నీటి వనరులను మళ్లీ పునరుజ్జీవం వస్తుందని అంటున్నారు. హైదరాబాద్ లో చెరువులు, కుంటలు అభివృద్ధి సాధిస్తే.. జీవవైవిధ్యం మెరుగవడంతో పాటు భూగర్భ జలాలను తిరిగి నింపడంలో కీలకంగా పనిచేస్తోంది. వలస పక్షులను తిరిగి తెలంగాణకు రావడం ఇందులో భాగమే అంటున్నారు. పునరుద్ధరణ పొందిన సరస్సులకు ఫ్లెమింగోలు, ఎర్ర ముక్కు ఫ్లైక్యాచర్ వంటి జాతులు.. ఇక్కడి చెరువుల్లో దర్శనమిస్తున్నాయి. అలా?హైదరాబాద్‌లోని అమీన్‌పూర్ సరస్సులో అరుదైన ఎర్రటి ఫ్లైక్యాచర్‌లు కనిపించగా.. సీఎం రేవంత్ రెడ్డి ట్విట్టర్ ద్వారా హర్షం వ్యక్తం చేశారు. కోటి మంది జనాభాతో నిత్యం లక్షల మంది రోడ్లపై ప్రయాణిస్తుంటారు. అందుకే.. వీరి ప్రయాణాన్ని పర్యావరణ అనుకూలంగా మలిచేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభావవంతమైన చర్యలు చేపట్టారు. ఇప్పటి వరకు నగరంలోని కొన్ని ప్రాంతాలకే పరిమితమైన మెట్రోను మిగతా నగరమంతటికీ అనుసంధానించడం ద్వారా వేగవంతమైన, ప్రకృతి అనుకూల రవాణా వ్యవస్థను అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. అలాగే.. వేలాది ఆర్టీసీ డీజిల్ బస్సుల్ని క్రమంగా ఎలక్ట్రికల్ వాహనాలుగా మార్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పెరగనున్న అవసరాలను తీర్చేందుకు విద్యుత్ బస్సుల కొనుగోలుకు పచ్చజెండా ఊపింది. ఈ కారణంగా.. రోజూ లక్షల లీటర్ల ఇంధనం ఆదా అవ్వడంతో పాటు దాని నుంచి వచ్చే ఉద్గారాలకు చెక్ పెట్టినట్లు అవుతుందని పర్యావరణ వేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్‌ను మోడల్ గ్రీన్ సిటీగా మారేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. తెలంగాణలో గ్రీనరీ పెంచేందుకు, కాలుష్య కారకాల్ని తగ్గించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలకు వేగంగా పచ్చజెండా ఊపుతున్నారు. ఇప్పటికే.. కాలుష్య కారకాలు విడుదల చేస్తాయని భావిస్తున్న ఫార్మా సంస్థల్ని సిటీకి దూరంగా ఏర్పాటు చేయడంతో పాటు అత్యాధునిక సాంకేతికతలు వినియోగించి.. వాటి నుంచి వచ్చే ఎలాంటి కాలుష్యాలు గాలిలోకి విడుదల కాకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.

నగరంలోని గొలుసుకట్టు చెరువుల్ని పునరుద్ధరించడంతో పాటు వాటిలో కలిసే కాలుష్యాల్ని అరికట్టేందుకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే.. జీరో వేస్టేజ్ హౌసింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం ఆసక్తి చూపిస్తోంది. ఈ స్థిరమైన ప్రాజెక్టులు పునరుత్పాదక శక్తి, సమర్థవంతమైన వ్యర్థాల నిర్వహణ, నీటి సంరక్షణ సాంకేతికతలతో పని చేస్తాయని చెబుతున్నారు.తెలంగాణ ఎనర్జీ గ్రిడ్‌లో.. సోలార్ ప్లాంట్‌ల అనుసంధాన చేయడం ద్వారా కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అలాగే.. కాలుష్యానికి, మురుగుకు సంకేతంగా మారిన మూసిని ప్రక్షాళన చేయడమే కాక.. నది మొత్తాన్ని సుందరీకరించేందుకు నిర్ణయించడాన్ని రేవంత్ రెడ్డి దార్శనికతకు నిదర్శనంగా చెబుతున్నారు. పైగా.. మూసీ నదిలో బాపూ ఘాట్ ఏర్పాటు, గాంధీ యాత్రా స్థలా ఏర్పాటు ద్వారా పర్యావరణ. పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలనుకుంటోంది. దీని ద్వారా సుస్థిరతను, పర్యావరణ బాధ్యతతో సాంస్కృతిక వారసత్వాన్ని మిళితం చేయాలనే ఆలోచనను అభినందిస్తున్నారు. వాతావరణ సమస్యల పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చురుకైన విధానాలు తెలంగాణకు మాత్రమే వరం కాదు. దేశానికే ఆదర్శం అంటూ ప్రశంసిస్తున్నారు.. పర్యావరణ వేత్తలు.

# ఫిబ్రవరి 3 నుంచి ప్రాక్టికల్ పరీక్షలు
# మార్చి 5 నుంచి ఇంటర్ ఎగ్జామ్స్

హైదరాబాద్, డిసెంబర్ 17, తెలంగాణలో ఇంటర్ వార్షిక పరీక్షల షెడ్యూలును ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసింది. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం మార్చి 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఇక ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు నిర్వహించనున్నారు. విద్యార్థులకు ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్షను జనవరి 29న నిర్వహించనున్నారు. ఇక జనవరి 30న పర్యావరణ పరీక్ష నిర్వహించనున్నారు. అదేవిధంగా ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లిష్ ప్రాక్టికల్ పరీక్ష జనవరి 31న, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లిష్ ప్రాక్టికల్స్ ఫిబ్రవరి 1న నిర్వహించనున్నారు.ఇందులో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలను మార్చి 5 నుంచి మార్చి 24 వరకు నిర్వహించనున్నారు. అయితే ప్రథమ సంవత్సరం ప్రధాన పరీక్షలు మార్చి 19తో ముగియనుండగా.. ఫస్టియర్ ఒకేషనల్, బ్రిడ్జి కోర్సు పరీక్షలు మార్చి 24తో ముగుస్తున్నాయి. అదేవిధంగా మార్చి 6 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే సెకండియర్ ప్రధాన పరీక్షలు మార్చి 20తో ముగియనుండగా.. ఒకేషనల్, బ్రిడ్జి కోర్సు పరీక్షలు మార్చి 25తో ముగుస్తున్నాయి. ఆయా తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు పరీక్షలు జరుగనున్నాయి.

ఫిబ్రవరి 3 నుంచి ప్రాక్టికల్ పరీక్షలు..

ఇంటర్ ప్రాక్టికల్స్ షెడ్యూల్ కూడా ఇంటర్ బోర్డు ప్రకటించింది. జనరల్, ఒకేషనల్ కోర్సు విద్యార్థులకు ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు.ఆయా తేదీల్లో రెండు సెషన్లలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు మొదటి సెషనలో, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండో సెషన్‌లో ప్రాక్టికల్స్ నిర్వహించనున్నారు.

ఇంటర్ ఫస్టియర్ పరీక్షల షెడ్యూలు..

పరీక్ష తేదీ వారం పేపర్

05.03.2025 బుధవారం సెకండ్ లాంగ్వేజ్ పేపర్-1

07.03.2025 శుక్రవారం ఇంగ్లిష్ పేపర్ పేపర్-1

11.03.2025 మంగళవారం మాథ్స్ పేపర్ 1ఎ, బోటని పేపర్-1, పొలిటికల్ సైన్స్ పేపర్-1

13.03.2025 గురువారం మ్యాథ్స్ పేపర్ 1బి, జువాలజి పేపర్-1, హిస్టరీ పేపర్-1

17.03.2025 సోమవారం ఫిజిక్స్ , ఎకనామిక్స్

19.03.2025 బుధవారం కెమిస్ట్రీ , కామర్స్

21.03.2025 శుక్రవారం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-1, బ్రిడ్జ్ కోర్స్ మ్యాథ్య పేపర్-1(బైపీసీ విద్యార్థులకు)

24.03.2025 సోమవారం మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-1, జాగ్రఫీ పేపర్ -1

ఇంటర్ సెకండియర్ పరీక్షల షెడ్యూలు..

పరీక్ష తేదీ వారం పేపర్

06.03.2025 గురువారం సెకండ్ లాంగ్వేజ్ పేపర్-2

10.03.2025 సోమవారం ఇంగ్లిష్ పేపర్ పేపర్-2

12.03.2025 బుధవారం మాథ్స్ పేపర్ 2ఎ, బోటని పేపర్-2, పొలిటికల్ సైన్స్ పేపర్-2

15.03.2025 శనివారం మ్యాథ్స్ పేపర్ 2బి, జువాలజి పేపర్-2, హిస్టరీ పేపర్-2

18.03.2025 మంగళవారం ఫిజిక్స్ , ఎకనామిక్స్

20.03.2025 గురువారం కెమిస్ట్రీ , కామర్స్

22.03.2025 శనివారం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-2, బ్రిడ్జ్ కోర్స్ మ్యాథ్య పేపర్-2 (బైపీసీ విద్యార్థులకు)

25.03.2025 మంగళవారం మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-2, జాగ్రఫీ పేపర్-2

? ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ ఎగ్జామినేషన్: 29.01.2025 (బుధవారం).

సమయం: ఉ.10.00 గం. - మ.1.00 గం.

? ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్ ఎగ్జామినేషన్: 30.01.2025 (గురువారం).

సమయం: ఉ.10.00 గం. - మ.1.00 గం.

ఇంగ్లిష్ ప్రాక్టికల్ షెడ్యూలు..

? ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు జనవరి 31న, సెకండియర్ విద్యార్థులకు ఫిబ్రవరి 1న నిర్వహించనున్నారు.

ప్రాక్టికల్ పరీక్షలు..

× జనరల్ కోర్సు విద్యార్థులకు ఫిబ్రవరి 10 నుంచి 20 వరకు.

× ఒకేషనల్ కోర్సు విద్యార్థులకు ఫిబ్రవరి 5 నుంచి 20 వరకు.

సమయం: ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు మొదటి సెషనలో, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండో సెషన్‌లో ప్రాక్టికల్స్ నిర్వహించనున్నారు.

# ఆదిలాబాద్ ఏజెన్సీలో మంచు దుప్పటి-




అదిలాబాద్, డిసెంబర్ 17, ఆదిలాబాద్ జిల్లా మరో కాశ్మీరాన్ని తలపిస్తుంది. ఉత్తరాది చలిగాలుల ప్రభావంతో రాష్ట్రంలో అత్యల్ప స్థాయి కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. చలి తీవ్రతతో ప్రజలు రోజువారీ పనుల్లో ఇబ్బందులు పడుతున్నారు.ఎముకలు కొరికే చలికి తోడు ఏజెన్సీలో దట్టమైన మంచు దుప్పటి ఆవహించుకుంది. వాహన రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. దట్టమైన మబ్బులతో వాతావరణం చీకటిమయం కాగా ఉట్నూర్, నార్నూర్, తిర్యాని, కెరమెరి, ఆసిఫాబాద్, జైనూర్ మండలాల్లో రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పతనమవుతున్నాయి. మరో వారం రోజులపాటు ఆదిలాబాద్ జిల్లాతో పాటు కొమరంభీం జిల్లాలో ఇదే స్థాయిలో శీతల గాలులు వీస్తాయని చలి తీవ్రతతో కనిష్ట ఉష్ణోగ్రతలు మరింత పడిపోతాయని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు.ఆదిలాబాద్ జిల్లా అతి శీతల పవనాలతో మరో కాశ్మీరాన్ని తలపిస్తుంది. ఉత్తరాది నుంచి వీస్తున్న చలిగాలుల ప్రభావంతో ఉమ్మడి జిల్లాలో ఈదురు గాలులు, రాష్ట్రంలోనే అత్యల్ప స్థాయి కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాత్రి, తెల్లవారుజామున గడ్డ కట్టే చలిలో జనం అవస్థలు వర్ణనాతీతం..చలి తీవ్రతతో ప్రజలు రోజువారీ పనుల్లో ఇబ్బందులు పడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో చలిమంటలు సాధారణంగా కనిపిస్తున్నాయి. వృద్ధులు, పిల్లలు చలికి ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. జిల్లా వాసులు ఈ పరిస్థితులను తట్టుకోవడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు చెబుతున్నారు. మరోవైపు పొగమంచు కారణంగా రహదారులపై వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు, చలి నుంచి రక్షణ పొందేందుకు స్వెట్టర్లు, చలిమంటలను ఆశ్రయిస్తున్నారు.ఉమ్మడి జిల్లాలో ఈదురు గాలులతో పాటు రాష్ట్రంలోనే అత్యల్ప స్థాయి కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాత్రి ఉదయం వేళల్లో గడ్డ కట్టే చలిలో జనం అవస్థలు పడుతున్నారు. మునుపెన్నడూ లేనివిధంగా బేల మండల కేంద్రంలో 7 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదు కావడం చలి తీవ్రతకు అద్దం పడుతుంది. ఆదిలాబాద్ జిల్లా లోని 4మండలాలు, నిర్మల్ జిల్లాలోని 3 మండలాలు కొమరరంభీం జిల్లాలోని తొమ్మిది మండలాల్లో రికార్డు స్థాయిలో సింగిల్ డిజిట్లోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు కావడం గమనార్హం. ముఖ్యంగా రాత్రుళ్లు చలి ఇబ్బంది పెడుతుంది. శీతలగాలులు ఇదే విధంగా కొనసాగితే పిల్లలు, వృద్ధులు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందంటున్నారు.ఏజెన్సీలో గిరిజనులు, ప్రతిరోజు పట్టణాల్లో కూరగాయలు పాలు అమ్ముకునే సాధారణ రైతులు, పారిశుద్ధ్య కార్మికులు, బస్టాండ్ రైల్వే స్టేషన్లో యాచకుల పరిస్థితి దెన్యంగా మారుతుంది. కశ్మీర్ తరహాలో చలిగాలుల నేపథ్యంలో పిల్లలు వృద్ధులు వణికిపోతున్నారని, అనారోగ్య సమస్యలు క వాడ తలెత్తే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. దగ్గు, జలుబు, చలిజ్వరం శ్వాస సంబంధ వ్యాధులు ఈసమయంలోనే ప్రభావం చూపుతున్నాయని డాక్టర్లు పేర్కొంటున్నారు.చలి తీవ్రత నేపథ్యంలో అతి జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు పేర్కొంటున్నారు. దట్టంగా కమ్మేసే పొగ మంచు, అతి శీతల పవనాల నేపథ్యంలో వృద్ధులు పిల్లలు అతి జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆరెంజ్ అలర్ట్.. శీతల గాలులకు తోడు కనిష్ట ఉష్ణోగ్రతలతో ఏజెన్సీ ప్రజలు అల్లాడిపోతున్నారు. మరో వారం రోజుల్లో 5 నుండి 3 డిగ్రీలకు పడిపోయే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ తేల్చి చెప్పింది.ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలో రాష్ట్రంలోనే రికార్డు స్థాయిలో 7 డిగ్రీల సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రత నమోద యింది. నిర్మల్ జిల్లా పెంబి మండలంలో 8.3 డిగ్రీలు, మంచిర్యాల జిల్లా తపాలాపూర్ లో 10.8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదయింది. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కొమురం భీం జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు.

# లోకేష్ ప్రజాదర్బార్ కు వినతుల వెల్లువ

తాడేపల్లి భూ సమస్యలతో కొందరు, అనారోగ్యంతో ఇంకొందరు, పథకాలు ఇప్పించాలని మరికొందరు... సమస్యల సుడిగుండంలో చిక్కుకున్న ప్రజలకు ఆశాకిరణంలా కన్పిస్తున్నారు మంత్రి నారా లోకేష్. రాష్ట్రవ్యాప్తంగా తరలివస్తున్న బాధిత ప్రజలకు నేనున్నానని భరోసా ఇస్తున్నారు యువనేత లోకేష్. ఉండవల్లి నివాసంలో 52వరోజు నిర్వహించిన ప్రజాదర్బార్ కు వినతులు వెల్లువెత్తాయి. మంత్రి లోకేష్ ను కలుస్తున్న వారిలో వైసీపీ పాలనలో భూ బాధితులే అధికంగా ఉంటుండటంతో రెవిన్యూ, పోలీసు అధికారులు సమన్వయంగా సమస్యలకు పరిష్కారం చూపాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

# సైకిల్ ట్రాక్ ను తొలగించిన అధికారులు

హైదరాబాద్ గచ్చిబౌలి ఓ ఆర్ ఆర్ పక్కన ఏర్పాటు చేసిన సైకిల్ ట్రాక్ ను అధికారులు తొలగించారు. భారత్ లో మొట్టమొదటి సోలార్ రూఫ్ టాప్ సైకిల్ ట్రాక్ గా గుర్తింపు పొందింది. గత ప్రభుత్వ హయాంలో 23 కిలోమీటర్ల మేర ప్రతిష్టాత్మకంగా సైకిల్ ట్రాక్ నిర్మించారు. కేసీఆర్ అనవాళ్ళ తొలగింపు కార్యక్రమంలో బాగంగా తొలగిస్తున్నారు అంటూ నెటిజన్లు మండిపడుతున్నారు.

# సినిమా



## రాజాసాబ్ వాయిదా ఖాయమేనా?




రెబల్ స్టార్ ప్రభాస్ సినిమాలకు సంబంధించి అయినా, తన వ్యక్తిగత విషయాల మీదైనా దేశవ్యాప్తంగా అభిమానుల్లో అమితాసక్తి ఉంటుంది. ఇటీవల ప్రభాస్ షూటింగ్‌లో గాయపడ్డట్లు వార్తలు వచ్చాయి. అవి జస్ట్ రూమర్లని అనుకున్నారు. కానీ ఇప్పుడు ప్రభాస్ స్వయంగా గాయం గురించి ధ్రువీకరించడంతో అభిమానుల్లో టెన్షన్ మొదలైంది. మామూలుగా ఇలాంటి విషయాల్లో ప్రభాస్ అప్‌డేట్స్ ఏమీ ఇవ్వడు. కానీ వచ్చే నెలలో జపాన్‌లో కల్కి సినిమా భారీగా రిలీజవుతున్న నేపథ్యంలో అక్కడికి టీంతో వెళ్లి ప్రమోట్ చేయాలని ప్రభాస్ అనుకున్నాడు. కానీ గాయం వల్ల వెళ్లలేని పరిస్థితి. దీంతో జపాన్‌లో తన కోసం ఎదురు చూస్తున్న అభిమానులకు సారీ చెబుతూ.. తాను అక్కడికి రాలేకపోతున్న విషయాన్ని వెల్లడించాడు. షూట్‌లో చిన్న గాయం కావడం వల్ల తాను రాలేకపోతున్నట్లు వెల్లడించాడు. ఐతే జపాన్ పర్యటనను రద్దు చేసుకునేంత పెద్ద గాయం అయిందా అని అభిమానులు కలవరపడుతున్నారు. ఐతే ప్రభాస్ టీం చెబుతున్న దాని ప్రకారం జరిగింది చిన్న ప్రమాదమే, కాలికి అయిన గాయం కూడా చిన్నదే. కానీ కొన్ని రోజుల పాటు విశ్రాంతి అవసరం. దీంతో ఎక్కడికీ వెళ్లలేని పరస్థితి. ఒక రెండు వారాలైనా విశ్రాంతి తీసుకోక తప్పదట. దీంతో ఈ నెలలో జరగాల్సిన ఫౌజీ (వర్కింగ్ టైటిల్) షెడ్యూల్‌కు బ్రేక్ పడింది. ఈ సినిమా షూట్ ఇప్పటికే ఒక షెడ్యూల్ జరిగినట్లు తెలుస్తోంది. దీంతో పాటుగా రాజా సాబ్ చిత్రీకరణలో పాల్గొంటున్నాడు ప్రభాస్. ఆ సినిమా షూట్ చివరి దశకు వచ్చింది. ప్రస్తుత బ్రేక్ వల్ల రాజాసాబ్ కూడా కొంచెం ఆలస్యం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## 'హరికథ'కు టీంకు గ్రాండ్ పార్టీ



వెర్సటైల్ యాక్టర్ రాజేంద్ర ప్రసాద్, శ్రీరామ్, దివి, పూజిత పొన్నాడ ప్రధాన పాత్రల్లో 'హరికథ' వెబ్ సిరీస్ గత వారం విడుదలైన సంగతి తెలిసిందే. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై 'టీజీ విశ్వ ప్రసాద్' నిర్మించారు. ఈ వెబ్ సిరీస్‌కు 'మ్యాగీ' దర్శకత్వం వహించారు. ఈ సిరీస్ డిసెంబర్ 13న డిస్నీం హాట్‌స్టార్‌లో విడుదలై ఇప్పటికీ ట్రెండ్ అవుతూనే ఉంది. హరికథ సిరీస్‌లోని స్క్రీన్ ప్లే, గ్రిప్పింగ్ కథనం, మాటలు, విజువల్స్ ఇలా క్రాఫ్ట్స్ గురించి ఆడియెన్స్ సోషల్ మీడియాలో తమ అభిప్రాయాన్ని పంచుకుంటున్నారు. ప్రేక్షకులు, విమర్శకుల నుండి అద్భుతమైన స్పందన రావడంతో పాటు, ఈ సిరీస్ ఓటిటిలో ట్రెండ్ అవుతూ ప్రేక్షకుల అందరినీ ఆకట్టుకుంటోంది. ఇంత అద్భుతమైన విజయం సాధించిన క్రమంలో నిర్మాత 'టీజీ విశ్వ ప్రసాద్' ఆదివారం రాత్రి 'హరికథ' టీంతో కలిసి గ్రాండ్ సక్సెస్ పార్టీని నిర్వహించారు. ఈ వెబ్ సిరీస్‌కు తమ నటనతో ప్రాణం పోసిన దివి, రుచిర సాదినేని, శ్రీమతి విక్రమ్, తేజ కాకమాను, భాను ప్రకాష్, నవీన్ రాజ్, ఉషా శ్రీ మరియు క్రూ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శశి కిరణ్ నారాయణ తదితరులు మొత్తం ఈ పార్టీలో పాల్గొన్నారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్రాండ్ వ్యాల్యూ పెంచేలా ఈ హరికథ సిరీస్ ప్రస్తుతం ఓటీటీలో దూసుకుపోతోంది.

## ఉపేంద్ర చూపించేది సినిమానా?



సామాన్యులకు తట్టని అర్థం కాని విధంగా సినిమాలు తీసినా అన్ని వర్గాలను మెప్పించడం ఉపేంద్ర స్టైల్. 'ఏ'తో దాన్ని ముప్పై సంవత్సరాల క్రితమే ఋజువు చేయడం ఎవరూ మర్చిపోలేరు. అలాంటి విలక్షణ దర్శకుడి నుంచి కొత్త ప్యాన్ ఇండియా మూవీ యుఐ డిసెంబర్ 20న థియేటర్లలో అడుగు పెట్టనుంది. దీని ప్రమోషన్ కోసం నిన్న హైదరాబాద్ వచ్చిన ఉపేంద్ర చాలా కబుర్లు పంచుకున్నాడు కానీ ఆయన చెప్పిన విషయాలన్నీ క్రోడీకరించుకుంటే థియేటర్లో చూపించేది సినిమానా లేక ఏదైనా మెదడుకి పరీక్ష పెడతారా అనే అనుమానం కలగకమానదు. అంత లోతుగా క్లూస్ ఇచ్చారు మరి. ప్రభాస్ కల్కి మైథలాజికల్ అయితే మాది సైకలాజికల్ అని చెబుతున్న ఉపేంద్ర టైటిల్స్ దగ్గర నుంచి క్లైమాక్స్ దాకా ఎన్నో అంతు చిక్కని ప్రశ్నలు వస్తుంటాయాని, వాటిలో డీ కోడ్ చేసుకుంటే అసలైన మజా దక్కుతుందని ఊరిస్తున్నాడు. నిజానికి ప్రేక్షకుడు హాల్లోకి వచ్చాక మెదడుకి పెద్దగా పని చెప్పడు. కాలక్షేపం జరగాలని కోరుకుంటాడు. ఇచ్చిన టికెట్ డబ్బులకు న్యాయం జరిగితే చాలు. తన ఇంటెలిజెన్స్ మీద బరువు పెడితే మాత్రం కన్ఫ్యూజ్ అయ్యే అవకాశాలు ఎక్కువ. మహేష్ బాబు 1 నేనొక్కడినేకి దర్శకుడు సుకుమార్ చేసిన పొరపాటు ఇదే. మరి ఉపేంద్ర ఎలంటి జాగ్రత్తలు తీసుకున్నారో. 2015లో ఆయన ఉప్పి 2 తీశారు. భారీ అంచనాల మధ్య ఫ్లాప్ అయ్యింది. స్క్రీన్ ప్లే అర్థం కాకపోవడం వల్లే జనం తిరస్కరించారని అప్పట్లో విశ్లేషణలు వచ్చాయి. పలు ఇంటర్వ్యూలలో ఉపేంద్ర దీని గురించి వివరించే ప్రయత్నం చేశారు కానీ లాభం లేకపోయింది. అంతకన్నా టిపికల్ సబ్జెక్టుతో వస్తున్న యుఐలో చాలా షాకింగ్ ఎలిమెంట్స్ ఉంటాయని ఇన్ సైడ్ టాక్. కొన్ని వివాదాలకు దారి తీసే అవకాశాలు లేకపోలేదట. అవేంటో తెలియాలంటే ఇంకో నాలుగు రోజులు ఆగాల్సిందే. విజువల్స్ వీలైనంత ఎక్కువగా రివీల్ చేయకుండా జాగ్రత్త పడ్డ ఉపేంద్ర స్క్రీన్ మీద ఏమేం షాకులు ఇస్తారో.


## 18న 'శిశిరం' పాటలు విడుదల

శ్రీకృష్ణ ఆర్ట్స్ బ్యానర్‌పై దర్శకుడు కనపర్తి రత్నాకర్ తెరకెక్కిస్తున్న చిత్రం 'శిశిరం'. డాక్టర్ రావిపాటి వీరనారాయణ సమర్పణలో అమిర్నేని ప్రసాద్, సాదు చలపతి, కన్నెగంటి రవి, మూకిరి అనిల్ సహ నిర్మాతలు. బాలనటులు మాస్టర్ భాను, మాస్టర్ పుష్కర్లు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. బి.వెంకట్, వసంత యామిని, అయినాల మల్లేశ్వరరావు, కనపర్తి మధుకర్, అజరు ఇండియన్, గోము, మాస్టర్ రిత్విక్ సూరజ్, దిలీప్ సాయి, ప్రదీప్ సాయి, ఎం.జాశ్విక్ జ్ఞానానంద్ కృష్ణ, బి.అభిషేక్, చిరంజీవి ప్రీహాన్స్, చిరంజీవి స్రుణిసాయి తదితరులు నటిస్తున్నారు. సంగీతం శాండీ అద్దంకి, సాహిత్యం సురేంద్ర రొడ్డ, గానం టి.భవ్య, డిఒపి మురళీ, ప్రొడక్షన్ ఎం.శ్రీకాంత్, సహ దర్శకుడిగా రమణ, సినిమాటోగ్రాఫర్ డి.మధు, ఎస్ఎస్ వి శేఖర్. ఆదిత్య మ్యూజిక్ ద్వారా పాటలను విడుదల చేస్తున్నామని దర్శకుడు రత్నాకర్ తెలిపారు. బుధవారం నాడు పోస్టర్‌ను విజయవాడలో ఎపి టివి, స్టేజ్ అండ్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ శ్రీనివాసనాయక్ ఆవిష్కరిస్తారని తెలిపారు.

## 'లైలా' వచ్చేది అప్పుడే


బోల్డ్, యూనిక్ సబ్జెక్ట్‌లను ఎంచుకునే మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ తన అప్ కమింగ్ మూవీ 'లైలా'లో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. ఈ యూనిక్ క్యారెక్టర్‌లో అబ్బాయి, అమ్మాయిగా రెండింటినీ పోషించి విలక్షణతను చూపించబోతున్నారు. రామ్ నారాయణ్ దర్శకత్వంలో షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మించిన 'లైలా' రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. మేకర్స్ గతంలో లైలా ఐ లుక్‌ని రిలీజ్ చేయగా విశ్వక్‌సేన్ క్యారెక్టర్ అందరినీ మైమరపించింది. తాజాగా మేకర్స్ సినిమా రిలీజ్ డేట్ ని ప్రకటించారు. ఫిబ్రవరి 14న ప్రేమికుల రోజున లైలా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో విశ్వక్‌సేన్ స్టైలిష్ అవతార్, స్పోర్టింగ్ ట్రెండీ ఎటైర్, సన్ గ్లాసెస్‌తో కనిపించారు. ఆకాంక్ష శర్మ కథానాయికగా అరంగేట్రం చేస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది.

## కిరాటగా పవర్‌ఫుల్ లుక్‌లో..



విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' చిత్రం రాబోతున్న సంగతి తెలిసిందే. ప్రేక్షకుల్లో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. టీజర్‌తో ఒక్కసారిగా కన్నప్ప టీం హైప్ పెంచేసింది. ఆ తర్వాత కన్నప్ప నుంచి ఒక్కో పాత్రను తెలియజేస్తూ ఇస్తున్న అప్డేట్లు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్ లాల్ లాంటి స్టార్లు నటిస్తున్నారు. తాజాగా మాలీవుడ్ సూపర్ స్టార్ మోహన్ లాల్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ సినిమాలో మోహన్‌లాల్%ా% కిరాట అనే పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించబోతున్నట్లు తెలుపుతూ ఈ పోస్టర్ విడుదల చేశారు. గంభీరమైన మోహన్ లాల్ లుక్ చూస్తుంటే చిత్ర మేజర్ హైలైట్స్‌లో ఈయన క్యారెక్టర్ కూడా ఒకటని స్పష్టమవుతోంది. విడుదల చేసిన కాసేపట్లోనే ఈ పోస్టర్ వైరల్ గా మారింది. విష్ణు మంచు టైటిల్ రోల్‌లో కనిపించనున్న కన్నప్ప అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా రాబోతోంది. ప్రీతి ముకుందన్ కథానాయికగా నటిస్తోంది. అవా ఎంటర్‌టైన్‌మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మంచు మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 25, 2025న ఈ సినిమా గ్రాండ్ గా విడుదల కానుంది.

## రాజమౌళి డ్రీమ్ ప్రాజెక్టును వదలని ఆమిర్




రాజమౌళి కలల ప్రాజెక్టు ఏది అంటే మరో ఆలోచన లేకుండా అందరూ మహాభారతం అని చెప్పేస్తారు. దీని గురించి కెరీర్లో ఓ స్థాయి అందుకున్నప్పటి నుంచి చెబుతూనే ఉన్నాడు జక్కన్న. బాహుబలి టైంలో ఈ మెగా ప్రాజెక్టు చేయడానికి తనకు ఇంకో పదేళ్ల అనుభవం కావాలని చెప్పాడు. ఆ పదేళ్లు గడిచిపోయాయి. మహాభారతం గురించి కొత్త కబురేమీ లేదు. మహేష్ బాబుతో చేయనున్న సినిమా రెండు భాగాలంటున్నారు. అదెప్పటికి పూర్తవుతుందో.. రాజమౌళి మహాభారతం ఎప్పుడు మొదలుపెడతాడో క్లారిటీ లేదు. కానీ బాలీవుడ్లో మరో లెజెండ్ కూడా మహాభారతాన్ని ఒక మెగా ప్రాజెక్టుగా తీర్చిదిద్దాలని కలలు కంటున్నాడు. ఆయనే.. ఆమిర్ ఖాన్. ఈ మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ కూడా తన టీంతో మహాభారతం మీద కొన్నేళ్ల నుంచి రీసెర్చ్ చేస్తున్నాడు. రాజమౌళి మహాభారతాన్ని డ్రీమ్ ప్రాజెక్టు అంటున్నా సరే.. ఆమిర్ తన ప్రయత్నాలేమీ ఆపట్లేదు. తాజాగా మరోసారి ఈ సినిమా గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడాడు ఆమిర్. మహాభారతం గురించి ఆమిర్ స్పందిస్తూ.. "నా డ్రీమ్ ప్రాజెక్టు విషయంలో బాధ్యతతో పాటు భయం కూడా ఉంది. ఎలాంటి తప్పు లేకుండా భారీ స్థాయిలో ఈ సినిమాను తీర్చిదిద్దాలనుకుంటున్నా. ఆ కథ మన భారతీయులుగా రక్తంలోనే ఉంది. కాబట్టి అది నా మీద బాధ్యతను పెంచుతోంది. దీన్ని ఏమాత్రం రాజీ లేకుండా, సరైన పద్ధతిలో రూపొందించాలనుకుంటున్నా. ఆ ప్రాజెక్టుతో భారతదేశం గొప్పదనాన్ని ప్రపంచానికి చూపించాలనుకుంటున్నా. ప్రతి భారతీయుడూ గర్వించేలా చేయాలనుకుంటున్నా. ఇది జరుగుతుందో లేదో తెలియదు. కానీ నేను మాత్రం దీని మీద పని చేయాలనుకుంటున్నా" అని ఆమిర్ అన్నాడు. ఇది జరుగుతుందో లేదో అని ఆమిర్ పేర్కొనడంతో అతను ఈ ప్రాజెక్టు చేయడంపై కొంత సందేహాలు కలుగుతున్నాయి.



# క్రీడలు



## మనం మార్పు దశలో ఉన్నాం”
## భారత బౌలింగ్ ప్రదర్శనపై బుమ్రా సంచలనం



ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భారత బౌలింగ్ దళం బుమ్రాకు సరైన మద్దతు అందించలేకపోయిందన్న విమర్శలపై జస్ప్రిత్ బుమ్రా స్పందిస్తూ, జట్టులోని మార్పు దశలో ఉన్నామని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్ లో రెండు పెద్ద స్కోర్లను సాధించింది %-% అడిలైడ్‌లో 337 పరుగులు చేసి 157 పరుగుల ఆధిక్యం పొందింది. బ్రిస్బేన్‌లో 445 పరుగులు చేసినప్పటికీ, బుమ్రా తన 2.61 ఎకానమీతో 76 పరుగులకే ఆరు వికెట్లు తీసి కట్టడి చేశారు. కానీ మిగిలిన బౌలర్లు మొహమ్మద్ సిరాజ్, ఆకాష్ దీప్, నితీష్ కుమార్ రెడ్డి కలిపి 257 పరుగులు ఇచ్చి కేవలం నాలుగు వికెట్లు మాత్రమే సాధించారు, వారి ఎకానమీ 3.88. “మనం ఒక మార్పు దశలో ఉన్నాం. కొత్త ఆటగాళ్లు జట్టులోకి వస్తున్నారు. ఇది సులభమైన పని కాదు. ఇక్కడ పరిస్థితులు భిన్నంగా ఉంటాయి. పిచ్ ఒక ప్రత్యేక సవాలుగా మారుతోంది. నా బాధ్యత కొత్త బౌలర్లకు సహాయం చేయడం. నేనెంతో ఆటలు ఆడిన అనుభవం ఉంది కాబట్టి, వారికి నేర్చుకునే అవకాశాన్ని నేను ఇవ్వాలి.”ఇది ఒక ప్రయాణం. అందరూ తమకు తాముగా నేర్చుకుంటారు. కొత్త మార్గాలను కనుగొంటారు. అయితే ఈ దశను మనము పాస్ అవ్వాల్సిందే.” బుమ్రా తన సహచర బౌలర్ సిరాజ్‌ను ప్రస్తావిస్తూ, అతని ధృడమైన వైఖరిని ప్రశంసించారు.”సిరాజ్‌కు కొద్దిగా గాయం ఉన్నప్పటికీ, అతను జట్టుకు సహాయం చేసేందుకు బౌలింగ్ కొనసాగించాడు. అతను వెళ్లి విశ్రాంతి తీసుకుంటే జట్టు ఒత్తిడిలో పడుతుందని తెలుసు. అతని పోరాటపటిమ జట్టుకు ఎంతో ఇష్టం. కొన్ని రోజులలో వికెట్లు వస్తాయి, మరి కొన్ని రోజుల్లో అది కుదరదు. కానీ అదే బ్యాంకులో డబ్బు పెట్టినట్లు, క్రమం తప్పకుండా ప్రయత్నం చేస్తూ వెళ్ళాలి. అతని కుటుంబం అతనిపట్ల గర్వంగా ఉంది.” ఆస్ట్రేలియా పిచ్‌లు బుమ్రాకు కొత్త సవాళ్లను పరిచయం చేశాయి.”పెర్త్‌లో పిచ్ ఒకలా ఉంది, అడిలైడ్ పింక్ బాల్‌తో విభిన్నంగా ఉంది.

## టెస్టులకు రోహిత్ శర్మ రిటైర్మెంట్?

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్, ఆస్ట్రేలియా మధ్య గబ్బా వేదికగా మూడో మ్యాచ్ జరుగుతోంది. టీమిండియా టాప్ ఆర్డర్ మరోసారి అభిమానులను నిరాశపరిచింది. 100 పరుగులకు ముందే టీమిండియాలో సగం మంది పెవిలియన్‌కు చేరుకున్నారు. కెప్టెన్ రోహిత్ శర్మ మరోసారి గబ్బా టెస్టులో నంబర్-6లో బ్యాటింగ్ చేస్తూ కనిపించాడు. నాలుగో రోజు ఆరంభంలో మంచి ఫామ్‌లో కనిపించిన రోహిత్ ఆ తర్వాత అదే పాత తప్పిదం చేసి వికెట్ కోల్పోయాడు. అడిలైడ్ టెస్టులో రోహిత్ ఔటైన తీరు, గబ్బాలో కూడా అలాంటిదే కనిపించింది. దీంతో రోహిత్‌పై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అడిలైడ్ టెస్ట్ తర్వాత రోహిత్ శర్మ గబ్బాలో కూడా 6వ నంబర్‌లో బ్యాటింగ్ చేయడం కనిపించింది. అయితే రోహిత్ ఓపెనింగ్‌లో లేదా మిడిల్ ఆర్డర్‌లో బాగా బ్యాటింగ్ చేయలేకపోయాడు. నాలుగో రోజు కేవలం 10 పరుగులకే రోహిత్ అవుటయ్యాడు. మరోసారి పాట్ కమిన్స్ రోహిత్ వికెట్ తీశాడు. ఇప్పుడు సోషల్ మీడియాలో అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది వినియోగదారులు ఇప్పుడు టెస్ట్ క్రికెట్ నుండి రోహిత్ శర్మ రిటైర్మెంట్ గురించి కూడా మాట్లాడుతున్నారు. ఇప్పుడు గాబా టెస్టులో ఆస్ట్రేలియా పట్టు చాలా బలంగా కనిపిస్తోంది. గబ్బాలో టీమిండియా ఓటమి ప్రమాదంలో పడింది. గబ్బా టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, రోహిత్ శర్మలు ఫ్లాప్ కావడంతో టీమ్ ఇండియా టెన్షన్ పెరిగింది. ఇప్పుడు ఈ మ్యాచ్‌లో గెలవడం టీమ్ ఇండియాకు చాలా కష్టంగా పరిగణించబడుతుంది. మరోవైపు రోహిత్ బృందం గబ్బా టెస్టును డ్రా చేసుకోవాలనుకుంటుంది. భారత్-ఆస్ట్రేలియా మధ్య బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానంలో బోర్డర్-గవాస్కర్ సిరీస్ మూడో టెస్టు జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో నాలుగో రోజు భారత బ్యాట్స్‌మెన్ కేఎల్ రాహుల్ పెద్ద మైలురాయిని సాధించాడు. టెస్టుల్లో విదేశాల్లో రెండు వేల పరుగులను పూర్తి చేశాడు. గబ్బా టెస్టు నాలుగో రోజైన మంగళవారం భారత్ తొలి ఇన్నింగ్స్‌లో రాహుల్ 84 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు.

## టీమిండియా పరువు కాపాడిన బౌలర్లు..
## తప్పిన ఫాలోఆన్!



డిసెంబర్ 14 శనివారం నుంచి బ్రిస్బేన్‌లోని గబ్బా క్రికెట్ గ్రౌండ్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య మూడో టెస్టు జరగనుంది. ఈ మ్యాచ్‌లో తొలుత ఆస్ట్రేలియా 445 పరుగులు చేసింది. దీంతో టీమిండియా 9 వికెట్ల నష్టానికి 252 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా 193 పరుగుల ఆధిక్యంలో ఉంది. అయితే జస్ప్రీత్ బుమ్రా, ఆకాశ్‌దీప్‌లు ఫాలోఆన్ ఆడకుండా టీమ్‌ఇండియాను కాపాడారు. ఇద్దరు బ్యాట్స్‌మెన్‌ల మధ్య 39 పరుగుల అద్భుతమైన భాగస్వామ్యం ఉంది. దీని కారణంగా జట్టు ఫాలోఆన్ తప్పించుకుంది. మ్యాచ్ డ్రా దిశగా సాగుతున్నట్లు కనిపిస్తోంది. జస్ప్రీత్ బుమ్రా, ఆకాశ్‌దీప్‌లు టీమ్‌ఇండియాను ఫాలోఆన్ నుంచి కాపాడారు. ఆకాశ్ 31 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్ సాయంతో 27 నాటౌట్, జస్ప్రీత్ బుమ్రా 10 నాటౌట్‌గా నిలిచారు. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 252 పరుగులు చేయగా, ప్రస్తుతం టీమిండియా 193 పరుగుల వెనుకబడి ఉంది. బుమ్రా- ఆకాష్ మధ్య 54 బంతుల్లో 39 పరుగుల విడదీయని భాగస్వామ్యం ఉంది. ఇప్పుడు ఇద్దరు బ్యాట్స్‌మెన్ 5వ రోజు కూడా సుదీర్ఘంగా బ్యాటింగ్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఫాలోఆన్‌ను తప్పించుకోవడానికి టీమ్‌ఇండియా 246 పరుగులు చేయాల్సి ఉండగా, జట్టు 213 పరుగులకే 9 వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత జట్టు ఇప్పుడు ఫాలో ఆన్ ఆడాల్సి వస్తుందని అనిపించింది. అయితే బుమ్రా, ఆకాష్‌లు ఆస్ట్రేలియా ఆశలపై నీళ్లు చల్లారు. రాహుల్- రవీంద్ర జడేజా మధ్య అద్భుతమైన అర్ధ సెంచరీ భాగస్వామ్యం ఉంది. ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్ ఈ మ్యాచ్‌లో టీమ్ ఇండియాను తిరిగి వచ్చేలా చేసారు. అయితే 84 పరుగుల వద్ద రాహుల్ పెవిలియన్‌కు చేరుకున్నాడు. జడేజా 77 పరుగుల వద్ద ఔటయ్యాడు. ఇద్దరు బ్యాట్స్‌మెన్ సెంచరీ మిస్ చేసుకున్నారు. అయితే రాహుల్-జడేజా టీమ్ ఇండియాకు పునరాగమనం చేశారు. ఆపై బుమ్రా, ఆకాష్ జట్టు గౌరవాన్ని కాపాడారు.

## టైక్వాండో పోటీల్లో బంగారు పథకం
## సాధించిన నెల్లిమర్ల కుర్రాడు



అండర్ 19 స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి టైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలు ఇటీవల కడప జిల్లా రైల్వే కోడూరులో నిర్వహించారు. ఈ పోటీలలో నెల్లిమర్లకు చెందిన కొల.రోహిత్ కుమార్ విజయనగరం జిల్లా తరుపున 78 కేజీల విభాగంలో పాల్గని ఉత్తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రధమస్థానం సాధించి గోల్డ్ మెడల్ సాధించటం జరిగింది. ఈ నెల 20-24 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రము భూపాల్ నందు దేవాస్ లో జరగబోయే పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు తరుపున పాల్గొంటాడని డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ కోచ్ ఎన్.రవి తెలిపారు. జాతీయ స్థాయి కీ ఎంపికైన రోహిత్ కుమార్ ను డి ఎస్ డి ఓ. ఎస్. వెంకటేశ్వర్రావు, పీడీ. కొల. లక్ష్మణ్ అభినందించారు.

## అభిషేక్, ప్రణీత్ అగ్రస్థానం



జాతీయ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో అభిషేక్ వర్మ-ప్రణీత్ కౌర్ సత్తా చాటారు. కాంపౌడ్ పురుషుల, మహిళల ర్యాంకింగ్స్ రౌండ్‌లో వీరు అగ్రస్థానంలో నిలిచారు. ఈ క్రమంలో అభిషేక్ వర్మ 714పాయింట్లతో జాతీయ రికార్డును సమం చేయగా.. మహిళల విభాగంలో వెన్నం జ్యోతి సురేశ(709) పేర ఉన్న రికార్డు పదిలంగా ఉంది. మహిళల విభాగంలో ప్రణీత్ కౌర్, మధుర 355పాయింట్లతో సమంగా ఉన్న క్రమంలో.. ఫలితం కోసం పర్ఫెక్ట్ టెన్‌ను నిర్దేశించగా.. ప్రణీత్ 59పాయింట్లతో విజయం సాధించగా%గా% మధుర 2వ స్థానానికి పరిమితమైంది. తొలిరోజు పోటీలు ముగిసేసరికి పురుషుల వ్యక్తిగత విభాగంలో అభిషేక్ వర్మ(ఢిల్లీ) 714 అగ్రస్థానంలోఉండగా.. కుందేరు వెంకటాద్రి(సర్వీసెస్(710 పాయింట్లు), ప్రథమేశ్(707పాయింట్లు) రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు. మహిళల విభాగంలో ప్రణీత్(పంజాబ్) 707పాయింట్లు అగ్రస్థానంలో నిలువగా.. మధుర(మహారాష్ట్ర) 707పాయింట్లు, జస్వీర్ కౌర్(రైల్వేస్) 703పాయింట్లు రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు.

### ఆకాష్ దీప్ బౌలింగ్ పై సెటైర్స్ బిత్తరపోయిన రిషబ్ పంత్

గబ్బా టెస్టు ఇరు జట్లకు కీలకంగా మారడంతో టీమిండియా తుది జట్టులో రెండు మార్పులతో బరిలోకి దిగింది. రవిచంద్రన్ అశ్విన్, హర్షిత్ రాణాలను జట్టు నుంచి తప్పించింది. వీళ్లిద్దరి ప్లేసులో రవీంద్ర జడేజా, ఆకాశ్ దీప్‌లను జట్టులోకి తీసుకుంది. ఇక గాయంతో రెండో టెస్టుకు దూరమైన ఆస్ట్రేలియన్ ప్లేయర్ జోష్ హేజిల్‌వుడ్ తిరిగి జట్టులోకి వచ్చాడు అయితే ఆకాష్ దీప్ మాత్రం తనపై పెట్టుకున్న నమ్మకాన్ని కాపాడుకోలేకపోయాడు. బుమ్రా ఒక్కడే జట్టుకు ఆపద్బాంధవుడి పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో ఆకాష్ కి మేనేజ్మెంట్ మంచి అవకాశం కల్పించింది. కానీ ఆకాష్ దీప్ అంచనాలను అందుకోలేకపోవడమే కాదు తన బౌలింగ్ తోనూ విమర్శలపాలయ్యాడు. అతని బౌలింగ్ చూసి పంత్ కోపంతో రగిలిపోయాడు. ఈ మ్యాచ్ లో ఆకాశ్‌దీప్ వేసిన ఓ బంతి పిచ్ వెలుపల ఆఫ్ స్టంప్ వైపు వెళ్లింది. వికెట్ కీపర్ రిషబ్ పంత్ ఆ బంతిని ఆపేందుకు కష్టపడాల్సి వచ్చింది. పంత్ బంతి అందుకుని ఆకాష్ ని చూస్తూ కన్నెర్ర చేశాడు. అంపైర్ దానిని వైడ్ బాల్‌గా ప్రకటించాడు. గల్లీ క్రికెట్ ఆడుతున్నప్పుడు మనం దాన్ని ఇంటర్నేషనల్ వైడ్ గా చూస్తాం. కానీ ఆకాష్ దీప్ ఓ ఇంటర్నేషనల్ మ్యాచ్ లో ఇలా వైడ్ వేయడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. అయితే ఈ బంతికి ఆకాశ్‌దీప్ కూడా తీవ్ర నిరాశకు గురయ్యాడు. ఆకాశ్‌దీప్ బౌలింగ్ పై వ్యాఖ్యాతలు కూడా సెటైర్లు పేల్చారు. కాగా ఈ మ్యాచ్ లో ఆకాష్ ఒక వికెట్ మాత్రమే తీయగలిగాడు. 88 బంతుల్లో 7 ఫోర్లు, రెండు సిక్సర్ల సాయంతో 70 పరుగులు చేసి అద్భుత ఫామ్ లో ఉన్న అలెక్స్ కారీని అవుట్ చేయడంలో ఆకాశ్‌దీప్ సక్సెస్ అయ్యాడు.

## నెలకు రూ.1 లక్ష వేతనంతో వచ్చిన
## జాబ్ ఆఫర్ ను తిరస్కరించిన కాంబ్లీ..



భారత క్రికెట్‌లో వినోద్ కాంబ్లీది ఒక ప్రత్యేకమైన అధ్యాయం. మైదానంతోపాటు వెలుపల కూడా కాంబ్లీ ఆడంబరంగా కనిపించేవాడు. 1990లలో గోల్డ్ నెక్లెస్, బ్రాస్‌లెట్‌తో మైదానంలో కనిపించే కాంబ్లీ కెరియర్ ఆ తర్వాత అర్ధాంతరంగా ముగిసిపోయింది. ముంబై జట్టుకు ప్రస్తుతం అమోల్ (ముజుందార్) హెడ్ కోచ్‌గా ఉన్నాడని, తనకు కూడా అతడితో కలిసి పనిచేసే అవకాశం ఇస్తే బాగుంటుందని, ఎక్కడైనా సరే పని చేసేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పాడు. 2022లో ఈ ఇంటర్వ్యూ వైరల్ అయిన తర్వాత మహారాష్ట్రకు చెందిన వ్యాపారవేత్త సందీప్ తోరట్ కాంబ్లీకి నెలకు రూ. లక్ష వేతనంతో ఉద్యోగం ఇచ్చేందుకు ముందుకొచ్చారు. ముంబైలోని తన సహ్యాద్రి ఇండ్రస్ట్రీ గ్రూప్‌లో ఫైనాన్స్ డివిజన్‌లో జాబ్ ఇచ్చేందుకు తోరట్ ముందుకొచ్చారు. అయితే, ఆ ఉద్యోగంతో క్రికెట్‌కు ఎలాంటి సంబంధమూ లేకపోడంతో ఆ ఆఫర్‌ను కాంబ్లీ తిరస్కరించాడు.

# నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన మణికొండ బీ.ఆర్.ఎస్ పార్టీ




**గండీపేట మండలం ప్రజాబలం ప్రతినిధి 17 డిసెంబర్ 2024**భారత రాష్ట్ర సమితి పార్టీ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు, రాష్ట్ర పార్టీ యువ నాయకుడు పట్లోల్ల కార్తీక్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా, లగచర్ల రైతన్నల చేతులకు బేడీలు వేసి అక్రమంగా కేసులు పెట్టి వారి పైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి నందుకు నిరసనగా నెక్నంపూర్ వద్ద గల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహము నకు రైతన్న లపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వినతి పత్రం సమర్పించడానికీ నల్ల బ్యాడ్జీలు ధరించి హాజరైన మణికొండ బీ.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ళ ధనరాజ్, ముత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణరావు, గుట్టమిది నరేందర్, గోరుకంటి విటల్, మల్లేష్, సుమన్, ఏర్పుల శ్రీకాంత్, సంఘం శ్రీకాంత్, బుద్దోల్ బాబు, యాలాల కిరణ్, దిలీప్, భానుచందర్, ఆరిఫ్ ఖాన్, బొడ్డు శ్రీధర్, సుమ, కృపాకర్, శ్రీనివాస్ చారి, బాలాజీ, సంతోష్, మహమ్మద్ రఫీక్, మోనిష్ తది తరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం గావించినారు



# వీరాంజనేయ స్వామి మందిరం వద్ద భక్తుల సౌకర్యార్థం బోరు వేయించిన బండ నాగరాజు యాదవ్.




**మెదక్ తూప్రాన్ ప్రాజబలం న్యూస్ :-**మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మున్సిపాలిటీ కేంద్రంలో రెండవ కొండగట్టుగా పేరుగాంచిన మహిమగల భక్త వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద హనుమాన్ భక్త బృందం ఆత్రేయ గురుస్వామి సమక్షంలో నాయకులు బండ నాగరాజు యాదవ్ సహకారంతో భక్తులకు సౌకర్యార్థం త్రాగడానికి ,సుద్దిగా స్నానం ఆచరించడానికి దేవాలయం వద్ద పూజలు నిర్వహించి బోర్ వేయించారు. అనంతరం రాష్ట్ర నాయకులు బండ నాగరాజు యాదవ్ మాట్లాడుతూ హనుమంతుని కృపతో వాటర్ ఫుల్ రావడం ,సంతోషకరంగా ఉందని ఇక్కడ హనుమంతుడు భక్తులకు కోరిన కోరికలను ఇస్తూ ఇలవేల్పుగా కొలవబడుతున్నాడని నమ్మకంతో ఇక్కడ దైవదర్శనం చేసినచో అన్ని విధాల శుభాలు జరుగునని మాట్లాడుతూ తెలిపారు.

ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్త బృందం సభ్యులు చిన్న లింగ్ మల్లికార్జున్ గౌడ్,రేపల్లె యాదగిరి,గడ్డం ప్రశాంత్ కుమార్, రేపల్లె నాగరాజు,రాథోడ్ యాదగిరి,రమేష్, శ్రీకాంత్ ప్రజా ప్రతినిధులు హనుమాన్ భక్త బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ గాజులరామారంలో ఆగని భూ కబ్జాలు..!



**(కుత్బుల్లాపూర్- ప్రజాబలం న్యూస్) డిసెంబర్17:** కుత్బుల్లాపూర్ నియోజకవ్గ సర్కిల్-26 పరిధిలోని గాజులరామారంలో ప్రభుత్వ భూముల కబ్జాలు ఆగడం లేదు. కొద్ది రోజుల పాటు కబ్జాలకు విరామం ఇచ్చిన అక్రమార్కులు మళ్లీ నిర్మాణాల జాతర కొనసాగిస్తున్నారు. మండల రెవెన్యూ కార్యాలయానికి కూతవేటు దూరంలో జరుగుతున్నా ఈ ఆక్రమణలను అధికారులు ఎందుకు అడ్డుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అసైన్డ్ భూములను తాము కొనుగోలు చేసినట్లు పత్రాలు సృష్టిస్తున్న అక్రమార్కులు వాటి మాటున ప్రభుత్వ భూములను 80 గజాలు, 60 గజాల ప్లాట్ల చొప్పున మలిచి లక్షలాది రూపాయలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి. తక్కువ ధరకు ఇండ్ల స్థలాలు లభిస్తుండటంతో పాటు కబ్జాదారులు ఏకంగా ఇండ్ల స్థలాలకు సంబంధించి నోటరీ పత్రాలు ఇస్తుండటంతో పేదలు వీరి మాయలో పడుతున్నట్లు తెలుస్తుంది. చింతల్ చెరువు ఎఫ్టీఎల్/బఫర్ జోన్‌లోనూ ఓ వ్యక్తి ఇదే విధంగా అమాయకుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసుకుని నోటరీలు ఇవ్వగా, వాటిని హైడ్రా కూల్చివేసిన విషయం విధితమే. రెక్కలు ముక్కలు చేసుకుని కూడబెట్టిన డబ్బులతో ఇండ్ల స్థలాలు కొనుగోలు చేసిన సుమారు 70 కుటుంబాలు రోడ్డున పడ్డాయి. సంపాదించిన డబ్బులు కబ్జాదారులకు ధారపోసినప్పటికీ ఇంటి స్థలం లేకపోవడంతో ఏమి చేయాలో తెలియని అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇంత జరిగినా భూ కబ్జాదారుల్లో వీసమెత్తు సానుభూతి కనిపించక పోగా మళ్లీ భూ ఆక్రమణలకు పాల్పడుతుండటం అనుమానాలకు తావిస్తోందంటున్నారు స్థానికులు. తాజాగా గాజులరామారంలోని దేవేందర్‌నగర్, కైసర్‌నగర్‌లోని సర్వేనంబర్ 342/1లో క్వారీగుంతను పూడ్చిమరీ స్థలాన్ని చదును చేస్తున్నా, ఆ పక్కనే రాజన్న బస్తీపేరుతో వందలాది ఇండ్లు నిర్మాణం జరుగుతున్నా.. రెవెన్యూ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. అధికారుల అండదండలు లేకుండానే అక్రమార్కులు ఇంత సాహసానికి దిగుతున్నారా%? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వాస్తవానికి సర్వే నంబర్ 342/1 ప్రభుత్వ భూమిని 338, 339గా మార్చి విక్రయాలు కొనసాగిస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. దొంగ అగ్రిమెంట్‌లను సృష్టించి, వాటిని నోటరీలుగా మలిచి పేదల నుంచి లక్షలాది రూపాయలను దోచుకుంటున్న భూ భకాసురులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. అయినా అసైన్డ్ భూముల్లో నిర్మాణాలు చేపట్టొద్దనే విషయం అటు అధికారులకు గాని, ఇటు కబ్జాదారులకు గాని తెలియని విషయమా..? అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కబ్జాలను నియంత్రించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

కుత్బుల్లాపూర్ తహసీల్దార్-

క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తాం%

%ఇదే విషయమై కుత్బుల్లాపూర్ తహసీల్దార్ రెహమాన్‌ను వివరణ కోరగా గాజులరామారం, దేవేందర్ నగర్, కైసర్ నగర్‌లో జరుగుతున్న భూ ఆక్రమణలు తన దృష్టికి రాలేదన్నారు.అన్నింటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని స్పష్టం చేశారు.

# వికలాంగులకు సమాన హక్కులు కల్పించడానికి ప్రభుత్వం కృషి

**.... జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.**

**వికలాంగత్వం అనేది శరీరానికే కానీ మనసుకు కాదు**

**... నిర్మల జగ్గారెడ్డి, టీజీఐఐడిసీ చైర్మన్.**

**వికలాంగుల హక్కుల పై అవగాహన కోసమే అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం.**

**ఉన్నత స్థాయికి ఎదిగిన వికలాంగులను ఆదర్శంగా తీసుకోవాలి.**

**ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను చేపట్టింది.**

**ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని వికలాంగులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి.**

**సంగారెడ్డి,డిసెంబర్ 17 ప్రజ బలం ప్రతినిధి:** వికలాంగులకు మిగిలిన వారితో సమానంగా అవకాశాలు కల్పించడం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి టిజిఐఐడిసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వికలాంగులు తమకున్న అంగవైకల్యంతో కుంగిపోవద్దన్నారు. ఎంతోమంది వికలాంగులు తమ అంగవైకల్యాన్ని జయించి ఉన్నత స్థాయికి ఎదిగారని వారిని ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. 2014లో సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్లో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకు సాధించిన ఇరాసింఘాల్ ( ఇరా సింఘాల్ . ఐఏఎస్ ) ను ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తన బ్యాచ్ కు చెందిన అజయ్ ఆరోరా 100 శాతం అందత్వంతో పంజాబ్ కేడర్ లో ఐఏఎస్ సాధించినట్లు కలెక్టర్ తెలిపారు. అతను ప్రస్తుతం పంజాబ్లో క్యాడర్ ఐఏఎస్ గా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎంతోమంది ఫారిన్ సర్వీస్ లో కూడా తమ బ్యాచ్ లో వికలాంగులు ఎంపికైనట్లు తెలిపారు. అలాంటివారిని ఆదర్శంగా తీసుకొని వికలాంగులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో తమ ఇంటి వద్దకు వచ్చే అధికారులకు వికలాంగులు సదరం క్యాంపులో ఇచ్చిన ధ్రువపత్రాన్ని నమోదు చేయించుకోవాలని అలాంటి వారికి ఇండ్ల మంజూరులో ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు.










ఈ సందర్భంగా టీజీఐఐడిసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ... వికలాంగత్వం అనేది మనసుకే గాని శరీరానికి కాదన్నారు. వికలాంగులు దేవుడు ఇచ్చిన అంగవైకల్యానికి చూసి బాధపడొద్దని , అంగవైకల్యాన్ని జయించి ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీలో ప్రవేశం పొంది వివిధ రంగాలలో నైపుణ్యం సాధించి వికలాంగులు ముందుకెళ్లాలని నిర్మల జగ్గారెడ్డి సూచించారు. ఉద్యోగాల మంజూరిలో వికలాంగులకు తగిన ప్రాధాన్యత ఇచ్చేలా కృషి చేయనున్నట్లు తెలిపారు. వికలాంగులు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జ్ రమేష్ మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలోకి వికలాంగులు సులువుగా వచ్చి వెళ్లడానికి వీలుగా రాంపులు ఏర్పాటు చేయాలని వికలాంగులకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. దివ్యంగులకు ఉచిత న్యాయ సేవలకు టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి కాల్ చేయవచ్చని తెలిపారు . అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి దివ్యాంగులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. దివ్యాంగులందరికీ చట్టపరంగా ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి దిగాలని ఆయన సూచించారు . ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ చంద్రశేఖర్ (స్థానిక సంస్థలు), మహిళా శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లలిత కుమారి, పిడి డిఆర్డిఓ జ్యోతి, సంబంధిత శాఖల అధికారులు , వివిధ దివ్యాంగు సంఘాల ప్రతినిధులు జుబేరా బేగం, ఎం విజయలక్ష్మి,, ఇస్మాయిల్, విఠల్, శ్రీనివాస్, రవికుమార్, రాంశెట్టి , తదితరులు పాల్గొన్నారు.

# శబరిమలై యాత్రకు వీడ్కోలు పలికిన బీ.ఆర్.ఎస్ నాయకులు



**గండీపేట మండలం ప్రజాబలం ప్రతినిధి 17 డిసెంబర్ 2024** మణికొండ మణికొండ కౌన్సిల్ అంతర్గతంగా ఉన్న భక్త జనులు 11 మంది అయ్యప్ప మాల దరించి మండల దీక్ష పూర్తి గావించుకొని రాయదుర్గం దర్గాలో గల ఆంజనేయ స్వామీ దేవాలయంలో గురుస్వామి మక్తల శ్రీనివాస గౌడ్ ఆద్వర్యంలో ఇరుముడి ధారణ గావించి శబరిమలై యాత్రకు బయలు దేరిన ఉసేన్, శివ, తిరుపతి, సాయి, రవి, చెన్నయ్య, బేబీ వాణిశ్రీ లకు సంగం శ్రీకాంత్ ఆద్వర్యంలో వీడుకోలు తెలియ జేసిన భారత రాష్ట్ర సమితి నాయకులు కుంబగళ్ళ ధనరాజ్, అందె లక్ష్మణ్ రావు, భాను చందర్, షేక్ ఆరిఫ్, సుమ, మోనీష్ తదితరులు కలరు.

## రిటైర్డ్ కార్మికులకు రెస్ట్ హాల్స్ ను ఏర్పాటు చేయాలి

### –హెచ్ఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ జె. శ్రీనివాస్




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ డిసెంబర్ 17** :సింగరేణి సంస్థలో పనిచేసి రిటైర్డ్ అయిన కార్మికులకు రెస్ట్ హాల్స్ ను ఏర్పాటు చేయాలని హెచ్ఎంఎస్ మందమర్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ జె శ్రీనివాస్ కోరారు. మంగళవారం స్థానిక హెచ్ఎంఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికే తలమానికమైన సింగరేణి సంస్థలో 36 సంవత్సరాలు పనిచేసి పదవీవిరమణ పొందిన కార్మికులు
దిగిపోయిన తరువాత ఎక్కడెక్కడో వారికి వీలున్నచోట కరీంనగర్ వరంగల్ హైదరాబాద్ లాంటి ఎన్నో ఊర్లలో వారికి వీలున్నచోట్లలో జీవనయానం కొనసాగిస్తున్నారన్నారు.
ఇటువంటి తరుణంలో వారు ఆరోగ్యరీత్యా , కంపనీకి వారి ఐడెంటిటీ చూపేరీత్యా సంవత్సరంలో పలు దఫాలు వారు పనిచేసి దిగిపోయిన ఏరియాలకు రావలసివస్తుందన్నారు.
అలాంటి పరిస్థితుల్లో వారు ఎక్కడ ఉండాలో తెలియని అయోమయపరిస్తితి నెలకొనిఉందన్నారు.
ఇప్పటికే ఎన్.టి.పి.సి లాంటి సంస్థలు వారికోసం రెస్ట్ హాల్స్ ను ప్రొవైడ్ చేయడం జరుగుతుందన్నారు.
అలాగే సింగరేణిలో కూడా
ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొని నామమాత్రపు రుసుముతో ఒకవంద రూపాయల బుకింగ్ తో వారికి సౌఖర్యం కల్పించాలని ఆయన. డిమాండ్ చేశారు.
కంపనీలో చాలా క్వార్టర్స్ కాళీగా ఉన్నాయని. ఎందరో సింగరేణి కార్మికులు కానివారికి , రాజకీయ ఒత్తిల్లతో పనికిరాని వాల్లకు ఇచ్చేబదులు
అవే క్వార్టర్లను ఒక ఐదారు క్వార్టర్లను ఒక్కో క్వార్టర్ లో నలుగురైదుగురు ఉండేలా నిర్మించి వారు వచ్చినప్పుడు ఉండేవిధంగా ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో ఏరియా నాయకులు ఎర్ర శ్రీనివాసరెడ్డి, చొప్పరి రామస్వామి, బి.అశోక్ కుమార్, వంగల మహేష్ లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు




**ప్రజాబలం డిసెంబర్ 17 మెదక్ అసెంబ్లీ నియోజక వర్గం కొల్చారం మండలం** మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో ముఖ్యమంత్రి నియోజకవర్గం లొ ని లాగుచర్ల రైతు ల పైన పెట్టిన కేసులు, రైతు చేతుకి బేడీలు వేసిన ఈ నిరాకుశ కాంగ్రెస్ పాలనకు వ్యతిరకంగా మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమం లొ తాజా మాజీ జడ్పీటీసీ మేఘమాలా సంతోష్ కుమార్ సుసైటీ చైర్మన్ ప్రభాకర్ గౌడ సంఘం అధ్యక్షుడు శేఖర్ గౌడ్ మాజీ చైర్మన్ నర్సిములు మాజీ సర్పంచ్ నీరుడి లక్ష్మయ్య బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అక్రమాలకు పాల్పడిన రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి

### –జాయింట్ కలెక్టర్ మోతీలాల్ కు వినతి

### –చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ డిసెంబర్ 17:** మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న రైస్ మిల్లులు గత ప్రభుత్వం ఇచ్చిన సి.ఎం.ఆర్ బియ్యాన్ని పక్కదారి పట్టించి గత 10 ఏళ్లలో సుమారు 63 కోట్లు రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ మోతిలాల్ నాయక్ వినతిపత్రం అందజేసినట్టు బి ఎస్ పి చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్ మిల్లర్ల నుండి సీ.ఎం.ఆర్ బియ్యాన్ని రికవరీ చేస్తూ రైస్ మిల్లులను సీజ్ చెయ్యాలని బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకొని యెడల బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు మొదలుపెడుతుందని హెచ్చరించారు.

## రామంతపూర్ బగాయత్ కాలనీ ల అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**ఉప్పల్ అసెంబ్లీ నియోజక వర్గం ప్రజాబలం ప్రతినిధి:** ఉప్పల్ అసెంబ్లీ నియోజక వర్గంలోని రామంతపూర్ భగయత్ బాలకృష్ణ నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రత గా ఉండడం వలన విష జ్వరాల బారిన పడుతున్నారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి 71,40,000 వ్యయంతో డ్రైనేజీ లైను మంజూరు చేయించడం జరిగింది వారు మంగళవారం నాడు మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు తో కలిసి కాలనీలో పర్యటించి కాలనీ వాసులతో మాట్లాడి కాలనీలో ఏవైతే సమస్యలు ఉన్నాయో వాటన్నిటిని త్వరలో పరిష్కరిస్తానని వారు హామీ ఇచ్చారు.



ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు జహంగీర్ –గౌరవ అధ్యక్షులు ,స్వామీ –కాలనీ అధ్యక్షులు ,మహేశ్వర్ రెడ్డి –గౌరవ అధ్యక్షులు ,నరసింహ రెడ్డి ,విజేందర్ రెడ్డి ,నాగేష్ ,రాములు ,మల్లేష్ ,జాన్ ముల్లార్ ,శోభన్ ,కాశం గౌస్ బిఆర్ఎస్ నాయకులు సురం శంకర్ ,చాంద్ పాషా ,నరేష్ ,బోసాని పవన్ ,ప్రశాంత్ గౌడ్ , మహేందర్ ,మందపాటి శ్రీనివాస్ రెడ్డి ,అనంద్ , సాయి ,సురేష్ తదితరులు పాల్గోన్నారు

## వాసవి క్లబ్ గవర్నర్ కు ఘనంగా సన్మానం




**ప్రజాబలం ప్రతినిధి సంగారెడ్డి డిసెంబర్ 17** అశోక్ నగర్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రమాణ స్వీకార ఉత్సవ కార్యక్రమం లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ రవిచంద్ర చేతుల మీదుగా వాసవి క్లబ్ గవర్నర్ నర్సింలు గుప్తకు గవర్నర్ బెస్ట్ అవార్డు రావడంతో మెమొంటో అందజేసి శాలువాతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గవర్నర్లు వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## క్రీడల ద్వారా ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుంది

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్






**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ డిసెంబర్ 17 :** క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, మానసిక విల్లాసం కలుగుతాయని, క్రీడారంగా అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సి. ఎం. కప్–2024 క్రీడా పోటీలలో భాగంగా మంగళవారం రోజున జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి పోటీలను జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్ వీరు, జిల్లా అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సి. ఎం. కప్ –2024 లో భాగంగా జిల్లాలోని గ్రామపంచాయతీలు, మండల, మున్సిపల్ స్థాయి పోటీలను పూర్తి చేసుకుని ప్రతి మండలం, మున్సిపాలిటీ నుండి ఒక టీం జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మంగళవారం వాలీబాల్, బాస్కెట్‌బాల్, నెట్ బాల్, యోగ పోటీలు నిర్వహించడం జరిగిందని, 18వ తేదీన కబడ్డీ, బాక్సింగ్, తైక్వాండో, కిక్–బాక్సింగ్,19న ఉషోదయ ఉన్నత పాఠశాలలో ఖోఖో, రెజ్లింగ్, బేస్‌బాల్, చెస్, సెవన్‌హిల్స్ పాఠశాలలో అథ్లెటిక్స్, ఫుట్‌బాల్ పోటీలు, 20వ తేదీన కరాటే, జూడో,హ్యాండ్‌బాల్, ఉషూ,21వ తేదీన హైటెక్ సిటీ క్లబ్‌లో బ్యాడ్మింటన్, స్విమ్మింగ్, హత్యపతియా, టేబుల్ టెన్నిస్ ఇతర క్రీడాంశాలు నిర్వహించడం జరుగుతుందని
తెలిపారు. క్రీడా పోటీల నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని, జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడా రంగా అభివృద్ధి కోసం ప్రభుత్వం క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందని, విద్య, ఉపాధి రంగాలలో క్రీడలకు కోటా కేటాయించడం జరిగిందని తెలిపారు. క్రీడలతో ఆరోగ్యంగా ఉండడంతో పాటు విద్య, ఉపాధిలో రాణించేందుకు ఏకాగ్రత పెంపొందుతుందని, జీవితంలో ఎంచుకున్న ఉన్నత స్థానానికి ఎదిగేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈ క్రీడా పోటీలతో గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులలో దాగివున్న ప్రతిభను రాష్ట్రస్థాయికి తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.
అనంతరం జిల్లా కేంద్రంలోని షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థుల గదులు, వంటశాల, మధ్యాహ్న భోజన నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ఈ నెల 14న డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచడం జరిగిందని, విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని సకాలంలో అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, షెడ్యూల్డ్ కులముల కార్పొరేషన్ ఈ.డి. దుర్గాప్రసాద్,జిల్లా షెడ్యూల్డ్ కులముల ఉపసంచాలకులు పోటు రవీందర్ రెడ్డి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్,జిల్లా రవాణా శాఖ అధికారి సంతోష్ కుమార్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**ప్రజాబలం ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 17:** లయన్స్ క్లబ్ సభ్యుడు, సమాజ సేవకుడు శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను నాచారం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసారు. అనంతరం కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ జన్మదినం సందర్భంగా విందు వినోదాలకోసం నిర్వహించే ఖర్చు ను పేదవారికి అవసరం అయ్యేవిధంగా ఖర్చు చేయాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఉండాలన్నారు. చెత్తను వేయకుండా హెచ్చరిక కోసం కాలనీ లో ఏర్పాటు చేసేందుకు ఒక సీసీ కెమెరా తో పాటు మైక్ ను మున్సిపల్ సిబ్బంది కి అందించామన్నారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కృష్ణ ప్రసాద్, వైస్ గవర్నర్ ఇన్నారెడ్డి, కృష్ణారెడ్డి, నాచారం మహంకాళి దేవాలయం చైర్మన్ కృష్ణారెడ్డి, లయన్స్ క్లబ్స్ ప్రతినిధులు నందికొండ శ్రీనివాసరెడ్డి, సదానందం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సుందరీకరణ పనులు ప్రారంభించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఎమ్మెల్యే అరుకేపూడి గాంధీ

## నగరంలో 125 కోట్ల వ్యయం తో 195 సుందరి కరణ పనులు



**శేరిలింగంపల్లి ప్రజాబలం ప్రతినిధి: డిసెంబర్ 17:** నగర ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు నగరంలో పెద్ద ఎత్తున సుందరీకరణ పనులు చేపడుతున్నట్లు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం శేరిలింగంపల్లి సర్కిల్ లోని పలు జంక్షన్‌ల సుందరీకరణ, అభివృద్ధి కార్యక్రమాలను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఎమ్మెల్యే అరెకపూడి గాంధీతో కలిసి గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించారు.

అందులో భాగంగా సీఎస్ఆర్ పద్దతిన రాగా ఫౌండేషన్ నిర్మించిన జంతు శ్మశాన వాటికను మేయర్ ప్రారంభించారు. అనంతరం జెఆర్‌సి జంక్షన్ బ్యూటిఫికేషన్ శిల్పాలు, ఫౌంటైన్‌లు, క్యాస్కేడ్‌లు వంటి సౌందర్య పరిపూర్ణ పనులు ప్రారంభించారు. బయోడైవర్సిటీ జంక్షన్ అభివృద్ధి, శిల్పాలు, ఫౌంటైన్‌లు, క్యాస్కేడ్‌లు, లైటింగ్ పనుల అప్‌స్కేలింగ్ ప్రారంభించడం జరిగింది. రోడా మిస్త్రీ కాలేజ్ నుండి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం వరకు వీధి ఫర్నిచర్ వీధి అలంకరణ పనులు ప్రారంభించారు. గచ్చిబౌలి స్టేడియంలో రోటరీల అభివృద్ధి శిల్పాలు, ఫౌంటైన్‌లతో కూడిన రోటరీల సౌందర్య పనులు ప్రారంభించారు.



ఖాజాగూడ జంక్షన్ బ్యూటిఫికేషన్ లో శిల్పాలు, ఫౌంటైన్‌లు, లైటింగ్ పనులను మేయర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర్ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు 125 కోట్ల అంచనా వ్యయంతో 195 సుందరీకరణ పనులను చేపట్టగా ఇప్పటి వరకు సుమారు 28 పనులు పూర్తయ్యాయని మిగితా 167 పనులు వివిధ ప్రగతి దశలో ఉన్నాయని వాటిని వేగవంతంగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు . హైదరాబాద్ రైసింగ్ తో నగరంలో మౌళిక సదుపాయాలు, రవాణా సౌకర్యం మెరుగు పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు మేయర్ తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ నగరంగా ప్రసిద్ధి తేవడానికి సుమారు7 వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు మేయర్ వివరించారుగ్రేటర్ లో అభివృద్ధి తో పాటు స్వయం సహాయ సంఘలకు చెందిన కోటి మంది మహిళలను కోటీశ్వర్ ల ను చేసేందుకు రాష్ట ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నట్లు మేయర్ వెల్లడించారుంఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, ఎస్.ఈ. శంకర్ నాయక్, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, గంగాధర్, హమీద్ పటేల్, ఉప్పలపాటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా రిటైర్డ్ పోలీసు అధికారుల సంఘం కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ.

## మీ సంక్షేమం కోసం జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉంది ..... చెన్నూరి రూపేష్ (జిల్లా ఎస్ పి).



**సంగారెడ్డి డిసెంబర్ 17 ప్రజ బలం ప్రతినిధి:** అంతర్ జాతీయ పెన్షనర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, జిల్లా రిటైర్డ్ పోలీసు అధికారుల సంఘం కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా రిటైర్డ్ పోలీసు అధికారులు అందరు కలిసి సంఘంగా ఏర్పడటం సంతోషంగా ఉందని అన్నారు. రిటైర్డ్ అయినా కూడా మీరందరూ పోలీసు ఫ్యామిలేనని, మీ సంక్షేమం కోసం జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉందని గుర్తు చేస్తూ.. రిటైర్డ్ పోలీసు అధికారుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యాలయాన్ని విశ్రాంత ఉద్యోగులందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా తరుచూ యోగా వ్యాయామంతో పాటు కార్యాలయంలో ఇండోర్ గేమ్స్ వంటివి ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా, లేదా ఇతర కార్పొరేట్ హాస్పిటల్స్ నందు చికిత్స అవసరమైన ఎల్లవేళలా సంప్రదించవచ్చు అన్నారు. జిల్లా పోలీసు శాఖ మీకు మీ కుటుంబ సభ్యులకు ఏళ్ల వేళలా అండగా ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, రిటైర్డ్ పోలీసు ఎంప్లాయ్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్లయ్య, రిటైర్డ్ డియస్పి కిష్టయ్య, విఠల్, మహేష్, ట్రెసరర్ శ్రీనివాస్ రావ్, అఫ్జల్, వినోద్, విజయ్ ప్రకాష్, ప్రభాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాలలో 37 కోట్ల 73 లక్షల రూపాయలు జమ

## జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 17 :** ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 317 వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 37 కోట్ల 73 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 317 కొనుగోలు కేంద్రాల ద్వారా 32 వేల 609 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఇందులో 6 వేల 888 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం ఉందని,సంబంధిత 2 వేయి 402 మంది రైతుల ఖాతాలలో 37 కోట్ల 73 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలో 22 రైస్ మిల్లులకు సి.ఎం.ఆర్. అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు.

# అభివృద్ధి పనులు యద్ద ప్రాతిపదికన పూర్తి చేయాలి: కమిషనర్ ఇలంబర్తి

**హైదరాబాద్ జీహెచ్ఎంసీ ప్రజాబలం ప్రతినిధి:డిసెంబర్ 17:** నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఇంజనీరింగ్ శాఖ ద్వారా చేపట్టిన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిహెచ్ఎంసి కమీషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ సి.ఈ భాస్కర్ రెడ్డి, డిప్యూటీ సి.ఈ పనస రెడ్డి లతో కలిసి కమీషనర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జోన్ల వారీగా వాటర్ లాగింగ్ పాయింట్స్, , రెయిన్ వాటర్ హోల్డింగ్ స్ట్రక్చర్, ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనుల పై సమీక్షించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... నగరంలో ప్రజల అవసరాల దృష్ట్యా చేపట్టిన పనులను ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్దేశించిన కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టేందుకు అవసరమైన ప్రదేశాలను గుర్తించాలన్నారు.141 వాటర్ లాగింగ్ పాయింట్ లను తగ్గించేందుకు శాశ్వత నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేసి వచ్చే వర్షాకాలంలో సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

రెయిన్ వాటర్ హోల్డింగ్ స్ట్రక్చర్ చేపట్టిన నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. మొదటి దశలో 12 వాటర్ హోల్డింగ్ నిర్మాణాలను చేపట్టగా అందులో 4 పనులు పూర్తి కాగా మిగతా పనులు వివిధ ప్రగతి దశలో ఉన్నందున అసంపూర్తి పనులు జనవరి మాసంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. హోల్డింగ్ స్ట్రక్చర్ నిర్మాణాలకు ఫీజిబిల్టీ గుర్తించాలన్నారు. 125 జంక్షన్ల అభివృద్ధికి గుర్తించిన నేపథ్యంలో భూసేకరణ, యుటిలిటీ షిఫ్టింగ్ సమస్య పరిష్కారానికి ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, ఎలక్ట్రికల్, అడ్వర్టైజ్మెంట్, యుబిడి విభాగాల అధికారులతో కమిటీ వేసినట్లు ఈ కమిటీ జంక్షన్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.

నగరంలో 124.68 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 195 సుందరీకరణ పనులు చేపట్టగా, అందులో 28 పనులు పూర్తి కాగా ఇంకా 167 పనులు వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి దశలో ఉన్నయని అట్టి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అసంపూర్తి ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు తొందరగా పూర్తి చేసి ట్రాఫిక్ ఉన్న చోట పాదచారులకు ఇబ్బందులు తలెత్తకుండా టెక్నికల్ ఫీజిబిలిటీ ఉన్న ప్రదేశాల్లో కొత్తగా ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలను ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.

ఈ సమావేశంలో అసిస్టెంట్ ఇంజనీర్లు పృథ్వి, బాలాజీ, జోనల్ ఎస్.ఈ లు రత్నాకర్, మహేష్ రెడ్డి, నిత్యానంద, శంకర్ నాయక్, చిన్నా రెడ్డి, ఈఈ లు తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల రైతులను బేషరతుగా విడుదల చేయాలి

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించిన బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ డిసెంబర్ 17:** లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ స్థానిక బి.అర్.ఎస్ నాయకులు మంగళవారం మార్కెట్ సెంటర్ లోని డాబీ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమానికి చెన్నూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు డాక్టర్ రాజారమేష్, మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ నేతలు యూనియన్ నాయకులు వార్డు అధ్యక్షులు యూత్ విద్యార్థి సోషల్ మీడియా నాయకులు మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

# జీవిటీసీని తనిఖీ చేసిన రక్షణ బృందం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ డిసెంబర్ 17 :** మందమర్రి ఏరియాలోని జీవిటీసీని మంగళవారం 55 వ రక్షణ పక్షోత్సవాలలో భాగం గా సేఫ్టీ కమిటీ కన్వీనర్ జి.వీ కోటిరెడ్డి మందమర్రి ఏరియా జి.ఎం జి. దేవేందర్, ఎస్ ఓ టు జి ఎం విజయ ప్రసాద్, సేఫ్టీ ఆఫీసర్ ఎం.రవీందర్ లు జీవిటీసీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి రక్షణలో భాగస్వామి కావాలన్నారు, అదేవిధంగా ఈ సంవత్సరం రికార్డు స్థాయిలో అతి తక్కువ ప్రమాదాలు నమోదు అయ్యాయని దానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఏరియా జి.ఎం జి. దేవేందర్ మాట్లాడుతూ రక్షణ కోసం ఉద్యోగులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేసిన రక్షణ పరికరాలను పనిముట్లను వాడాలని,రక్షణ తో కూడిన ఉత్పత్తి సాధించాలన్నారు. అనంతరం కమ్యూనికేషన్ సెల్ మందమర్రి ఏరియ వారిచే డ్రామర్ యొక్క విధులు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఉద్యోగులకు అర్థమయ్యే రీతిలో ప్రదర్శించిన లఘు నాటిక అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు,సలేంద్ర సత్యనారాయణ ఏఐటియుసి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ, విజయ్ సింగ్, జి. శంకర్, అశోక్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి

## - రవాణా సౌకర్యాలు మెరుగు పరచాలని వినతి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ డిసెంబర్ 17 :** అసెంబ్లీలో చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి నియోజకవర్గ రవాణా సంస్థలపై తన గళాన్ని వినిపించారు. మంగళవారం అసెంబ్లీలో జరిగిన క్వశ్చన్ అవర్ లో మాట్లాడుతూ చెన్నూరు ప్రాంత ప్రజల రవాణా సౌకర్యాల పెంపునకు అతి త్వరలో బస్ డిపో పనులు పూర్తి చేయాలని, అలాగే చెన్నూరు నుండి వివిధ ప్రాంతాలకు బస్సు సర్వీసులు అందుబాటులోకి తీసుకురావాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి విన్నవించారు. చెన్నూరు పరిసర ప్రాంతాలు ఎక్కువగా అటవీ ప్రాంతాలు కావడంతో రోడ్డు సౌకర్యాలను మరింత అభివృద్ధి చేసి బస్సులను వేయాలని ఆయన పునరుద్ఘాటించారు. అసిఫాబాద్ డిపో బస్సులు తప్పకుండా మందమర్రి మార్కెట్ కు రావాలని కూడా మంత్రిని కోరారు. మంత్రి ఈ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించి చెన్నూరు డిపో స్థలానికి సంబంధించి కోర్టుల కేసు ఉందని సమస్య పరిష్కారం కాగానే పనులు మొదలుపెడతామని ఆయన బదులిచ్చారు. శాసనసభ్యుడు వివేక్ తీసుకువచ్చిన సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని సభాముఖంగా ప్రకటించారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com